

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్ఛార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్ఛార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 236 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, నవంబర్, 29, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## వయనాడ్ ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం..

- వయనాడ్ ఉపఎన్నికలో ప్రియాంకాగాంధీ ఘన విజయం
- ప్రియాంకతో ప్రమాణస్వీకారం చేయించిన స్పీకర్ ఓం బిర్లా
- ఓనం చీరను ధరించి, రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం



న్యూఢిల్లీ,నవంబర్,28: కాంగ్రెస్ ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమణస్వీకారం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ ఓనం చీరను ధరించి ఆమె పార్లమెంటుకు వచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ ఆమెను పార్లమెంటుకు తోడ్కొని వచ్చారు. ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. 4.10 లక్షల భారీ మెజార్టీతో ఆమె జయకేతనం ఎగురవేశారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పడ్డాయి. నాందేడ్ ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారాల కార్యక్రమం ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నం 12 వరకు స్పీకర్ వాయిదా వేశారు. రాజ్యసభ కూడా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం

- గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్

## ఘటనలపై రేవంత్ ఆగ్రహం

- పాఠశాలలు, గురుకులాల్లో

## తనిఖీలు నిర్వహించాలని ఆదేశం

- పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్





హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో తరచూ జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి ఎట్టకేలకు స్పందించారు. విద్యార్థులకు పరిశుభ్రవాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడం తో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రు ల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులపై సర్కార్ ఫోకస్...

హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక: ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తహ సీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలని అన్నారు. అనంతరం ఆర్డీఓ స్థాయి అధికారి అర్జీలను వెరిఫై చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో,ఆర్డీఓలు పంపిన వివరాల ఆధారంగా అర్జీలను అడిషనల్ కలెక్టర్ ఆమోదించవచ్చని, తిరస్కరించవచ్చని తెలిపారు. ఫైనల్‌గా కలెక్టర్ తుది నిర్ణయం తర్వాత అడిషనల్ కలెక్టర్ ఆమోదించాలని సూచించారు.కలెక్టర్లే చేయడం తో.. ఆ పనిభారంతో అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండేవని చెప్పారు.

## కుటుంబ సర్వేలో సీఎం రేవంత్

### వివరాలు నమోదు చేసిన అధికారులు



హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక : సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తమ కుటుంబ వివరాలను నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్, అధికారులు.. సీఎం రేవంత్ చెప్పిన కుటుంబ వివరాలను నమోదు చేశారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్,జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం అధికారులతో మాట్లాడిన సీఎం.. సర్వే పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేపై ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు,ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వివరాలు నమోదు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.వివరాలను సర్వేలో కచ్చితంగా నమోదుచేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగాకులసర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## ప్రజాపాలన విజయోత్సవాల షెడ్యూల్ విడుదల



హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి ఏడాదికాలం పూర్తవుతున్న సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈఏడాది పాలనా కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే ఈ ఉత్సవాల ప్రధానోద్దేశం. డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన విజయోత్సవాల షెడ్యూల్ ఖరారు చేసింది ప్రభుత్వం. డిసెంబర్ 1న 26 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన కార్యక్రమాలు చేయనున్నారు. డిసెంబర్ 2న రాష్ట్రంలో 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కాలేజీలను ప్రారంభించనున్నారు.

## హైడ్రా కూల్చిన ఇళ్ల సంగతేంటి..?

- హరీష్ రావు



హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక : ఇకపై ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలోఅనుమతులున్న ఇండ్లు కూల్చం, కొత్తవి మాత్రమే కట్టనివ్వమనిసీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లకు చెప్తున్నారని మరి ఇప్పటివరకూ హైడ్రా కూల్చిన పేదల ఇళ్ల సంగతేంటని బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావుప్రశ్నించారు.

## ఇథనాల్ కంపెనీతో మాకు సంబంధం లేదు..: తలసాని



హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక : నిర్మల్ జిల్లాలో దిలావ ర్పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు రణరంగంగా మారింది. తమ ప్రాంతంలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేయ కూడదంటూ గత 130 రోజులుగా గ్రామస్థులు నిరస న వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వారి నిరసన లు హింసాత్మకంగా మారడంతో తాజాగా గ్రామస్థు లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేస్తున్నట్లుగా సర్కార్ ప్రకటించింది. ఈ మేరకు వెంటనే పనులను నిలిపివేయాలని కంపెనీ యాజమాన్యాన్ని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. అయితే, ఇథనాల్ ఫ్యాక్టరీ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యా దవ్ కుమారుడికి వాటాలు ఉన్నాయంటూ అధికార కాంగ్రెస్ ఆరోపిస్తున్న తరుణంలో వారిపై కామెంట్స్‌పై తాజాగా మాజీ మంత్రి ఇవాళ క్లారిటీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీతో తమకు ఎ లాంటి సంబంధం లేదని అన్నారు. ఆ కంపెనీ యాజమాన్యంలో తమ కుటుంబ సభ్యులు ఎవరూ లేరని తెలిపారు. ఎనిదేళ్ల క్రితం తన కుమారుడు పీఎంకే కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడని.. రాజమండ్రిలో కంపె నీని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినా అక్కడ కంపెనీ ఏర్పాటు రద్దు కావడంతో ఆ గ్రూప్ నుంచి తమ కుటుంబ సభ్యులు బయటకు వచ్చేశారని అన్నారు. ఒక్కసారైనా తాను కానీ, తమ కుటుంబ సభ్యులు నిర్మల్ వెళ్లినట్లుగా నిరూపించాలని కాంగ్రెస్ నేతలకు తలసాని సవాల్ విసిరారు.

## కేటీఆర్‌ది బఠానీ-పరిమాణ మెదడు..: కేంద్ర మంత్రి బండి

హైదరాబాద్,నవంబర్,28,తెలంగాణ పత్రిక :



తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి కట్టుగా పనిచేస్తున్నాయని కేటీఆర్ చేసిన ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశంలో ఎక్కడ కూడా.. బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి ఉన్నాయని ఒక పిల్లవాడు నమ్మ డు. కానీ కేటీఆర్ యొక్క బఠానీ-పరి మాణ మె దడు అటువంటి ప్రాథమిక వాస్తవాన్ని గ్రహించలేక పోయింది. మేము మా బాస్ ప్రధాని మోడీని కలిసినప్పుడు, ఆయన నిజమైన నాయకత్వంల పనిచేస్తుందన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేని కేటీఆర్ తన అసూయతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడని అన్నారు. "మీ కేటీఆర్ ట్విట్టర్ మీ పిల్ల చేష్టలకు ధన్యవాదాలు, "కారు" షెడ్‌లో ఉంది. కానీ ఎవరి "చేతి" కీలను కలిగి ఉందో అందరికీ తెలు సు.కాంగ్రెస్‌తో మీ రహస్య బంధం మీ ప్రతి కుంభకోణం, వైఫల్యాన్ని ఎలా కప్పిపు చ్చుతున్నారో స్పష్టంగా తెలుస్తుంది.
ధరణి స్కాం, గొర్రెల కుంభకోణం, కాళేశ్వరం అవినీతి, ఫోన్ ట్యాపింగ్ కుంభకోణం, డ్రగ్స్ కేసు, జన్వాడ ఫామ్‌హౌస్‌పై దాడులు, పవర్ పర్చేజ్ ప్రోబ్, ఫార్ములా నిధుల కేసు, లంగచెర్ల ప్రమేయం ఇలా అన్ని కేసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మిమ్మల్ని కాపాడుతుంది. నాడు మీ వైఫల్యాలను బీజేపీ ప్రశ్నించింది, నేడు మీ అసమర్థతను ముందుకు తీసుకువెళ్లినందుకు కాంగ్రెస్‌ను బాధ్యులను చేశాము. మీలా డ్రామాలు కాకుండా, అబద్ధాలు, ఫామ్‌హౌస్‌లో ఎప్పుడూ విశ్రాంతి తీసుకోదు. మేం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలి చాము. ఇలానే కొనసాగుతాము.

## పార్లమెంటుని కుదిపేసిన అదానీ వ్యవహారం..

న్యూఢిల్లీ,నవంబర్,28: అదానీ వ్యవహారంతో పార్లమెంటులో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ అంశం పార్లమెంట్ శీతాకాల సమావేశాలనుకుదిపేస్తోంది. ప్రతిపక్షాల నిరసనలతో ఉభయసభలు మరోసారి వాయిదా పడ్డాయి. గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవలే జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వయనాడ్ ఎంపీగా ప్రియాంక గాంధీ, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంతరావు చవాన్ చేత స్పీకర్ ఓం బిర్లా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత సభా కార్యక్రమాలను మొదలు పెట్టారు. విపక్ష పార్టీల ఎంపీలు సభలో అదానీ అంశాన్ని లేవనెత్తారు. అదానీ సంస్థపై నమోదైన కేసు, ఈ సంస్థపై వచ్చిన ఆరోపణలపై చర్చకు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సభలో నినాదాలు చేయడంతో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. దీంతో స్పీకర్ సభను 12 గంటల వరకూ వాయిదా వేశారు.

# మెగా జాబ్ మేళ ను యువత సద్వినియోగం చేసుకోవాలి:

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**
**నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళ**
**50 కంపెనీల సహాయంతో ఐటీ,నాన్ ఐటీ ,బ్యాంకింగ్, ఫార్మసీ,మొదలు రంగాలలో 2000 పైగా ఉద్యోగ అవకాశాలు**

జగిత్యాల,నవంబర్ 28(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ యొక్క జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఏ దులో 50 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ యొక్క జాబ్ %ఉ% వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్వయంగా



సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు,డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు,ఆర్ ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉప్పల్లో విద్యుత్ సప్లై లో అంతరాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)చెట్ల కొమ్మలను కత్తిరించడం సబ్‌స్టేషన్ నిర్వహణ షెడ్యూల్ కారణంగా వీధి సంఖ్య 8 లో విద్యుత్తు అంతరాయం. 10:00 గంటల నుండి 13:00 గంటల వరకుఏరియాలు సర్వే కాలనీ, సర్వే ఆఫీస్, స్కై వాక్, జెన్‌పాక్ట్ ఎదురుగా 33/11%ఖు చీ+=×% సబ్‌స్టేషన్ నుండి వెలువడే ఫీడర్.2.కళ్యాణ్‌పురి ఫీడర్లలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు చెట్ల కొమ్మలను కత్తిరించడం సబ్‌స్టేషన్ నిర్వహణ కారణంగా కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం జహీద్ నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్, సీతారాం కాలనీ, తూర్పు, ఉత్తరం కళ్యాణ్‌పురి, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అబ్బుత్ నగర్, విస్తారా ఎన్‌క్లేవ్ మొదలైనవి 33/11 %ఐ% ఉప్పల్ నుండి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందనిఏఏ నిఖిల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఉప్పల్ విభాగం. తెలియజేశారు

# ఒత్తిడి నుండి రిలీఫ్ కోసమే వన భోజనాలు

**జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత**
**జగిత్యాల డిపోలో ఉల్లాసంగా ఉద్యోగుల ఆట, పాటలు**



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 28ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్, ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ జి. సునీత అన్నారు.ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునిత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసీ కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట, పాటల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.నిజ జీవిత%శ%లో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులతో వనభోజనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించుకోవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డీఎం పేర్కొన్నారు.కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారని అన్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసీ కార్మికులకు డిఎం జి. సునీత స్వయంగా అన్నం




వడ్డించారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీమతి జి. సునీత తో పాటు ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్ జగదీశ్వరి, మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఆర్టీ ఏ సభ్యులు మాదాడి సుధాకర రావు,పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, కండక్టర్లు,డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్‌పాయిజన్ పై విచారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 28ఇటీవల వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫుడ్‌పాయిజన్ కేసులకు సంబంధించిన కారణాలు తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ఆస్పత్రుల్లో ఆహార నాణ్యతను టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షించనుంది. ఫుడ్‌పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనుంది.

## చేతులమీదుగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి ఘన సన్మానంలి

మంగపేట,నవంబర్,27(తెలంగాణ పత్రిక)ఏఎస్ఐఏ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవలను గుర్తించి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి డాక్టరేట్ పట్టా మరియు భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిసరఫరా స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి సీతక్క జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మరియు వారి బృందాన్ని అభినందించి వారికి సన్మానం చేశారు అంతేకాకుండా జ్వాలా ట్రస్ట్ ఇంకా మరెన్నో సేవాకార్యక్రమాలు చేయాలని దానికి సంబంధించి మా సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ డాక్టరేట్ తీసుకోవడం ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని సీతక్క చేతులమీదుగా సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందని జ్వాలా ట్రస్ట్ కి సహకరించిన వారందరికి పేరుపేరునా శిరసు వంచి పాదాభివందనం తెలియజేస్తు ఈ డాక్టరేట్ ఈ అవార్డ్ మాకు ఇంకా బాధ్యత పెంచింది అని మమ్మల్ని ఎంతగానో ఆదరించి మాపై నమ్మకం తో సహాయం చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చి ముందుకు నడిపించిన అందరికీ మరియు ముఖ్యంగా పాత్రికేయులకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారికి అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు అన్ని పార్టీల




నాయకులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు మీ అందరిని ఎప్పటికి మర్చిపోమని ఇక ముందు కూడా మాకు ఎల్లవేళలా తోడు ఉండాలని ఒక కుటుంబంలాగా కలిసిమెలిసి మాతో ఇలాగే ప్రయాణం చేయాలని ఆపదలో ఉన్నవారికి మన జ్వాలా ట్రస్ట్ తరుపున ఎంతోమంది కి సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా మండల నాయకులు అంబేద్కర్ సంగం నాయకులు మండల పెద్దలు జ్వాలా ట్రస్ట్ బృందం పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతీరావ్ పూలే వర్ధంతి వేడుకలు,

**పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన పరమేశ్వర్ రెడ్డి,**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినవ జ్యోతిరావుపూలేగా అభివర్ణించిన ఎంపీఆర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.చిల్కానగర్ నాలుగు రోడ్ల కూడలి లో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. బీసీ కుల గణన చేపట్టి అభినవ పూలేగా సేవ చేస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్



లూకాస్ ,అకిటి ఆగం రెడ్డి, కొంపల్లి బాల్‌రాజ్,చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు మల్లుపల్లి రాజేష్,శ్రీకాంత్ గౌడ్,నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ నల్ల ప్రభాకర్ రెడ్డి ,అమర్, సత్యం, బొట్టు రాజేష్, నవీన్ యాదవ్ కుమార్ సుబ్బారెడ్డి గీత విజయ ప్రేమలత సమత జ్యోతి సంధ్య గండికోట గణేష్ , దండుగల శంకర్ , జగదీష్ శ్రీరాములు , రాధా క్రిష , సాయిలు,సుబ్బారావు, డేవిడ్ , బియం కిరణ్ , శివ , శేఖర్, ఫన్నీ కుమార్ , వెంకటేశ్వర్లు, కిరణ్ , సోనా,పాల్గొన్నారు

## మేము సైతం మా జాతిని కాపాడుతాం అంటున్న మహిళలు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 28హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి తిలక్ నగర్, నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు పిలుపుమేరకు మహిళలు పెద్దలు యువకులు, తండోపతండాలుగా తరలివచ్చారు.

ఈ మేరకు మహిళలతో కలిసి హలో మాల చలో హైదరాబాద్. వాల్ పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలో ఐక్యత లేని ఉన్న నాళ్ళు మనలను అనగదొక్కాలని ప్రతి ఒక్కరు చూస్తూ ఉన్నారు అనాది నుంచి వస్తున్న రాజ్యాంగం విలువలను హక్కులను కొంతమంది అవసరాలకు వాడుకుంటున్నారు మనలో చైతన్యం రానంతవరకు మనలను చిన్న చూపుగా చూస్తూనే ఉంటారు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాటం నీ ఇంటి నుంచి మొదలవ్వాలి ఎటువంటి సంప్రదింపులు లేకుండా వర్గీకరణకు అనుకూలంగా సమాధానం ఇచ్చి అన్నదమ్ముల ఉన్న మనల్ని రోడ్డుపాలు చేసి పెత్తందారులు అప్పటినుంచో ఇప్పటివరకు మనల్ని అనగా ద్రొక్కుతున్నారు ఎంతవరకు సహిద్దాం ఎంతవరకు ఓపిక పడదాం ఎంతవరకు చేతకాని వారిగా చేతులు ముడుచుకొని ఉందాం మన ఇంటి సమస్య ఇది మనమే పరిష్కరించుకోవాలి ఎవరికోసమో ఎదురు చూడాల్సిన అవసరత మనకు లేదు కాబట్టి డిసెంబర్ 1న జరిగే మన మాలలు సమావేశానికి పెద్దలు యువకులు మహిళలు పిల్లలు ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ నలుగురు మాల కుల పెద్ద మాలలు కుడితోట్టి ఇవిమియా , కోల్లపూడి కళ్యాణ్, మామిడి ఇమ్మాన్యుయేల్, కోలపూడి ఏసురత్నం, పెద్దలు కోలపూడి దయాకర్, రాష్ట్ర కో కన్వీనర్ లచ్చిమల నరసింహారావు, కోలపూడి డేవిడ్, జిల్లా కో కన్వీనర్, కొట్టిముక్కల రాములు, దాసరి పున్నయ్య, బుల్లెద్దు అరుణ్ ,రాము,ప్రవీణ్,వినోద్,అరుణ్, ఇశ్రాయేలు, కాంతయ్య,అశోక్, రాజేష్,మహిళలు నీలమ్మలిసమ్మ,నిర్మల, సురేఖ, జ్ఞానమ్మ, మమత, కరుణమ్మ,సుశీల, అరుణమని, కాంతమ్మ,కవి,సౌజన్య, కాంతమ్మ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, (సిఎస్ఆర్) మౌలిక వసతుల సదుపాయం,

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప్రారంభోత్సవం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్,నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మంజూరైన సిఎస్ఆర్ నిధులతో మరమ్మత్తులు పూర్తవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొందారపు శ్రీనివాస్ రెడ్డి, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ జనరల్ మేనేజర్ కే శ్రీనివాస్, సిహెచ్ విశ్వనాథన్, కందుకూరి రవి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చి సహాయం చేసిందని, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క పనుల అంచనా విలువ రూపాయలు 21 లక్షలు, ఈ నిధులతో పాఠశాల యొక్క ప్రహరీ గోడ, నీటి పంపు, రంగులు, టాయిలెట్స్, మెయిన్ గేటు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సిబ్బంది, బెల్ కంపెనీ ఫైనాన్స్ హెడ్ బి.శ్రీనివాస్ రావు, ఎంప్లాయ్స్ యూనియన్ ప్రెసిడెంట్ సౌందర్





రాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలు కుమార్ సింగ్, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, వెంకటాచారి, భూపతి అశోక్, చంద్ర మోహన్, ఉప్పల బాలరాజు, నవీన్ గౌడ్, కొయ్యడ జైపాల్, జ్యోతి, శంసన్, సంతోష్, అశోక్ రెడ్డి, బాల్ నరసింహ, నిసార్ అహ్మద్ గోరి, వసంతరావు, దండం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి పూలమాల వేసే నివాళు లర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్నవంబర్ 28,( తెలంగాణ పత్రిక)సమాజంలో కులవివక్ష, అసమానతలు రూపుమాపడానికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, మహిళా విద్యను ప్రోత్సహించిన మార్గదర్శి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పరితపించిన మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా సైనిక్ పూరి లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .



## ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాసటగా నిలవడం అభినందనీయం,

**హిందూపురం ఎమ్మెల్యే సిని నటుడు బాల కృష్ణ చేతుల మీదుగా 4 గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం నిజంగా అభినందనీయం అని హిందూపురం ఎమ్మెల్యే సిని నటుడు బాల కృష్ణ అన్నారు.నాచారం హైపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉ



ప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# పేదరికాన్ని గణించడం ఇలానా?

'పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం. ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తూన్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి. ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్థరహితం కాదా ? మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా. ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం. రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం.

# సింగరేణి కార్మికుల సొంతింటి కళను సాకారం చేయండి

## సింగరేణి కార్మికులకు ఆర్థిక భారమైన పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను మాఫీ చేసేలా చర్యలు తీసుకోండిమెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవడానికి రెండు సంవత్సరాల కనీస సర్వీసు ఉండాలనే నిబంధనను ఎత్తివేయండి ఒడిస్సా రాష్ట్రంలోని నైనీలో 800 మెగావాట్ల 3 సూపర్ పవర్ సోనిక్ ప్రాజెక్టులను ప్రారంభించెల చర్యలు తీసుకోవాలి



**నస్పూర్, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):** ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ సారథ్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సరఫరాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరిన బృందం. 30, 40 ఏళ్లు సింగరేణి తమ అమూల్యమైన సేవలను గుర్తించి రిటైర్డ్ అవుతున్న సింగరేణి ఉ ద్యోగికి కనీసం ఉండడానికి సొంత ఇల్లు కూడా ఉండడం లేదని తన రక్తాన్ని చెమటగా మార్చి మన దేశానికి, రాష్ట్రానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికుడికి వృద్ధాప్యంలో సొంత ఇల్లు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రిటైర్మెంట్ అయిన తర్వాత వచ్చిన డబ్బులు వారి పిల్లల పెళ్లిళ్లకే సరిపోతున్నాయని రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో ఉన్నతమైన పథకాలను తీసుకువచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇంటి కళను కూడా నిజం చేసి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపాలని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ సారథ్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సరఫరాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సింగరేణి ఐఎన్టియుసి బృందం కోరింది. అంతేకాకుండా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రకృతి విరుద్ధంగా పనిచేస్తూ దేశానికి సేవ చేస్తున్న సింగరేణి కార్మికుల సంవత్సర కాలం పనిచేస్తే అందులో కనీసం 3 నెలల జీతం ఇన్కమ్



టాక్స్ రూపంలో కొల్పోవలసివస్తున్నదని, కొలిండియాలో మాదిరిగా కనీసం పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరడమైనది. గత 10 సంవత్సరాల్లో మెడికల్ అన్ఫిట్ల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం వారి అనుబంధ టీబీజీకెఎస్ లు కార్మికుల రక్తం తాగారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై కార్మికులకు పూర్తి నమ్మకం ఉన్నదని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవలంటే 2 సంవత్సరాల మిగులు సర్వీస్ ఉండాలనే నిబంధన ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ ఉత్పత్తిలో దూసుకుపోతున్న సింగరేణికి ఒడిశాలోని నైనిలో కూడా 800 మెగావాట్ల సామర్థ్యం గల 3 సూపర్ సోనిక్ పవర్ ప్లాంట్లను కేటాయించాలని కోరారు.

# మేము సైతం మా జాతిని కాపాడుతాం అంటున్న మహిళలు

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 28**హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి తిలక్ నగర్, నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు పిలుపుమేరకు మహిళలు పెద్దలు యువకులు, తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ మేరకు మహిళలతో కలిసి హలో మాల చలో హైదరాబాద్. వాల్ పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలో ఐక్యత లేని ఉన్న నాళ్ళు మనలను అనగదొక్కాలని ప్రతి ఒక్కరు చూస్తూ ఉన్నారు అనాది నుంచి వస్తున్న రాజ్యాంగం విలువలను హక్కులను కొంతమంది అవసరాలకు వాడుకుంటున్నారు మనలో చైతన్యం రానంతవరకు మనలను చిన్న చూపుగా చూస్తూనే ఉంటారు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాటం నీ ఇంటి నుంచి మొదలవ్వాలి ఎటువంటి సంప్రదింపులు లేకుండా వర్గీకరణకు అనుకూలంగా సమాధానం ఇచ్చి అన్నదమ్ముల ఉన్న మనల్ని రోడ్డుపాలు చేసి పెత్తందారులు అప్పటినుంచో ఇప్పటివరకు మనల్ని అనగా ద్రోక్కుతున్నారు ఎంతవరకు సహిద్దాం ఎంతవరకు ఓపిక పడదాం ఎంతవరకు చేతకాని వారిగా చేతులు ముడుచుకొని ఉందాం మన ఇంటి సమస్య ఇది మనమే పరిష్కరించుకోవాలి ఎవరికోసమో ఎదురు చూడాల్సిన అవసరత మనకు లేదు కాబట్టి డిసెంబర్ 1న జరిగే మన మాలలు సమావేశానికి పెద్దలు యువకులు మహిళలు పిల్లలు ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ నలుగురు మాల కుల పెద్ద మాలలు కుడితోట్టి ఇరిమియా , కో ల్లపూడి కళ్యాణ్, మామిడి ఇమ్మానియేల్, కోలపూడి ఏసురత్నం, పెద్దలు కోలపూడి దయాకర్, రాష్ట్ర కో కన్వీనర్ లచ్చిమల నరసింహారావు, కోలపూడి దేవిడ్, జిల్లా కో కన్వీనర్,



కొట్టిముక్కల రాములు, దానరి పున్నయ్య, బుల్లెద్దు అరుణ్ ,రాము,ప్రవీణ్,వినోద్,అరుణ్, ఇశ్రాయేలు, కాంతయ్య,అశోక్,రాజేష్, మహిళలు నీలమ్మలిపద్మ,నిర్మల, సురేఖ, జ్ఞానమ్మ, మమత, కరుణమ్మ,సుశీల, అరుణమని, కాంతమ్మ,కవి,సౌజన్య, కాంతమ్మ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జనవిజ్ఞాన జిల్లా చెకుముకి సైన్స్ సంబురాలు

## ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్

**ఏటూరునాగారం(ములుగు) నవంబర్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**జెవివి రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య ముఖ్య అతిథి గా ములుగు జిల్లా అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి హాజరై కార్యక్రమం ను ప్రారంభించారు. జిల్లా లోని అన్ని మండలం ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది కొండ చెంచయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రియ వైఖరుల ను పెంపొందించేలా జానవిజ్ఞాన వేదిక ఇలాంటి కార్యక్రమం లు నిర్వహిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ అనేక రౌండ్ లలో నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికయినా వారిలో జిల్లా పరిషత్ పాఠశాల విభాగం నుండి పస్రా నాగారం స్కూల్ ప్రైవేట్ పాఠశాల ల విభాగం లో సేంట్ మేరీ స్కూల్ పస్రా రెసిడెన్సీయల్ స్కూల్ విభాగం నుండి ఎమ్ జె పి వెంకటాపూర్ (ములుగు )తెలుగు మీడియా విభాగం నుండి నల్లగుంట పాఠశాల లు ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికయ్యాయి. తరువాత డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రియ అవగాహనా కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం లోని ప్రముఖ వైద్యుడు వరప్రసాద్ రావు జె వివి ములుగు జిల్లా అధ్యక్షులు కోయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, కో కన్వీనర్ పోడేం సమ్మయ్య, పత్రీ కిరణ్ జె వివి కోశాధికారి నాగేందర్ సంస్కృతిక శాఖ కన్వీనర్ రేలా విజయ్ మహిళా సమతా విభాగం కన్వీనర్ యమున, రజిత కన్నాయిగూడెం ఏం ఈ ఓ శ్రీనివాస్లు, ఏటూరునాగారం హెచ్ ఎమ్



వాసం సాంబశివరావు ఎస్ ఎఫ్ ఐ జిల్లా బాద్యుడు రవి డి వై ఎఫ్ ఐ జిల్లా బాద్యుడు ప్రవీణ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దుమ్ములో చౌటపల్లి గ్రామం ప్రధాన కేంద్రం

## దుమ్ముతో రోడ్డుపైన వ్యాపారం ఎలా ధర్నాకు దిగిన మహిళలకు

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 28**చౌటపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పై రోడ్లు గుంతల మాయంగా మారి. దుమ్ము ఇళ్లలోకి వస్తు జబ్బులకు గురవుతున్నామని రోడ్లమీద వ్యాపారం చేయాలంటేనే భయమేస్తుందని బుధవారం ఆవేదం చేస్తు మహిళలు. రోడ్డుకు అడ్డంగా ట్రాక్టరు బైకులు పెట్టిన ధర్నాకు దిగారు. కిరాణా కోట్లు టిఫిన్ సెంటర్లు నడపలేక పోతున్నామని ఇళ్లల్లోకి దుమ్ముచేరి చిన్నపిల్లలు వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల కాలంలో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు రోడ్డు విస్తరణ కొరకు 80 కోట్లు మంజూరు చేసి పైలను కూడా ప్రారంభించడం జరిగిందని రోడ్డు ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు



కానీ కనీసం రోడ్లమీద ట్యాంకర్లతో దుమ్ము లేవకుండా నీళ్లయిన రోడ్లపై చల్లడం వల్ల కొంతవరకైనా దుమ్ము లేవకుండా ఉంటుందని ఇట్టి విషయాన్ని నాయకులు గమనించి మా వ్యాపారాలు సజావుగా నడిచేలా ఆరోగ్యం క్షీణించకుండా వీలైనంత త్వరలో ట్యాంకర్లతో నీళ్లు పోయించాలని. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాదులోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 28**హైదరాబాద్ లోనితెలంగాణ భవన్ లో నిర్వహించనున్న దీక్షా దివస్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ముందు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దీక్షా దివస్ లో కవిత పాల్గొంటారని భావించినప్పటికీ ఆమె హైదరాబాద్ లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొననున్నారు. దీంతో జిల్లాకు కవితక్క ఎప్పుడు వస్తారోననే చర్చ మళ్లీ బీఆర్ఎస్,జాగృతి శ్రేణులతోపాటు ఆమె అభిమానుల్లో మొదలైంది.

# ఆటో డ్రైవర్ సీట్లో కొండ ముచ్చు



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 28**మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో ప్రధాన కూడలిలో ఆటో డ్రైవర్ ప్రయాణికులు లేక ఆటోను సెంటర్ లో నిలిపి ప్రక్కన కొంత సేపు అక్కడ ఉన్న వారితో మాట్లాడాక ప్రయాణికులను ఎక్కించుకొని మఠంపల్లి వెళ్లుదామని అనుకుంటుండగా కొండ ముచ్చు ఆటో డ్రైవర్ సీట్లో కూర్చుని కొంతసేపు హ్యాండిల్ ను అటు ఇటు త్రిప్పి సూపరులను ఆకట్టు కుంది అక్కడ ఉన్న ప్రజలు అచ్చార్యానికి గురైనారు.

# బహుజనుల జీవితాల్లో తొలివెలుగు మహాత్మ జ్యోతిరావు పూలే



**దుబ్బాక ప్రతినిధి,నవంబర్28(తెలంగాణ పత్రిక)**బహుజనుల జీవితాల్లో తొలి వెలుగులు నింపిన వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చీకటిని తరిమే వెలుతురు సామాజిక శాస్త్రవేత్త అన్నారు. సామాజిక అసమానతల్లో నలిగిపోతున్న బతుకుల్లో విద్య ద్వారా కొత్త వెలుగులు నింపిన మహనీయుడు అన్నారు. అగ్రవర్ణాల ఎదురుగా నిల్చోవడానికే సాహసించని జాతిలో పుట్టిన తరతరాలుగా తమను అణచివేస్తూ, చదువుకోకుండా అడుగడుగునా కుట్రలు సాగించిన కులాధిపత్యాన్ని కూకటివేళ్లతో పెకిలించేందుకు తన జాతిని అక్షరాస్యులుగా మలిచిన వైతాళికుడు. దళితులనే అణచివేయబడ్డ వర్గాలను తమ బానిసలుగా మార్చుకున్న తీరును పూలే తన కండ్లారా చూశారన్నారు. జ్యోతిరావు పూలే కాలం నాటికి దేశంలో ఇదే పరిస్థితి కొనసాగింది. బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని సమాజం నుంచి పారదోలేందుకు తన జాతిని చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్నే ధారపోసిన త్యాగధనుడు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్యాగరి నవీన్, విజ్ఞాన్, చాణక్య, నిఖిల్, వెంకటేష్, కనకయ్య, రాజు, యాదగిరి, శ్రీకాంత్, చంద్రయ్య, బాలయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎజ్జు వారి వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన రంగాపురం శివారెడ్డి గారు



**తెలంగాణ పత్రిక: కొల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 28**కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన ఎజ్జు పెద్ద మల్లయ్య – నాగమ్మ మరియు సహోదరుడు శ్రీరామ్ఆహ్వానం మేరకు సోదరి పావని – శివయ్య వివాహ వేడుకకు శివారెడ్డి జ్యువెలర్స్ అధినేత ,హర్షన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు రంగాపురం శివారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మిత్రులు, సహోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులలో వరిధాన్యం నగదు డబ్బులు రైతుల ఖాతాలలో జమ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 3 రోజులలోగా నగదు జమ చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కొంత మంది రైతులు తమ ఖాతాలలో నగదు జమ కావడంతో జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మ రావు తో కలిసి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన తవుటం రాయమల్లుకు సంబంధించి 38.80 క్వింటాళ్ళ సన్నబియ్యంకు గాను 2 వేల 320 రూపాయల మద్దతు ధరతో 90 వేల 16 రూపాయలతో పాటు 500 రూపాయల బోనస్ సొమ్ము 19 వేల 400 రూపాయలు, ఆకటుకూరి కార్తీకరెడ్డికి సంబంధించి 101.20 క్వింటాళ్ళకు 2 లక్షల 34 వేల 784 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 50 వేల 600 రూపాయలు, మాయా శ్రీనివాస్‌కు సంబంధించి 44.80 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 3 వేల 9386 రూపాయలతో పాటు బోనస్ సొమ్ము 22 వేల 400 రూపాయలు, చందురాల జైపాల్‌రెడ్డికి సంబంధించి 88.20 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 93 వేల 24 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 41 వేల 600 రూపాయలు జమ కావడం జరిగిందని తెలిపారు. రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన



కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ రమేష్ రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బి డి ఎస్ విద్యార్థికి ఆర్థిక చేయూత




**తెలంగాణ పత్రిక ఖమ్మం : వైరా (నవంబర్ 28)**గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్యక్షతన బ్రాహ్మణపల్లి కి చెందిన బి డి ఎస్ 4 ఇయర్ చదువుతున్న వరుణ్ శేఖర్ కు కళాశాల ఫీజ్ నిమిత్తం 6000 రూపాయలను లయన్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థికసహాయం తో అందజేశారు ఈ కార్యక్రమనిబ్ ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో వైద్య, విద్య అనేది ఎంతో పవిత్ర మైనది అని ఆర్థికం గా వెనుక బడి విద్యార్థిని విద్యార్థులకు అన్ని స్వచ్ఛంద సేవ సంస్థలు ఆదుకోవాలి అని అన్నారు ఈకార్యక్రమము లో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ లయన్ మెంబర్స్ పాల్గొన్నారు

# ఉద్యమకారుల హామీలు నెరవేరాలని వేములవాడకు పాదయాత్ర

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 28)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామం ఉద్యమకారుల ఆత్మగౌరవ కోసం మొదలుపెట్టిన పాదయాత్ర రెండవ రోజు కోదురుపాక రైతు వేదికలో ఉద్యమకారులను కలవడం జరిగింది ఉద్యమకారుల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల ఫోరమ్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది . కాని కెసిఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి జాగా పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పడం జరిగింది మేనిఫెస్టోలో పెట్టడానికి గల కారణం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత ఆరు సంవత్సరాలుగా ఉద్యమ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆత్మగౌరవం కోసం పనిచేసిన సందర్భంగా రేవంత్ రెడ్డిని నాలుగు, ఐదు సార్లు కలవడం జరిగింది మేనిఫెస్టో చైర్మన్ గా కరీంనగర్ జిల్లా శ్రీధర్ బాబును కలిసి కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల మేనిఫెస్టోలో పెట్టాలని చెప్పడం జరిగింది కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తెలంగాణ రావడానికి ముఖ్య కారణం ఉద్యమకారుల త్యాగమే అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సలహాదారులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ ఫోరం ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదు అని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసి తెలంగాణ కోసం కొట్లాడం జరిగింది కాబట్టి ఈ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇల్లు జాగాతో పాటు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు అలాగే ఉద్యమకారులకు మూడు ఎకరాలలో హైదరాబాదులో ఉద్యమకారుల



భవనం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పాల్గొనడం జరిగింది

# ఫుడ్ సేఫ్టీ పై అధికారులు దృష్టి సారించి, విస్తృత తనిఖీలు చేయాలి

### నాణ్యత, శుభ్రత లేని నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు
### రాష్ట్రంలో చాలా చోట్ల కలుషిత ఆహారం తిని అస్వస్థత గురవుతున్న విద్యార్థులు
### పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లను,హాస్టల్లో వార్డెన్ లను విద్యార్థుల ఆహార భద్రతపై బాధ్యులను చేయాలి.
### ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ఉపాఅధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి విజ్ఞప్తి

**మంగపేట,నవంబర్,28 (తెలంగాణ పత్రిక)**పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం అమలులో మరియు గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై తనిఖీ అధికారులు దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కారు ఆధీనంలో నడిచే హాస్టళ్ళు, గురుకులాలలో ఆహార భద్రతను పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ



విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో బడిలో మధ్యాహ్న భోజనం వికటించి కొన్ని ప్రాంతాల్లోవిద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కమ్యూనిటీ హాలు నిర్మాణ మరమ్మతులకు నిధులు మంజూరు కోసం యం.పి
## ఈటల రాజేందరు కి వినతిపత్రం అందించిన బీరప్పగడ్డ కాలనీ కమిటీ సభ్యులు,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్‌నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)** చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డ కాలనీ వాసులు గురువారం చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి కమ్యూనిటీ హాలు షెడు, కమ్యూనిటీ హాలు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కాలనీ అధ్యక్షులు రాచకొండ శివకుమార్ కాలనీ కమిటీ సభ్యులు సామల నాగరాజు, లక్ష్మినారాయణ బీరప్పగడ్డ కాలనీ కమ్యూనిటీ హాలు మరమ్మతులకు, షెడు నిర్మాణంకోసం వినతిపత్రం అందజేశారు. యం.పి ఈటల రాజేందర్ వేంటేనే స్పందించి యం.పి ఫండ్స్ నుంచి 7లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.మారుతి, యస్.కృష్ణ



,యస్. మధు, పి. శివ కుమార్, శ్రీనివాస్, పరంధాములు, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఇలం బర్తి నీ చిల్కానగర్ డివిజన్
## అభివృద్ధికి నిధులు కేటాయించమని కోరిన కార్పొరేటర్ బన్నాల,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్‌నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ నూతనంగా జిహెచ్ఎంసి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఇలం బర్తి కి పూల బొకేతో శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ చిల్కానగర్ డివిజన్ కి పలు అభివృద్ధి పనులకు నిధిలుకేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తాలో పాద చరులకి రోడ్డు క్రాసింగ్ కి చాలా ఇబ్బందికరంగా మారిందని సర్వే ఆఫ్ ఇండియా సిగ్నల్ పాయింట్ వద్ద ఫుటోవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా ట్రంక్ లైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. చిలుక నగర్ డివిజన్ లో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసించే ప్రాంతం కాబట్టి డివిజన్లో ఒక మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది.



పైన ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరలో దశలవారీగా నిధులు సాంక్షన్ చేస్తానని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలం బర్తి హామీ ఇవ్వడం జరిగింది.

# నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ చేసిన హమీద్..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు ఈరోజు గంభీరావుపేట న్యూ హనుమాన్ నగర్ కాలానికి చెందిన మండ్ల రాజం సతీమణి మండ్ల సరూప గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ మనసు చలించి అట్టి నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తృణప్రాయంగా 25 కేజీల సన్నబియ్యాన్ని వితరణగా కుటుంబానికి ఇవ్వడం జరిగింది ఈ కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు ఇట్టి కార్యక్రమానికి సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్పాల్గొన్నారు జంగం రాజు యువ నాయకులు రాజశేఖర్ తో పాటు తదీతరులు పాల్గొన్నారు,




## మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగ భారీ
# బహిరంగ సభను విజయవంతం చేయాలి...

### మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 28)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన తెలంగాణ రాష్టం లో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం లో ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా రైతుల పండుగ ను మన పండుగ తెలంగాణ రాష్ట్ర పండగ గా బోయినిపల్లి మండలం లో ప్రతి గ్రామంలో రైతులు ఘనంగా నిర్వహించాలి అలాగే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం కల్పించడం జరుగుతుంది అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మహాలక్ష్మి పథకం 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ ఇవ్వడం, నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇవ్వడం జరిగింది ఈ నెల 30 తారీకున మహబూబ్ నగర్ లో జరిగే రైతుల



పండుగ భారీ బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ బాబు, మెరుపుల మహేష్, గంగిపెల్లి లచ్చయ్య పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాద బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

### -సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాత మురికి వంశీకృష్ణ..
### -ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28:**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితురాలు సంతోషిని (38) హైదరాబాదులోని కిమ్స్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రక్తదాత మురికి వంశీకృష్ణ తొమ్మిదవ సారి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని సకాలంలో రక్తాన్ని అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలని అన్నారు. గతంలో కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి



మానవత్వాన్ని చాటిన రక్తదాత వంశీకృష్ణకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాన్ గుప్తా అభినందనలు తెలియజేశారు. రక్తదాతలు వంశీకృష్ణ ను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు
# వేగంగా కొనుగోలు చేయాలి :

### ఆర్డీఓ సూర్యనారాయణ

**మునగాల – ప్రతినిధి, నవంబర్ 28, (తెలంగాణ పత్రిక )**కోదాడలో ఆర్డీఓ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం విజయరాఘవపురం, మునగాల గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సంఘం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ప్రభుత్వ మద్దతు ధర రైతు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. సన్నధాన్యానికి రు.500 బోనస్ కూడా జమవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగంగా కొనుగోలు జరపాలని వెంట వెంటనే మిల్లులకు పంపాలని ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నిర్వాహకులకు ఆదేశించారు. రైతులు తేమ శాతాన్ని పాటించాలని ఆదేశించారు. సన్న ధాన్యం బస్తాలపై ఎస్



గుర్తు ఉండాలని, ట్యాగ్ వేయాలని, రెడ్ కలర్ దారంతో మాత్రమే గోనే సంచులను కుట్టివేయాలని తెలిపారు. కార్యక్రమంలో మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న
# ప్రాణదాత కటుకం గణేష్ కు సన్మానం

**కోరుట్ల(తెలంగాణ పత్రిక )నవంబర్ 28.**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన అవార్డు గ్రహీత కటుకం గణేష్ కు చిరు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి కాలంలో వివిధ రోగాలకు పాలవుతున్న వారికి రక్త దానం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని, రక్తదాన ఉద్యమాన్ని చేపట్టి కోరుట్ల పట్టణం పేరును నలు దిశలా వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి గణేష్ అని. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హాకర్ ఫెడరేషన్ అధ్యక్షులు షాహిద్ మొహమ్మద్ శైక్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ముసవీర్,ఎండి అహ్మద్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, జాను తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడేవిదంగా కృషి చేయాలి:ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 28:**రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని,పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని,నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను



నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గా మదూరి సోమన్న గౌడ్



**నర్సంపేట నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి గా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో ఫోర్మెన్ గా విధులు నిర్వహించిన రిటైర్డు ఉద్యోగి మదూరి సోమన్న గౌడ్ ను నియమించబడ్డారు. ఈ మేరకు నియామక పత్రం గురువారం అందించినట్లు మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మోకు దెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా సోమన్న గౌడ్ పదవిలో ఉంటారన్నారు. గౌడ సంఘానికి గత కొన్నేళ్లుగా సోమన్న గౌడ్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించడం జరిగిందన్నారు. తనకు రాష్ట్ర కార్యదర్శి పదవీ రావడానికి సహకరించిన జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ కు, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, జక్కుల మధు గౌడ్ కు, ఈ పదవిలో నియమించిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ కు సోమన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనమైన నివాళులు

## బీసీ కులాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 28( తెలంగాణ పత్రిక)**బీసీలు ఐక్యంగా ఉండి కుల గణనను విజయవంతం చేసి మనమెంతో మనకంత రిజర్వేషన్ పొందాలని పిలుపునిచ్చారు..కేసముద్రం మండల కేంద్రం పూలే విగ్రహానికి బీసీ కులాల ఆధ్వర్యంలో బీసీ కులాల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు కొలిపాక వెంకన్న పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆధునిక వైతాళికుడు, సంఘసంస్కర్త , రచయిత తత్వవేత్త , స్త్రీ విద్యపై పోరాడిన వ్యక్తి , మహిళల అభ్యున్నతికి దుక్షుచి ,అసమానత్వాన్ని మూఢనమ్మకాలను నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి, బాల్యవివాహాలను అరికట్టాడు. విప్లవ కార్యకర్త మహనీయుడు మహాత్ముడు అని అన్నాడు. జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రజలందరూ స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని , సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలని ఈ సందర్భంగా కోరారు .ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన బీసీ నాయకులు ఎస్టి ,ఎస్సీ



నాయకులు పాల్గొన్నారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నరసయ్య విశ్వబ్రాహ్మణ జిల్లా నాయకులు బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి , సిపిఐయు మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలు నాయక్ మరియు సామల రమేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# న్యూట్రిషన్ కిట్లు అందించిన కత్తి కార్తీక





**దుబ్బాక ప్రతినిధి,నవంబర్28(తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజవర్గం అక్బర్పేట్ భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామానికి చెందిన కలవల శ్యామల, ఎలకపల్లి బాబాయ్, రమ్య, గర్భిణిలకు టీమ్ కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక చీర సారెలతో న్యూట్రిషన్ కిట్లు అందించారు.ఈ సందర్భంగా కత్తి కార్తీక మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని తల్లి ప్రసవ సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండి తల్లి ఆరోగ్యంతో పండంటి బిడ్డకు క్షేమంగా ప్రసవించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ శంకర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ గౌడ్, మాజీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, ఎల్లం, బండి మురళి, బాబూలాల్ గౌడ్, సాయ గౌడ్, దుబ్బరాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కారణ జన్ముడు కేసీఆర్

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట, నవంబర్ 28, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడ్డ కేసీఆర్ కారణ జన్ముడిగా చరిత్రలో నిలిచిపోయారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 29న దీక్షా దివస్ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ కోసం కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం సాగించడం జరిగిందన్నారు. ఎంత పోరాటం చేసినా తెలంగాణ రాష్ట్రం సిద్ధించక పోవడంతో 2009 నవంబర్ 29న సిద్దిపేట రంగదాంపల్లి చౌరస్తాలో తెలంగాణ వొచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని ఆమరణ దీక్షకు పూనుకోవడం జరిగిందన్నారు. కేసీఆర్ ను కరీంనగర్ లోనే అరెస్టు చేయడం, ఖమ్మం జైలుకు తరలించడంతో ఉద్యమం ఉవ్వెత్తున లేవడం జరిగిందని, తెలంగాణ స్వరాష్ట్ర సాకారం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంను దీక్షా దివస్ పేరున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న ఉదయం 9గంటల నుండి



కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంకు మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి నాయకులు సూతారి రమేష్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, అరుణ్ కుమార్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి,నవంబర్28(తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం ముంగిస్ పల్లి గ్రామానికి చెందిన భూపతిరావు నూతన గృహప్రవేశానికి గురువారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పెటి సుధాకర్, గోపాల్, మహేందర్ రెడ్డి, గొల్ల రాజు యాదవ్, రాంసాగర్ ఆది రెడ్డి, కిష్టారెడ్డి, స్వామి, లక్ష్మారెడ్డి, యాదిరెడ్డి, నంగునూరి సత్యనారాయణ, ఎల్లయ్య, గొల్లపల్లి మహేశ్ యాదవ్, దుర్గాప్రసాద్, తోగుట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, తోగుట సర్పంచ్ కొండల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్ గౌడ్, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి చెందిన ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సాయం..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28)** రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మశాలి %జీూజ% కార్యవర్గ సభ్యులు గంభీరావుపేట మండలం నాగంపేట నివాసి సామలేటి రాజేందర్ – రూప ల జ్యేష్ఠ పుత్రిక కుమారి ఉషారాణి పెళ్ళికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ యెల్లె బాలకృష్ణ ఐదు వేల పదహారు రూపాయలను ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మేర్గ నాగభూషణం, మాజీ అధ్యక్షులు యెల్లె బాబురావు, గంభీరావుపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు యెల్లె దేవేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీగాధ గణేష్, పద్మశాలి నాయకులు మేర్గ రమేష్, యెల్లె గంగారాం, యెల్లె దేవేందర్, సంబారి లక్ష్మి నారాయణ, దేవసాని దేవయ్య, మారెల్లి శ్రీనివాస్, ఇప్పకాయల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ... పరికపల్లి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** /ఖమం బీసీ కులగణన విషయంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలునమ్మవద్దని కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కుల గణన వల్ల జరిగే లాభాలు ఈ సర్వే వల్ల బీసీల్లోని పేద, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని సర్వే ద్వారా బీసీలకు జనాభా ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలు, లోకల్ బాడీ ఎలక్షన్లో అవకాశం, ప్రభుత్వ పథకాలు అనేక రంగాల్లో అభివృద్ధి మన బీసీల వాటా మనకు వస్తుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ సర్వేకి పూర్తిగా సహకరించాలని సర్వే తర్వాత స్మార్ట్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని దానిలో భాగంగానే రైతులకు రూపాయలు 500 బోనస్ ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని, కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూపాయిలు 500బోనస్ డబ్బులు జమ అవుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొన్ని పార్టీలు దుష్ప్రచారం



చేస్తున్నాయని ప్రజలు వాటన్నింటినీ గమనిస్తున్నారని రాబోవు రోజులలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ప్రజాపాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిద్దిపేట జిల్లా, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునికి, ఘన సన్మానం

**చిన్న కోడూర్. ( తెలంగాణ పత్రిక). నవంబర్. 28**సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం, రామంచ గ్రామానికి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన మంద పాండు రామంచ గ్రామానికి వచ్చిన సందర్భంగా. కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, కొమ్ము ఎల్లయ్య, కొమ్ము రాజు,పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మంద పాండును శాలువాతో సత్కరించడం జరిగింది. మంద పాండు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, పేదల పాలిట వరమని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని.కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు మాట్లాడారు



# మల్లాపూర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మాల వేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)**మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మల్లాపూర్, ఎలిఫెంట్ సర్కిల్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రకు చెందిన ప్రముఖ భారతీయ సామాజిక సంస్కృత ఆలోచనపరుడు మహారాష్ట్రలోని సతారాలు జన్మించిన పోలీస్ సామాజిక అసమానతలు కుల ఆధారిత వివక్షను రూపు మాపడానికి చేసిన కృషిని అట్టడుగు వర్గాలను స్త్రీలు దళితులను ఉద్ధరించడానికి అతను తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు



# గంభీరావుపేటలో రైతన్న పండుగ ఫ్లెక్సీల ఏర్పాటు..




**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో రైతన్న పండుగ ఎక్సిలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్రంలోని ఏఎంసి లు డిఎంఓలు ఆర్ డిడిఎంలు ల తోపాటు ఆర్ జెడిఎం సెక్రెటరీ అందరూ ఈరోజు నుండి మార్కెట్ యార్డులలోని ప్రముఖ ప్రదేశాలలో బ్యానర్లను ప్రదర్శించాలని మరియు రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆదేశాలతో సంబంధిత ఏఎంసి చైర్మన్ తో పాటు ఏఎంసి కార్యదర్శులు అందరూ ఈ రైతన్న పండుగ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది గత సంవత్సర విజయాలను రైతులకు తెలియజేయాలి

# నూతన ఎస్సైని కలిసినా మోతె రాజిరెడ్డి

**కొనరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 28:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇటీవల నూతనంగా కొనరావుపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ రెడ్డిని పూలబొకే అందించి షాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ వేములవాడ అడాక్ కమిటీ సభ్యులు,మాజీ టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,బైరగొని ప్రవీణ్ గౌడ్, ఖురేషీ మాజిద్ తదితరులు ఉన్నారు...



# చదువే చెరుగని ఆస్తి

-మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ
-ఆర్థిక పరిస్థితులు విద్య అడ్డు కాదు
-ఎమ్మార్వో ఫణి కుమార్
-300 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ
- కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి





**నర్సంపేట నవంబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**విద్య తోటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, చదువే చెరగని ఆస్తి అని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు.గురువారం రోజున వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో కస్తూరిబా బాలికల హాస్టల్లో 300 మంది విద్యార్థులకు కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి వారు అందే యాదగిరి–లావణ్య, మమ్మద్ హాఫీజ్,మమ్మద్ నజియా బేగం వారి సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎమ్మార్వో ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఏంఈవో బైరి సరళ, ఎస్సై రాకేష్ రెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ... పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వాలు కస్తూర్బా స్కూల్ ప్రారంభించారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సమన్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు, ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్నా అవి చిరకాలం ఉండవని విద్యనే ఎల్లప్పుడూ మనకు సహకారంగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఫణి కుమార్ మాట్లాడుతూ... ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డు కాదని, వీధిలైట్లకింద కూర్చుని చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. దుప్పట్ల దాత:– అందే యాదగిరి–లావణ్య( యు ఎస్ ఐ) మాట్లాడుతూ.. విద్యతోటే సమాజంలో గౌరవ మర్యాద దక్కుతాయని, విద్య తోటే సమాజంలో మంచిగుర్తింపు సాధ్యమవుతుందని, ఉన్నతమైన ఆశయాలను సాధించాలంటే విద్య ప్రధానమని ఆయన అన్నారు, విద్య పరంగా నా నుండి ఎల్లవేళలా మీకు సహకారం ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాష మియా, పరికి మధుకర్, మరో దాత మహమ్మద్ హాఫీజ్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఓ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నర్మెట యాదగిరి,బొమ్మెర యాలాద్రి, కలామ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి హనుమాన్ల రాజేందర్, పెళ్లి ప్రభాకర్ ఊడుగుల రాజ్ కుమార్, మరియు ఉపాధ్యాయురాలు రాజలక్ష్మి విజేత,రజిత, షాహిన,కవిత,సప్న,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



**నిజాంబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 28** అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మారాయని, వెంటనే ఇండ్లను పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త కలెక్టరేట్ పక్కన ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపాలు ఉండటంతో వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని గత దశాబ్ద కాలంగా పేదలు ప్రభుత్వానికి అధికారులకు అనేకమార్లు దరఖాస్తులు పెట్టుకొని విన్నవించుకున్నప్పటికీ వాటిని పూర్తి చేసి పంపిణీ చేయలేకపోయారు. దీనివలన అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారాయని ప్రధానంగా నాగారం ప్రాంతంలో 396 ఇండ్లు పూర్తయి నాలుగు సంవత్సరాలకు పైగా అయినప్పటికీ వాటిని పేదలకు పంచకుండా కాలయాపన చేయటంతో పాటు కలెక్టరేట్ వద్ద ఉన్న 252 ఇండ్లను 60 శాతం పైగా పూర్తి కొద్దిపాటి నిధులను కేటాయిస్తే వీటిని కూడా పంపిణీ చేయటానికి అవకాశం ఉన్నప్పటికీ నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వం నిర్లక్ష్యంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న కిటికీలు, అద్దాలు ,తలుపులు, కరెంటు వైర్లు, తదితర అన్ని పొంగలించకపోవడం ధ్వంసం చేయటము జరిగిందని అన్నారు. వాటికి సరైనటువంటి రక్షణ గాని నిఘా గాని లేకపోవడంతో ప్రజలకు ఉపయోగపడకుండా మారినాయని ఇప్పటికైనా ప్రభుత్వం తగిన నీ నిధులను కేటాయించి యుద్ధ ప్రాతిపదికన వాటి మరమ్మతులు చేపట్టి వాటిని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని లేనియెడల ప్రజలు వాటిని తమ నివాస ప్రాంతాలుగా మార్చుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించడం జరిగింది. నిర్మాణ లో జరిగిన లోపాలను సరిదిద్దాలని నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్, విగ్నేష్, నగర నాయకులు నల్వాల నరసయ్య, దినేష్, చక్రి , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలకు అన్ని సమస్యలే

**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 28**:రాజన్న సిరిసిల్ల జిల్లా విలీన గ్రామాల సమస్యలు అన్ని చుట్టుముట్టుతున్న పట్టించుకునే వారు లేరు మున్సిపల్ విలీన గ్రామాల అసెస్మెంట్ గురించి. తిప్పి తిప్పి సంపుతుర్రు అంటూ వాపోతున్నారు2018 లో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏడు గ్రామాలను విలీనం చేయడం జరిగింది. తర్వాత ఇట్టి విలీన గ్రామాలలో ఎవరైనా ఇల్లు మార్పిడి చేసుకోవాలంటే సబ్ రిజిస్టర్ గారు అసెస్మెంట్ కాపీ మున్సిపాలి నుండి తెచ్చినట్లయితే మాత్రమే ట్రాన్సాక్షన్ చేయడం జరుగుతుంది విలీన గ్రామాల ప్రజలు ఇట్టి అసెస్మెంట్ కాపీ కొరకు దరఖాస్తు పెట్టుకోగా మీ మున్సిపల్ అధికారులు ముఖ్యంగా రగుడు, పెద్దూరు చిన్న బోనాల ముష్టి పెల్లి మరికొన్ని మున్సిపల్ గ్రామాలలో గ్రామా రికార్డ్స్ లేవు అని ఇవ్వడం లేదు. దీనితో అనేకమంది ప్రజలు ఇల్లు మార్పిడి చేసుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు వారందరికీ ఇబ్బంది లేకుండా అసెస్మెంట్ కాపీ ఇప్పించవలసిందిగా సిరిసిల్ల మున్సిపాల్ కమిషనర్ ను కలిసి భారతీయ జనతా పార్టీ తరపున వంగ అనిల్ కుమార్ గౌడ్ వినతి పత్రం ఇచ్చారు




# వ్యాసరచన పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన వావిలాల విద్యార్థిని శీలా వైష్ణవి





**పాలకుర్తి నవంబర్ 28(తెలంగాణ పత్రిక )**జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు సందర్భంగా రెన్యువల్ రిసోర్సెస్ ఎనర్జీ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాల విద్యార్థిని శీలా వైష్ణవి ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన ది.ఈ సందర్భంగా డీఈవో రమేష్,డి.సీ.ఇ.బీ సెక్రటరీ చంద్రభానుతో పాటు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థా పకులు గంటా రవీందర్,డాక్టర్ కల్నల్ బిక్షపతి ,రాపాక సత్యనారాయణ, తీగారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అభినందించారు. ప్రధానో పాధ్యాయులు పోతుగంటి నరసయ్య, ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొనుకటి రాణి విద్యార్థిని అభినందించారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



మందమర్రి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):–ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు, బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే స్వయంగా తన భార్యకు విద్య నేర్పించి, మహిళల కొరకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి, మహిళల చదువుకు కృషి చేశారని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని అనేక కార్యక్రమాలు, సమాజ హితం కొరకు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అంటురానితనం నిర్మూలించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య నేర్చుకోవాలని, బహుజనులు రాజ్యాధికారం కోసం ప్రయాణం చేసి, రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సోత్కు సుదర్శన్, గజ్జలి లక్ష్మణ్, నోముల ఉపేందర్ గౌడ్, ముల్కల రాజేంద్రప్రసాద్, రాంటెంకి దుర్గరాజు, నూతి అంజయ్య, నీలం శ్రీనివాస్, బైరాజు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస, గొర్రె రాజేంద్రప్రసాద్, మారు రమేష్, ఎండి నజీర్, ఎండి జావిద్ ఖాన్, సాదుల విద్యాసాగర్, ఎండి ఆఫీస్, వాసాల సాగర్, బండి రవి, సిరిపురం గణేష్, అట్లా భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలివాడల్లో తొలిపొద్దు అయ్యి ఉదయించిన క్రాంతి రేఖా, మానవాళి చేత మహాత్మా అని పిలిపించుకున్న మహనీయుడు,



**ఎల్లారెడ్డిపేట ,తెలంగాణ పత్రిక నవంబర్ 28**మండల కేంద్రంలోనికుల కుట్రల గుట్టును రట్టు చేసి, మనువాదాన్ని మట్టు చేసి 'మానవ వాదానికి' బాటలు వేసిన తాత్వికుడు, అగ్రహారాల్లో బందీగా ఉన్న అక్షరాన్ని అందరికి అందించిన అఖండ అక్షర యోధుడు, సామాజిక వైతాళికుడు, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నాం.అనేక సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి ఒక ఆశయరూపంగా నిలిచిన మహనీయుడా.. అన్యాయాలను, ఆధిపత్యాన్ని ఎదిరించి అక్షర యుద్ధం నడిపిన మహాత్ముడా మీకు మా ఉద్యమ జోహార్లు..మీరూ చూపిన దారిలో నడుస్తాం, మీ ఆశయ స్వప్నాన్ని సాకారం చేస్తాం..!–కానాపురం లక్ష్మణ్ మాదిగరాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్

# పార్థివదేహాలకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28 తెలంగాణ పత్రిక**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ దేశాయ్,కుమారుడు రాజు దేశాయ్ నిన్న కారు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ రోజు శివరాజ్ దేశాయ్ స్వగ్రామం బస్వపూర్ కి వెళ్ళి పార్థివదేహాలకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు పోచారం సురేందర్ రెడ్డి శివరాజ్ దేశాయ్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకుని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న పోచారం శివరాజ్ దేశాయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు,అనంతరం శివరాజ్ దేశాయ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం తో ఉన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయ పాలకమండలి సమావేశం,



**వేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)**గురువారం రామంతాపూర్ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నందు పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలయ పునర్నిర్మాణం , కళ్యాణమండపం, ఆలయ భుముల విషయం చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్ ఆలయ చైర్మన్ నామ్ రాజి రెడ్డి, ఇ.సతీష్ గౌడ్ , బొడ్డు.బాలయ్య ముత్యాల జంగయ్య,మొగిలి.లింగం యం.శోభ,ఆలయ పూజారి మోత్కురి శేఖర్ బాబు శర్మ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు



**నర్సంపేట నవంబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జి. భాను శ్రీ, వై.యశ్వంత్, డి. అభినవ్ రామ్, ఏ. తనుష్, వి. వెంకట సుస్వర, జి. ప్రత్యూష, పి.ఆరాధ్య, జె.హర్షవర్ధన్, టి.నేష్ కుమార్, పి.దేవాంశ్, జి.నేష్ కుమార్, ఎం.కరుణి, ఏ.శ్రీకా, జి.మేఘన లు ఈనెల 26వ తేదీన జె.ఎన్.ఎస్ గ్రౌండ్స్ హన్మకొండ లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అండర్–8 ,అండర్ –10 , అండర్ –12 కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరిలో జి.భాను శ్రీ మరియు ఏ.శ్రీక లు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తారీఖున మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి , ఇన్చార్జి రాధా, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, రజిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో కంచిరావుపల్లి హైస్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి



**నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)**
పెబ్బేరుమండలం కంచిరావుపల్లి గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో మొదటి బహుమతి పొందినందుకుగాను వాకర్స్ మరియు గ్రామ యువత హైస్కూల్ ని సందర్శించి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది అదేవిధంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించే విధంగా మోటివేషన్ స్పీచెస్ ఇవ్వడం జరిగింది.

# బహుజన బతుకు లలో మరువ బోనవి చిరకాలం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28** మండల కేంద్రంలోనిదుమాల గ్రామంలో సెక్రటరీ మహేందర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరే శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ రేండ్ల హనుమంతు ఏఎంసి మాజీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి కానాపురం లక్ష్మణ్ అందే చంద్రయ్య అందే సతీష్ గుంటి ఆగం అనవేని రవి బద్దిపడిగే మాధవరెడ్డి పాత పెల్లి రాములు నిమ్మల బాలయ్య పాత పెల్లి రాజం మల్యాల ఎల్లయ్య ఉల్లి అంజయ్య మానాల శేఖర్ బట్టు దేవయ్య. మల్లయ్య కదిరే స్వామి కదిరే సాహెబ్ ఇతర గ్రామస్తులు పాల్గొని ఘనంగా వివిధ గ్రామాల ప్రజలు నివాళు లర్పించడం జరిగింది

# రాజన్న సిరిసిల్ల జిల్లా

## మహాత్మా గాంధీ జ్యోతి బాపులే బాలికల ఉన్నత పాఠశాలను విద్యాధికారి ఎంఈఓ తనిఖీలు



**వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 28:**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతి బాపులే బైపాస్ రోడ్ బాలికల ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి ఎంఈఓ తనిఖీ చేశారు.. తనిఖీ లో భాగంగా కిచెన్ షెడ్, వంటసామాగ్రి, కూరగాయలు, వండిన పదార్థాలను తనిఖీ చేసి పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల కి తగు సలహాలు సూచనలు అందజేశారు.మండల విద్యాధికారి తో పాటు పట్టణ సిఆర్పిలు ఆకుల శ్రీనివాస్ నగేష్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల,నవంబర్ 28(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) గురువారం రోజున జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్ కుస్తాపూరు గ్రామంలో పాక్స్ మరియు ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది ఎలక్ట్రిక్ కాంట లను మరియు ప్యాడిక్లీనర్ మిషన్ పనిచేసే విధానం పరిశీలించారు ట్యాబ్ డేటా ఎంట్రీ వేగవంతం పెంచాలని రైతులకు ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్ని కి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలని. అలాగే



మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డిఓ,శ్రీనివాస్, డిఆర్డిఓ, రఘు వరుణ్,ఎమ్మార్వో సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు సదస్సులో స్టాల్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





## -స్టాల్స్ ల ద్వారా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలనుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తారు

## -వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 తెలంగాణ పత్రిక ఈనెల 30వ తేదీన ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన రైతు సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రైతు సదస్సులో పలు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్లద్వారాఅన్నదాతలకు,మహిళా సంఘం సభ్యులకు,నిరుద్యోగ యువతకు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలనుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తారని ఆసక్తి గలవారు స్టాల్స్ ను సందర్శించి వారి వివరాలను నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికారులు,వివిధ కంపెనీల యాజమాన్యం,బ్యాంకుల అధికారులు,ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదువేల మందితో నేడు దీక్షా దివస్..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 28వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. రైతులకు బోనస్ అనేది ఒక బోగస్ పథకమని వ్యాఖ్యానించారు.అన్నదాతలు ప్రభుత్వం పై ఆగ్రహంతో ఉన్నారన్నారు. లగచర్ల నుంచి దిలావర్‌పూర్ వరకు రైతులకు అన్యాయమే జరుగుతోందని పేర్కొన్నారు. గురుకులాల్లో విషాహారం తిని మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ జిల్లాలోని కల్లు బట్టీల్లో కమీషన్లు ప్రారంభించారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు వత్తాసు పలుకున్న అధికారుల పేర్లను పింక్ బుక్కులో ఎక్కిస్తున్నామని.. అధికారంలోకి రాగానే వడ్డీతో సహ చెల్లిస్తామని వ్యాఖ్యానించారు.ఐదువేల మందితో దీక్షా దివస్.నిజామాబాద్ నగరంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఐదువేల మందితో దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి తెలిపారు. దీక్షా దివస్‌కు నాయకులు,



కార్యకర్తలు, తెలంగాణవాదులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జెడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు రాంకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు

చొప్పదండి తెలంగాణ పత్రిక, నవంబర్ 28 చొప్పదండి పట్టణంలోని శ్రీ మణికంఠ వెంకటేశ్వర ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేశామని తెలిపారు. సొసైటీ సభ్యులు దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు .ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు డా.అబ్దుల్ ఖుద్దుస్, ముస్లిం సంఘం మండల, పట్టణ అధ్యక్షులు , మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీర్, జామా మస్జిద్ అధ్యక్షులు అబిద్ అలి, , సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హాక్, మొహమ్మద్ రషీద్ అలీ హాసన్, షకీల్, జావీద్ ఖాన్, గౌసొద్దీన్, ఖాజా అలీ, ఆలయ కమిటీ అధ్యక్షులు బోడిగే వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు



మునిగాల సుధాకర్ గౌడ్, బోడిగే వెంకన్న గౌడ్, ధర్మరాజ్, ఆలయ కమిటీ సభ్యులు కొత్తూరి శంకర్, పిట్టల మల్లేశం, చందు, కిట్టు గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో భరోసా



## -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర టౌన్, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన బొల్లబత్తిని లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. స్థానిక నాయకులు వారి సమస్యను మరియు కుటుంబ పరిస్థితిని ఎంఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించిన ఎంఎల్ఏ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష యాభై వేల రూపాయల చెక్కును గురువారం కరీంనగర్ క్యాంప్‌కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రమాదాల వల్ల, అనారోగ్యంతో, బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే సత్యంకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి దీక్ష దివస్ ను విజయవంతం చేయండి

## -గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 28, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ కల సాకారమైందని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. కేసీఆర్ చేపట్టిన ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ కోసం ఎంతో తపించారని, దేశంలో ఉండే నాయకులందరిని ఏక తాటిపైకి తెచ్చి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి దీక్ష దివస్ లాంటి దీక్షలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించారన్నారు. నాడు స్వాతంత్రం సాధించడానికి గాంధీజీ భారతదేశాన్ని ఒక్క తాటిపైకి తెస్తే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బానిస సంకెళ్ళకు బందీ అయిన తెలంగాణ దాస్య శృంకలాలు పెంచడానికి కేసీఆర్ యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్క తాటిపైకి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పట్టువదలని విక్రమార్కుడిలా కేసీఆర్ తెలంగాణ కోసం పోరాడారన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ కు ప్రత్యేకమైన చరిత్ర ఉందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం సిద్దిపేటలో జరగబోయే దీక్ష దివస్ లో ప్రతి ఒక్క తెలంగాణ వాది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావులు ప్రజలు, పెద్ద ఎత్తున 9 గంటల 30 నిమిషాలకు సిద్దిపేట పట్టణంలోని రంగధాంపల్లి చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపం వద్దకు రావాలని, అక్కడి నుండి సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు పెద్ద ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, వైస్ చైర్మన్ జకీయొద్దిన్, జెడ్పిటిసిలు మంగమ్మ రామచంద్రం, పంగ మల్లేశం, జయమ్మ అర్జున్ గౌడ్,ఎంపీపీ పాండు గౌడ్ పిఎస్ఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండే మధు, వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నూనె కుమార్ యాదవ్, పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, యూత్ వింగ్ నాయకులు జుబేర్ భాష, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉ డెం కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి దయాకర్ రెడ్డి నరేష్ గుప్తా చంద్రశేఖర్ గుప్తా, గణేష్ గుప్తా, నాయకులు గాలెంక నర్సింలు, అహ్మద్, పాల రమేష్ గౌడ్, స్వామి చారి, తుమ్మ గణేష్ తదితరులు ఉన్నారు.

# అద్దె భవనంలో పంచాయతీ..





## -అద్దె భవనంలో పంచాయతీ..
## -పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిది నవంబర్ 28 సూపూర్ మండలం చిన్నాపూర్ గ్రామ పంచాయ తీ కార్యాలయం అద్దె భవనంలో ఉండడంతో గత బిఆర్ఎస్ పార్టీ పది నుంచి సంవత్సరాలు పాటింపు చేసిన గ్రామ పంచాయతీలకు మాత్రం నిర్మించలేకపోయా ని చిన్నాపూర్గ్రామప్రజలుఆరోగిస్తున్నారు.పది సంవత్సరాల క్రితం పార గ్రామ పంచాయతీని గత పాలించిన సర్పంచులు కూల్చివేయడం జరిగినది. తెలంగాణ ప్రభుత్వం విధులు గ్రామ పంచాయతీ ఫుడ్స్ రూడూ మంద్రంగా ఇన్ని సగంలోని గ్రామ పంచాయతీ భవనాన్ని పూర్తిగా కాకుండా నిరుపయోగంగా మార్చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కల్లకే భవనాన్ని తొలగించి, పెంకుటిల్లు దేవుల భవనాల్లో పంచాయతీ కార్యదర్శులు గ్రామ వ ం చా య ం ం లో సే వ లు ం అ ం ది న్న న్నా ర ు . ఇ క న్నై నా ఉన్నతస్థాయిపట్టించుకొనిభవనాన్నిపూర్తిచేసిఅధికారులుప్రజాప్రతినిధ ంలుభవనాన్నిపూర్తిచేసిఅధికారులు ప్రక్యాప్రతినిధులు ఇకనైనా పట్టించుకొని నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

కుకునూరుపల్లి, నవంబర్ 28,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను గురువారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధులు ఆశని కనక ప్రసాద్, కర్ణాకర్, హరికృష్ణ, స్వామీ, రఘు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి వేడుకలు.

తెలంగాణ పత్రిక నవంబర్ 28 వనపర్తి జిల్లా శ్రీరంగపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తానందు బహుజన జీవితాల్లో వెలుగు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి వేడుకలు శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులార్పించారు, కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు



పాల్గొనడం జరిగింది పాల్గొన్న బీసీ నాయకులు గుంటి కృష్ణయ్య గారు మాట్లాడుతూ భారతదేశ తొలి సామాజిక తత్వవేత్త అణగారిన వర్గాల వారికి శూద్రులకు దళితులకు, ముఖ్యంగా మహిళలకు విద్య సాంఘిక హక్కులు రాజకీయ చైతన్యం కల్పించడమే జ్యోతిరావు పూలే ఆలోచన విధానమని నాడు సమాజంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు వెనుకబడి పోవడానికి చదువు లేదు కాబట్టే జ్ఞానం లేదు జ్ఞానం లేదు కాబట్టే ఆలోచించే శక్తి లేదు కాబట్టే ఈ దుర్మార్గపు కుల వ్యవస్థను పేదరికాన్ని నిర్మూలించడమే మహాత్మా జ్యోతిరావు పూలే గారి లక్ష్యం అన్ని అన్నారు, ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ బుక్క గోపాల్, గుంటి కృష్ణయ్య, వడ్డె బాలస్వామి, గొల్ల బాల్ రాం, జెనిగ నాగన్న, మద్దిలేటి, మధు గౌడ్, పసుల రాజవర్ధన్, కుమ్మరి బాలయ్య, రామరాజు, ఎస్సి పెడరేషన్ జిల్లా కన్వీనర్ బి రమేష్, మండల కన్వీనర్, పర్వతాలు, మండల సెక్టార్ కన్వీనర్ జె.ఆశన్న, పట్టణ కన్వీనర్ రవి, పట్టణ ఉపాధ్యక్షులు రవి,పట్టణ సెక్టార్ కన్వీనర్ పి శ్రీనివాసలు సెక్టార్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, పట్టణ యూత్ కన్వీనర్ వంశీ, మరియు నాగరాజు, ధర్మరాజు,సీనియర్ డ్రైవర్ ఎల్లాస్వామి, జె కృష్ణయ్య, బీసమ్మగారి జానీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,నవంబర్ 28(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల నియోజకవర్గం చెందిన 8 మంది గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 40లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో గల్ఫ్ కి వెళ్ళే వారి సంఖ్య ఉత్తర తెలంగాణ,జగిత్యాల నుండి అత్యదికం.గత ప్రభుత్వాన్ని అనేక మార్లు గల్ఫ్ సంఘాల,ఎన్ ఆర్ ఐ సంఘాలు నివేదించిన పట్టించుకోలేదు.ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా కొంత భరోసా ఇచ్చారు.ప్రజా భవన్ లో ఎన్ ఆర్ ఐ సెల్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వం 4 ఏండ్ల లో 16 వేల కోట్లు రుణ మాఫీ చేస్తే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏకకాలం లో 18 వేల కోట్లు రుణ విముక్తి చేయటం జరిగింది.గత ప్రభుత్వం లో అమలు చేసిన సంక్షేమ పథకాలు తో పాటు ఆరు గ్యారంటీ లు అమలు చేస్తున్నాం అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్,కెడిసిసి



జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు గన్నె రాజీ రెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,నారపాకా రమేష్,కౌన్సిలర్ లు బాలే లత శంకర్,పద్మ పవన్,కప్పల శ్రీకాంత్,నాయకులు శ్రీనివాస్ రావు,తిరుపతి గౌడ్,కొలగానీ సత్యం,ప్రవీణ్ రావు,పవన్,అంజన్న,ముఖేధ్,శీలంరమేష్,గోపి,రాజేశం,ప్రవీణ్,సురే ందర్,జాన్,మండల,గ్రామ,వార్డు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి



చొప్పదండి, తెలంగాణ పత్రిక, నవంబర్ 28 మండల పరిధిలోని భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 33 మందికి దాదాపు 10 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా కష్టకాలంలో తోడుగా వారికి డబ్బులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు ముద్దం తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, చిలుక సంజీవ్, మారం శ్రీనివాస్ యాదవ్, తోడేటి డేవిడ్, కొత్తూరు శంకరయ్య, అడ్డగుంట శంకరయ్య, విద్యాసాగర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సును విజయవంతం చేయండి

## చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్



వనపర్తి జిల్లా చిన్నంబావి ప్రతినిధి(తెలంగాణ పత్రిక)28ఈ నెల 30న మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు సదస్సుకు రైతులందరూ పాల్గొనాలని చిన్నంబావి మండల కాంగ్రెస్పార్టీఅధ్యక్షుడుశేఖర్యాదవ్పిలుపునిచ్చారు. ఆధునాతనసాగుపద్ధతులపైవ్యవసాయశాఖ,ఉద్యనవనశాఖ,పశసంవర్ధకశాఖ,ఆధ్వర్యంలో 150 స్టాళ్లతో వివిధ రకాల ఉత్పత్తులు ప్రదర్శనలో ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు జూపల్లి కృష్ణారావు,తుమ్మల నాగేశ్వరరావు,ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ చిన్నారెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి,జిల్లాఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ప్రతి ఒక్కరైతు ఈ సదస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం



నవంబర్, 26గద్వాల్ (తెలంగాణ పత్రిక)జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ సంఘం సభ్యులుమహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని క్రిష్ణవేణి చౌరస్తా నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి గద్వాల పట్టణ తెలుగు ముదిరాజ్ సంఘం టౌన్ అధ్యక్షుడు వంట భాస్కర్ ఆధ్వర్యంలో కలిసిపూలమాలలువేసినివాళులుఅర్పించారు. అనంతరం తెలుగు ముదిరాజు టౌన్ అధ్యక్షుడు వంట భాస్కర్ మాట్లాడుతూ జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు ముదిరాజ్ సంఘం సభ్యులు జిల్లా యూత్ ప్రెసిడెంట్ పాండు, వంట భాస్కర్ టౌన్ అధ్యక్షుడు,%బీ=% జగదీష్ తాలూకా తెలుగు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, తెలుగు ముదిరాజ్ జిల్లా సెక్రెటరీ కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), జిల్లా తెలుగు ముదిరాజు గౌరవ సలహాదారులు (రాంబో )లక్ష్మన్న, చేపల దౌలన్న, విష్ణు ప్రియ హోటల్ కౌన్సిలర్ దౌలు, టి శ్రీను కౌన్సిలర్, గోవింద్, టౌన్ ఉపాధ్యక్షుడు మధు చెన్నకేశవ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు వెంకట్ రాములు, డల్లేటి నరసింహ టౌన్ ప్రధాన కార్యదర్శి, సుంకులమ్మ మెట్టు కృష్ణ ,%ు=% కృష్ణ, కేకే వెంకటన్న జిల్లా సంఘం నాయకులు, తెలుగు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు కబీర్దాస్ నర్సింలు, జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన లెఫ్ట్ పార్టీ కామారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలోమహాత్మ జ్యోతి బా పూలే 134 వ వర్ధంతి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28:మహాత్మ జ్యోతి బా పూలే 134 వ వర్ధంతిని పురస్కరించుకుని బహుజన లెఫ్ట్ పార్టీ (బి ఎల్ పి) కామారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించరు. ఈ సందర్భంగా బిఎల్పి పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే మహొన్నత సమాజ ఆవిర్భావానికి అహోరాత్రులు శ్రమించిన బహుజన శ్రామిక జన బాంధవుడు ,కోట్లాది బహుజన ప్రజల కొరకు పరితపించిన మేధావి, ఆధునిక భారత సామాజిక విప్లవోద్యమ నిర్మాత బ్రాహ్మణాధిపత్య దోపిడీ వ్యవస్థ సృష్టించిన అసమానతల కుల వర్గ" దోపిడీ వ్యవస్థ పై నిత్యం తిరుగుబాటు చేసిన నాయకుడు. గులాం గిరి అనే పుస్తకాన్ని రచించి అక్షరమే ఆయుధంగా అజ్ఞానపు బానిసత్వ సంకెళ్ళ లపై సమరభేరీ మోగించిన సామ్యవాది సామ్రాట్ అశోక చక్రవర్తి వారసత్వానికి ప్రతిబింబమైన విశ్వజ్ఞాని ఆధునిక గౌతమ బుద్ధుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి వ్యక్తి గురువుగా స్వీకరించరు, పూలే ఆశయ సాధన కై బి ఎల్ పి పార్టీ ఉద్యమిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ పి పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గంగామని, బి ఎల్ ఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకుడు చౌకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ






## -మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28: గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద బాలికలకు ఏంపవరింగ్ గర్ల్ స్టూడెంట్స్ పథకంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్, మరియు వెల్జాన్ సంస్థల సంయుక్త సహకారంతో ఉచిత 5 సైకిల్స్ వివిధ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు, ఇందు ప్రియ మాట్లాడుతూ, రంగాల్లో సమాజ హిత, సంక్షేమ, ఆర్థిక, విద్యా, వైద్య రోటరీ క్లబ్ కామారెడ్డి వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ముఖ్యంగా విద్యారంగంలోని పేద విద్యార్థినిలకు ఉచిత సైకిల్స్ ఇవ్వడం బాలికా సాధికారిత కై కృషి చేయడం సంతోషకరమని, విద్యార్థినులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులై సమాజానికి తమ వంతు సేవ చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, క్లబ్ అధ్యక్షులు, రాజనర్సింహారెడ్డి, ప్రతినిధులు శంకర్, నాగ భూషణం, సత్యం, సుధాకర్ రావు, వెంకటరమణ, బాపురెడ్డి, సంతోష్ కుమార్, తల్లిపాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా

## - గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
## - సంవత్సరం గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న ప్రభుత్వం
## - కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-28 (తెలంగాణ పత్రిక): ఏబీవీపీ పెద్దపల్లి శాఖ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రాసూరి ప్రవీణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని,కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని,మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ అయి ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని అన్నారు. ఒకే సంవత్సరంలో 886 మందివిద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని, అది మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుందని,మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేదని,ఈ ప్రభుత్వం విద్యార్థుల గురించి పట్టించుకోవడం లేదని,మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారని,ఎక్కడ ఏ సంఘటన జరిగినా అధికారులు అస్సలు స్పందించడం లేదంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా అని,ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు, అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయి లేకుండా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, జోనల్ ఇంచార్జ్ దినేష్, నాయకులు ముమ్మడి అరవింద్, శివకుమార్, మణికంఠ, ఉదయ్ కిరణ్, శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



సుల్తానాబాద్, నవంబర్-28 (తెలంగాణ పత్రిక): మండల కేంద్రంలోని జవహర్ నగర్ నాలుగవ వార్డులో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక వార్డుకు చెందిన పెగడ పరుష రాములు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వేస్ట్ మారేడుపల్లి సికింద్రాబాద్ కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో పలువురికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి తమ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. తమ ఆసుపత్రికి చెందిన బస్సు అందుబాటులో ఉంటుందని హైదరాబాద్ కు తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించిన అనంతరం తిరిగి మళ్లీ యధా స్థానానికి చేరుస్తామని, ఆపరేషన్ అనంతరం నాలుగు సార్లు తమ సిబ్బంది ఉచితంగా వచ్చి పేషెంట్ కు అవసరమైన చికిత్స లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, స్థానిక యువత ఎల్లే రాజ్, రవీందర్, నరేందర్, వైద్య సిబ్బంది తోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పలువురు పాల్గొన్నారు.

# గర్రెపల్లి గ్రంథాలయానికి 72 పుస్తకాల పంపిణీ

## - జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్.



సుల్తానాబాద్,నవంబర్-28 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లోని గ్రంథాలయానికి 72 పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గురువారం గ్రంథాలయానికి అందజేశారు. బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గర్రెపల్లి గ్రంథాలయాన్ని సందర్శించగా గర్రెపల్లి కి చెందిన నిరుద్యోగులు, గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు పుస్తకాలు కావాలని చైర్మన్ ను అడగగా వెంటనే స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గ్రంధాలయ శాఖ ద్వారా పుస్తకాలను అందించారు. గ్రంథాలయం లో పేపర్లను, గ్రూప్స్ సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని,యువత పాఠకులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## -అందించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి
## -ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు.



తెలంగాణ పత్రిక నవంబర్ 28 పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన బోయ కే బాలమ్మ వృద్యాపరిత్య చనిపోయిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువనేత డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం చేసి బాలమ్మ గారి మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బి.హరికుమార్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి కురుమయ్య మల్లికార్జున్ శాంతయ్య ఆంజనేయులు విష్ణుకుమార్ కండక్టర్, గొల్ల చెన్నయ్య కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మేడ్చెల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - వీఆర్వో, వీఆర్ఏల అధ్యక్ష, కార్యదర్శులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28: డిసెంబర్ ఒకటవ తేదీన వీఆర్వో, వీఆర్ఏల ఆత్మ గౌరవ ఆందోళన సభను ప్రతి వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా వీఆర్వో, వీఆర్ఏల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆత్మ గౌరవ ఆందోళన సభ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో 1 తేదిన, మెడ్చల్ జిల్లా, షామిరిపేట్ మండలం, తూంకుంట గ్రామంలొ గాల మొగుల్ల వేంకట్రేడ్డి ఫంక్షన్ హాల్ ఉదయం 10 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ సభకు కామారేడ్డి జిల్లాలొగల పూర్వ విఆర్ఓలు, విఆర్ఏ లు అధిక సంఖ్యలొ హజరై విజయవంతం చేయలని వీఆర్వో వీఆర్ఏల ల అధ్యక్ష, కార్యధర్శులు, దుబాషి మాణిక్యం, దేశ్ పాండె, రవి, లింగాపూర్, రాజు, ముదాం, చిరంజివి ఇతర కార్యవర్గసభ్యులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చరు.

# వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-28 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని కిక్కుడు గోవిందమ్మ కు చెందిన వ్యవసాయబావిలో గుర్తుతెలియని అందాద 35- 40 సంవత్సరాల మగ వ్యక్తి శవం కుళ్లిపోయిన స్థితిలో ఉందని సమాచారం అందగా, సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి వెతకగా, అతని ప్యాంట్ జేబులో ఒక ఆధార్ కార్డు లభ్యమైందని, మృత దేహాన్ని ఎవరైనా గుర్తించిన పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరని పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు తెలిపారు. మృతదేహం ఆనవాళ్లు ఎత్తు సుమారు 5.6 ఫీట్లు, వయస్సు 35- 40 సంవత్సరాలు, కాకి కలర్ స్వెటర్, బ్లూ జీన్స్ ధరించి ఉన్నాడని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



చొప్పదండి, తెలంగాణ పత్రిక, నవంబర్ 28 చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2024 రాష్ట్ర స్థాయి పోటీలకు రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థులు బి. రిశ్వంత్ పదవ, డి .హర్షిత్ తొమ్మిదవ, కే .తేజేశ్వర్ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. సెయింట్ జార్జ్ స్కూల్, కొత్తపల్లి లో గురువారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ పోటీలలో ఎంపికై డిసెంబర్ నెలలో 14వ తేది నుండి 16వ తేది వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, మెంటర్ టీచర్ సుధాకర్ రెడ్డి ( లైబ్రేరియన్ ) ను, వారి హౌస్ పేరెంట్స్ ను,క్లాస్ టీచర్స్ ను, అధ్యాపకులను మరియు ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కే సి రావు, ప్రిన్సిపల్ శ్రీ జి శ్రీకాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ కే .శ్రీనివాస్,ప్రమోద్ రాజు జవీపీ అభినందించారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- 17 తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి**
**- కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి**
**- మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–28 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలంలోని నాగారం పి.పి.సి,కన్నాల పి.పి.సి, గుంజపడుగు పి.పి.సి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్, చిల్లపల్లి ఐ.కే.పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కన్నాల గుంజపడుగు గ్రామాలలోని సెంటర్ లను ఈరోజు సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ,వర్షంస్తేఇబ్బందిఅవుతుందికాబట్టివెంటనేపంపాలనిదేశించారు.రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ఉన్న సరుకులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్నం భోజనం కింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ, సిబ్బంది నరేష్, పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు విజయవంతం చేద్దాం

**-శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



తెలంగాణ పత్రిక నవంబర్ 28 వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయశాఖ ఉద్యానవన, పశు సంవర్ధక శాఖ, ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శన ఇస్తారు, సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి జిల్లా ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు, పాల్గొంటున్నారు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నా రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్ నగర్'లో ఈ నెల 30న నిర్వహించే రైతు సదస్సుకు రైతులందరు పాల్గొని విజయవంతం చేయాలి.

# శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారి స్వచ్ఛంద సేవ.

కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 28.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ సాయిబాబా వారి దేవాలయములో కార్యనిర్వహణ అధికారి, అనుమతితో దేవాలయంలో గురువారం సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన అన్నదాన కార్యక్రమంలో శ్రీ లలితా సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు శ్రీమతి అడ్లగట్ల లక్ష్మీ మరియు డైరెక్టర్ శ్రీమతి ఏలేటి విజయ, వారి సేవా బృందంతో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# హైనా' దాడి.. 8 గొర్రెలు మృతి



చిన్నకోడూరు/ సిద్దిపేట, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక): హైనా దాడితో 8 గొర్రెలు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం మాచాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వాగుతారు బాధిత రైతు పాసర్ల కొమురయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజువారిగా గొర్రెలను రాత్రి దొడ్డిలో చేర్చి ఇంటికి వెళ్లి తెల్లవారు జామున దొడ్డి వద్దకు రాగానే గొర్రెలు విగత జీవులై కనిపించాయి. సంఘటన స్థలానికి మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు కుమారస్వామి చేరుకొని బాధిత రైతును పరామర్శించారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి బాధిత రైతులు ఆదుకోవాలని కోరారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందారం విద్యార్థులు ఎంపిక



మేడిపల్లి, భీమారం. నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) బీమారం మండలం గోవిందారం ఉన్నత పాఠశాలకు చెందిన ఆకునూరి అశ్విత, భూపతి అవంతిక, తుమ్మ హర్షవర్ధన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో జావెలిన్ త్రో 600 మీటర్లు , 400మీటర్లు పరుగు పందెం లలో అత్యుత్తమ ప్రదర్శన కనపరచి అశ్విత, అవంతిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్యంరెడ్డి ప్రకటించారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అస్ఫాక్ హుస్సేన్, వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేసారు.

# మండల పరిషత్ ఏర్పాటుకు రుణపడి ఉంటాం

**- కాంగ్రెస్ జిల్లా నేత అశోక్ గౌడ్..**

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 28:ఇనుగుర్తి మండలానికి మండల పరిషత్ తీసుకువచ్చిన ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత బైరు అశోక్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు మండల పరిషత్ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడాన్ని ఎమ్మెల్యే పెద్ద మనసుతో గమనించారన్నారు.ఈ మేరకు సీఎంతో మురళి నాయక్ మాట్లాడి సత్వర ఏర్పాటుకు కృషి చేశారన్నారు.ఇందుకు మండల ప్రజలు రుణపడి ఉంటారన్నారు.ఇతర కార్యాలయాలు ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారన్నారు.

# కళా, సాహితీ రంగాలకు "కిరీటం"..

**- సహజ కవికి సెల్యూట్..**
**- అవమానింపబడ్డవాళ్లకు అందలం..**
**- ఉద్యమ నేపథ్యంలేని శాసనకర్త నిర్ణయాలు శభాష్..**
**-కవులు ప్రజాపక్షం, ధిక్కార స్వరాలు..**





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉంది. తెలంగాణ మట్టి వాసనలు అంటేనే గుర్తుకువచ్చేది "ఉద్యమం" భావుటాలు. ఆ స్ఫూర్తియే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చేలా చేసింది. రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత మాత్రం ఈ ప్రాంత కవులు, కళాకారులు తదితరులు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురి కావడం జరిగింది. ఉద్యమ నాయకులు అని చెప్పుకొనే వారు వీరిని కలవడానికి కానీ, చూడటానికి కూడా ఇష్ట పడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కవులకు, కళాకారులకు పెద్ద పీట వేస్తూ కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు.సహజ కవికి "సెల్యూట్"..తెలంగాణ రాష్ట్రంలో "అందెశ్రీ" ని సహజ కవిగా పిలుచుకుంటారు. నిరక్షరాస్యుడు, దళితుడైనా ఈయన అసలు పేరు "అందె ఎల్లయ్య". గతంలో గొప్పగా చదువుకోకపోయినా పుట్టి పెరిగిన ప్రాంతంపై ఈయనకు ఉన్న ప్రేమ ఉద్యమం వైపు నడిపించింది. ఈయన పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది "జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" గేయం. రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది ఈ గేయం. దీని రచయిత అందెశ్రీ స్వరాష్ట్రంలో తీవ్ర నిరాధరణకు గురయ్యారు. రాష్ట్రం వచ్చాక రాష్ట్ర గేయంగా ప్రకటిస్తాం అన్న ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర గేయంగా ప్రకటించడం మాట దేవుడు ఎరుగు, కవులు, సాహితీ వేత్తలను కలవడానికి కూడా ఇష్ట పడకపోవడం తెలంగాణ సమాజాన్నే ఆశ్చర్యపరిచింది. మూడోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక "అందెశ్రీ" కి సముచిత స్థానం కల్పించి గౌరవించింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాలకు సంగీతం అందించినటువంటి ఎంఎం కీరవాణి దర్శకత్వంలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో రూపుదిద్దుకోవడమే కాక, తెలంగాణ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని ఆ రోజు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రివర్గం ప్రకటించడంతో గత ప్రభుత్వ హయాంలో అణచివేతకు గురికాబడ్డ కవులు, కళాకారులకు రక్షణగా నిలిచే ఈ నిర్ణయం "సాహితీ సారస్వత "ప్రియులను ఎంతగానో ఆనందింపచేసిన సందర్భం.స్వరాష్ట్రంలోఅవమానింపబడ్డవాళ్లకు అందలం..మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడానికి కారణం మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత చారి. ఆనాడు ఉన్న తెలంగాణ ప్రాంత పరిస్థితి, ఉద్యోగ నియామకాలలో పరాయి పాలకులు చూపిస్తున్న వివక్షను గ్రహించి తన తల్లికి ఈ ప్రాంత బిడ్డల జీవితాలు మారాలంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే అమృత సంజీవని అని చెప్పి హైద్రాబాద్ నడిబొడ్డున రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చేతిలో తన సుసైడ్ నోట్ పెట్టి ప్రాణ త్యాగం చేసుకొని విద్యార్థులను ఉద్యమం వైపు తిప్పిన శ్రీకాంత్ చారి కుటుంబం కూడా స్వరాష్ట్రములో నిర్లక్ష్యం కాబడ్డదన్నది జగమెరిగిన సత్యం. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు, అన్యాయానికి గురికాబడి, పరాయి పాలనలో అభివృద్ధికి నోచుకోని తెలంగాణ ప్రాంతం ఎంతో మంది అమరుల బలిదానాల తర్వాత, సకల సబ్బండ వర్గాల పోరాటాల తర్వాత తెలంగాణ తల్లి దాస్యశృంకలాలు తెంచుకొని స్వరాష్ట్రంగా ఏర్పడింది. అందరు అనుకున్నట్టు రాష్ట్రం కోసం పోరాటం చేసిన వర్గాలకు కాని, ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండవల్సిన ఆనాటి ప్రభుత్వం అసలు వారిని దగ్గరకు కూడా రానియ్యలేదు. ఒకానొక సందర్భంలో అమరులను గుర్తించడం కోసం ప్రభుత్వ కమిటీలు వేయడం అంటే ఒక తల్లి తన కడుపులో పుట్టిన పిల్లలు చనిపోతే తల్లి వారిని గుర్తించడం కోసం కమిటీ వేసుకుందాం అన్న చందంగా ఉందనే ప్రశ్న ఉద్యమకారులను, మేధావి వర్గాలను ముక్కున వేలేసుకునేలా చేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ఉద్యమకారులను పక్కన పెట్టి ఉద్యమ ద్రోహులకు అందలం ఎక్కించింది కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో "గద్దర్" లాంటి ప్రజాయుద్ధ నౌక ప్రభుత్వ అధినేత కేసీఆర్ ను కలవడం కోసం గేటు వద్ద పడిగాపులు కాయడం, ప్రభుత్వ అధినేత ఆయనను కలవకపోవడం అందరి మనసులను కలచివేసిన సంఘటన. జానపదం అంటే జనపదం అని, "మాభూములు మాకేనని" మలి దశ ఉద్యమాన్ని తట్టి లేపిన ప్రజాకవి, ప్రజా యుద్ధనౌక "గద్దర్" అలియాస్ గుమ్మడి విఠల్ రావు. గద్దర్ "అంటేనే విప్లవం". తన పాటలతో ఎంతోమందిని ఉద్యమం వైపు తిప్పిన వ్యక్తి గద్దర్. ఏనాడూ పదవుల కోసం కానీ, పైసల కోసం పాకులాడని వ్యక్తి గద్దర్. బ్యాలెట్ ద్వారా కాదు బుల్లెట్ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించు కోవచ్చునని పరాయి పాలకుల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి గద్దర్. గత ప్రభుత్వం గద్దర్ ను అవమానించినంత పనిచేసినా, ప్రస్తుత ప్రభుత్వం అయన కూతురికి సాంస్కృతిక శాఖను అప్పగించి, ఆశాఖను ఆమె చేతిలో పెట్టి, దానికి ఆమెను సారధిని చేస్తూ తీసుకున్న నిర్ణయం ఇది "గద్దర్" కు కాదు కళా ప్రపంచానికే ఇచ్చిన గొప్ప గౌరవంగా అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరిచే నిర్ణయమని తెలంగాణ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్న సందర్భం.ఉద్యమ నేపథ్యంలేని శాసనకర్త నిర్ణయాలు "శభాష్"..తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి చెప్పుకోదగిన సంబంధం లేదు. ఒకరకంగా చెప్పాలంటే ఈయన ఉద్యమ నేపథ్యంలేని నాయకుడే అయినప్పటికీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు అనుగుణంగా కవులకు, కళాకారులకు పెద్ద పేట వేస్తూ, వారి గౌరవాన్ని పెంచే రకంగా ఈ ప్రభుత్వం తీస్కుంటున్న నిర్ణయాలు అందరిని సంతృప్తి పరుస్తూనే ఒకింత షాక్ కి గురిచేస్తున్నాయి. రేవంత్ రెడ్డిని ఉద్యమ ద్రోహి అని తీవ్రంగా ప్రచారం చేసి, పదునైన విమర్శలు చేసిన ప్రతిపక్ష పార్టీలు చేసిన విమర్శలను అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే అదిగమించి తిప్పికొడుతూ సాహితీ రంగాన్ని రక్షించుకునే నిర్ణయం తీస్కొని ఆ వర్గానికి ఒక రక్షకుడిగా నిలిచారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సేవ చేయడానికి గొప్ప మనసు ఉండాలే కానీ ఉద్యమ నేపథ్యం కాదు అని ఆయన చెప్పకనే చెబుతున్నట్టు ఉన్నారు. ఉద్యమ నేపథ్యం ఉన్నవాళ్లు చెయ్యలేని పనులు ఈయన చేస్తూ అందరి విమర్శలకు చెక్ పెట్టే దిశగా పావులు కదుపుతున్నారు. సరే ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా వారు తీసుకునే కొన్ని మంచి నిర్ణయాలను స్వాగతించాలని రాజకీయ విశ్లేషకులు, మేధావులు విశ్లేషిస్తున్నారు.కవి గళాలు, ధిక్కార స్వరాలు..కవులు ఎప్పుడైనా ప్రజాపక్షమే. కవులు శ్రామిక, కార్మిక వర్గాల గొంతుకగా ముందుకు సాగుతుంటారు. సమాజంలో కొన్ని వర్గాలు అణిచివేతకు, దోపిడీకి గురవుతున్నప్పుడు కవులు ప్రజల అభిప్రాయాన్ని తమ కవిత్వం ద్వారా, పాటల ద్వారా, తమ బాణీల ద్వారా ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నిస్తూ గొంతులేని వారికి తమ గొంతును అందిస్తారు. దాశరథి, కాళోజి వారసత్వాలను పునికి పుచ్చుకున్న ఈ ప్రాంతంలో ఎప్పుడు ఉద్యమాలే ఉంటాయి. ప్రజాస్వామ్య భారతంలో ప్రశ్నించే దానిలో కవుల పాత్ర కీలకం. కవులు సమాజంలో ప్రభుత్వాన్ని మంచి పనులు చేసినప్పుడు వినమ్రంగా స్వాగతిస్తాయి. ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు తీవ్ర స్వరంతో కాకున్నా తమ కలానికి పదును పెట్టి ప్రభుత్వాన్ని నిద్ర లేపుతారు. కాబట్టి ప్రభుత్వం మంచి చేసినప్పుడు ఎలాగైతే కవులు స్వాగితించిన తీరును ఎలాగైతే స్వీకరిస్తుందో, తప్పులను ఎత్తిచూపినప్పుడు అదే విధంగా స్వీకరించాలి, గౌరవించాలి. కవులపై నిర్భందాలు పెట్టి అణిచి వేయాలని చూస్తే ఉద్యమాలు పుట్టి అశాంతి నెలకొలిపే తప్పులను చేయరాదు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు అందరిని హర్షింపచేసే విధంగా ఉన్నప్పటికీ భవిష్యత్ కాలంలో కవులు, కళాకారుల విషయంలో ఎలా వ్యవహారం చేస్తుందో చూడాలి మరి.

# రోడ్డు ప్రమాద బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

**-సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాత మురికి వంశీకృష్ణ..**
**-ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28:రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితురాలు సంతోషిని (38) హైదరాబాదులోని కిమ్స్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రక్తదాత మురికి వంశీకృష్ణ తొమ్మిదవ సారి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని సకాలంలో రక్తాన్ని అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలని అన్నారు. గతంలో కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటిన రక్తదాత వంశీకృష్ణకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.రక్తదాతలు వంశీకృష్ణ ను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

# ప్రతిరోజూ గంటన్నర పాటు గణితాన్ని సాధన చేయాలి

**-వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి**
**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

పాలకుర్తి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక )గురువారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించి, మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయా... మెనూ కి సరిపడా గుడ్లు ఉన్నాయా లెవా అని నిర్వాహకులను అడిగినారు.ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయని, ఉల్లిగడ్డలు పాడవకుండా గాలికి ఆరబెట్టినట్లు నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో మమేకమై ముచ్చటించారు. మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? ఉదయం అల్పాహారం ఎన్ని గంటలకు పెడుతున్నారు? అని అడిగారు.ఈ నేపథ్యంలో వారు స్పందిస్తూ.. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని, ఉదయం అల్పాహారం 8:30 గంటలకు పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.

## వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దు



### - ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్

సిద్దిపేట, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక): ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేయకూడదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 19న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన మాదిగల మహాగర్జన కార్యక్రమం కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయాస్త పథకం వెంటనే అమలు చేయాలని కోరారు. డప్పు చెప్పు వృత్తిదారులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం జనవరి 19న హైదరాబాద్లో నిర్వహించే తలపెట్టిన మాదిగల మహాగర్జనకు సిద్దిపేట నుండి భారీగా తరలి వెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా స్కూటర్ ర్యాలీ చేపట్టి మాదిగల అందరిని సంసిద్ధం చేస్తున్నామన్నారు. జనవరి 19న మాదిగల మహాగర్జనకు సిద్దిపేట జిల్లా నుండి భారీగా మాదిగలందరూ తరలి వెళ్తున్నామన్నారు. మాదిగల అందరూ ఏకమై ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా మహాగర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28: కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీలు వెంటది వెంట నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తో కలిసి ధాన్యం కొనుగోళ్లు, ట్యాబ్ ఎంట్రీలు, రైతులకు చెల్లింపు అంశాలపై కలెక్టర్ పౌరసరఫరాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం ను పరిశీలించి కొనుగోళ్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం కాంటా చేసి సంబంధిత రైస్ మిల్లలకు తరలించాలని, అదేవిధంగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల బ్యాంక్ ఖాతాలు, తదితర వివరాలను ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆన్లైన్ లో ట్యాబ్ ఎంట్రీలు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు జరుగుతాయని వివరించారు. ట్యూబ్ ఎంట్రీ వివరాలు నమోదు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీల పరిశీలనకు ఆయా మండల తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ కు అభినందనలు తెలిపిన బిఆర్యస్ పార్టీ నాయకులు



చంద్రుగొండ మండలం నవంబర్ 28 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన శివరామకృష్ణను మండల బిఆర్ఎస్ పార్టీ కమిటీ తరపున శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనకొండ్ల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి స%శీ%గొండి రాఘవులు,గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకట్ నారాయణ, సీనియర్ నాయకులు మేడ మోహన్రావు, చీదెళ్ల పవన్ కుమార్, మల్లెల వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, ఉగ్గం శ్రీను, కేలోత్ శ్రీను,తదితరులు ఉన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి...



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29(తెలంగాణ పత్రిక)తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం మరియు ఆల్ ఇండియా ఓబిసి జాక్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి హనుమకొండ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విసీకే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ జేఏసీ చైర్మన్, సాయిని నరేందర్, జాక్ వైస్ ప్రెసిడెంట్ పటేల్ వనజ పూలే యోజన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, పబ్లిక్ గార్డెన్ మాజీ ప్రెసిడెంట్ జగన్ గౌడ్, అడ్వకేట్ సుందర్ రామ్, మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డాక్టర్ జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ ఆధునిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన అన్ని రంగాల్లో తన ప్రతిభను చూపెడుతూ భోజన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి గా నిలిచారని విద్యతోనే సమూల మార్పు చెందుతుందని మహిళలకు మరియు ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్యను నేర్పించి ఎన్నో పాఠశాల నెలకొల్పి సత్యశోధకు సమాద్ ద్వారా విప్లవాత్మమైన మార్పును తీసుకొచ్చారని ఆయన ప్రేరణతో చత్రపతి సాహు మహారాజ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్లు విద్యను ప్రోత్సహించి రిజర్వేషన్లను అమలుపరిచి ఎన్నో మహోన్నత కార్యక్రమాలకు ఆది గా నిలిచారని వారి స్ఫూర్తితో బహుజన వర్గాల ముందుకు పోయి పోరాటంతో హక్కులు సాధించుకోవాలని చెప్పడం జరిగింది. రైతు సంఘాలు కూలి సంఘాలు మొదలైన సంఘాల ఏర్పాటు చేస్తూ వాళ్ళ హక్కుల కోసం సమ్మేళనం చేపిస్తూ వారి హక్కులను సాధించిపెట్టిన మహోన్నత వ్యక్తి జ్యోతిబాపూలే గారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురువుగా నిలిచినటువంటి పూలే వారు ఈ దేశ ప్రజలకు అండగా నిలిచి విద్య అనే హక్కును మనకు కల్పించారని అన్నారు.అడ్వకేట్ సాయిని నరేందర్ గారు మాట్లాడుతూ బిసిలు తమకు అన్యాయం జరుగుతున్న విషయాలను పసిగట్టి మన వేళ్ళతో మన కంట్లో పొడుచుకునే విధంగా ప్రధాని మోడీ బిజెపి మనకు అన్యాయం చేస్తుందని ఈ దేశం జనగణన చేపట్టే వాటిలో కులగణన కూడా చేర్చాలని బీసీల డిమాండ్ ను పక్కదోవ పట్టిస్తూ, మనకు అన్యాయం చేస్తున్నారని ఇప్పటికైనా బీసీ ప్రజలు మేల్కొని మన హక్కుల కోసం పోరాటం చేయాలని ఆనాడు జ్యోతిరావు పూలే గారి చేసినటువంటి త్యాగాలను గుర్తు చేస్తూ వారి పోరాట స్ఫూర్తితో మనం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో ఇంకా పేదరికం ప్రజలను పీడిస్తూనే ఉందని పాలకులు మారిన ప్రజల జీవితాల్లో మార్పు రావడంలేదని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాహు మహారాజ్ శివాజీ మహారాజ్ లాంటి ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేసి 95శాతం ఉన్నటువంటి బిసి,ఎస్సీ, ఎస్టీల హక్కులను దుర్మార్గంగా కాలరాస్తున్నారని రేపాటి సమాజంలో మనకు చదువు కూడా దూరం చేసే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని అది గ్రహించి ఉద్యోగాల్లో విద్యలో మరియు రాజకీయంగా జరుగుతున్న అన్యాయం ఎదిరించాలంటే జనగణలో కులగణన జరగాలని, మన జనాభా ప్రకారం రావాల్సినటువంటి రిజర్వేషన్లను వాటాను కల్పిస్తే మనం రాజకీయంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగాలలో ముందుకు పోయే అవకాశం ఉంటుందని తద్వారా సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వారు అన్నారు, సత్యశోధకు సమాజ్ ఏర్పాటు చేసి సత్యాన్వేషణ జరగాలని శివాజీ మహారాజ్ గారి చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలందరిలో చైతన్యం నింపి కులాలుగా మనని విభజించి దూరం చేశారని మనమంతా రక్తసంబంధీకులమని మన హక్కుల కోసం మనం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు, పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్నను ప్రకటించి వారు చేసిన సేవలను గుర్తించాలని అన్నారు. జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ మాట్లాడుతూ మహిళల యొక్క హక్కులను కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని దేశంలో రోజురోజుకు మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను నిరోధించాల్సిన బాధ్యత వారిపై ఉందని, చట్టసభల్లో మహిళలను ప్రాతినిధ్యం పెరగాలంటే వారికి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని మహిళలు తమ హక్కుల కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని మహిళా బిల్లు ద్వారా రిజర్వేషన్లలో మహిళలకు అవకాశం కల్పించిన బీసీ మహిళలకు కూడా ప్రత్యేక రిజర్వేషన్లను కల్పించకపోతే బీసీ మహిళలు నష్టపోయే అవకాశం ఉందని వెంటనే మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళల వాటాను కూడా కేంద్ర ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు, మహాత్మ జ్యోతిరావు పూలే మరియు వారి సతీమణి సావిత్రిబాయి పూలే వారిద్దరూ ఈ దేశ మూలవాసుల కోసం మరియు అన్ని కులాల మహిళల కోసం తమ బాధ్యతగా వారికి విద్యతోపాటు అన్ని సదుపాయాల అందించే విధంగా వారు కృషిచేసి నూతన సమాజ నిర్మాణం కోసం పునాదులు వేశానని సందర్భంగా తెలియజేశారు.తెలంగాణ జిల్లాల పూల యోజన సంఘం ఆధ్వర్యంలో ములుగు రోడ్ లోని పూలే విగ్రహానికి, కాకతీయ యూనివర్సిటీలోని పూలే దంపతుల విగ్రహానికి, న్యూ లయోలా హై స్కూల్ లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, న్యూ లయోలా హై స్కూల్ పేరెంట్ పోలీస్ డిపార్ట్మెంట్లో సేవనందిస్తున్న శోభన్ గారు తమ ఊరిలోని పేద విద్యార్థులకు తెలిసిన వారికి ఆశయాన్ని వారికి ప్రత్యేకంగా పోలీస్ ట్రైనింగ్ చేస్తూ పోలీస్ ఉద్యోగాల కోసం సహాయ సహకారాలు అందిస్తూ కొన్ని సంవత్సరాలుగా ఎంతోమందిని పోలీస్ ఉద్యోగాల అవకాశం కల్పించేందుకు ప్రో త్సహించిన వారికి సన్మానం చేయడం జరిగింది న్యూ లయోలా స్కూల్ యాజమాన్యం మరియు స్టాప్.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడ్వకేట్ మహేందర్, తాటికొండ సద్గుణ, అరుణ్ అక్క, నలుబాల రవికుమార్, కర్రె చంద్రశేఖర్, కొండి కృష్ణ గౌడ్, అనిశెట్టి సాయి తేజ, నలుబోల సంజయ్ కుమార్, బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ పూలే స్ఫూర్తితో ఉద్యమిద్దాం...

### - కలిసికట్టుగా రాజ్యాధికారం సాధించుకుందాం..
### - బిసి-సమితి రాష్ట్ర నేత రాజేందర్ గౌడ్..
### - కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలి..
### - జిల్లా అధ్యక్షులు వీరేందర్
### - మండల అధ్యక్షులుగా ఉప్పలయ్య..

( తెలంగాణ పత్రిక ) నెల్లికుదురు నవంబర్ 28 మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో బీసీ కుల సంఘాలన్నీ కలిసికట్టుగా రాజ్యాధికారం సాధించుకుందామని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక గెస్ట్ హౌస్ లో వరిపల్లి ఉప్పలయ్య అధ్యక్షతన బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బిసి కులాల నాయకులు ప్రతినిధులవిస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. దీనికి రాజేందర్ తో పాటు జిల్లా అధ్యక్షులు గంజి వీరేందర్ గౌడ్ తదితర నాయకులు హాజరయ్యారు. పూలే వర్ధంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఇ డబ్ల్యూ ఎస్, రాజకీయ రిజర్వేషన్లు జీవో 29 లపై చర్చించారు.రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీల కు ఇంతవరకు మంత్రిత్వ శాఖ,చీఫ్ జస్టిస్ సైతం లేరన్నారు.కేవలం ఉత్పత్తి కారకులుగా చూస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు వీరేందర్ మాట్లాడుతూ..బీసీలను ఓటేసే యంత్రాలుగా కాకుండా అధికార శక్తిగా ఎదగాలన్నారు. బీసీలు ఎక్కడ ఉన్న గెలిపించుకోవాలని కోరారు. పలువురు బీసీ నాయకులు మాట్లాడారు. అనంతరం బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులుగా నెల్లికుదురుకు చెందిన వరిపల్లి ఉప్పలయ్యను నియమిస్తూ పత్రాన్ని అందజేశార. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొడుపుకంటి శ్రీధర్, రామనబోయిన వీరన్న, దండెం వెంకన్న,



లింగేష్,పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,గోగుల మల్లయ్య యాదవ్, మంచాల వెంకన్న వేముల సంపత్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ కొప్పు శ్రీను వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

### -డి.ఎం.అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-28 (తెలంగాణ పత్రిక): గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్బంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 28 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 31 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమానా విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలోని 18 స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి 67 ఫారం ఎఫ్ లను ఆడిట్ చేశామని అన్నారు.జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.సమావేశంలో పాల్గొన్న ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ కమ్యూనిటీలో అధికంగా అబార్షన్లు జరుగుతున్నాయో స్టడీ చేసి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో 2 నూతన స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను, 3



స్కానింగ్ కేంద్రాల రెన్యూవల్ కు సిఫారస్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీరాములు, డెమో వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల సర్వే డేటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా వేగవంతం చేయాలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28:సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే డేటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా వేగవంతంగా నిర్వహించే విధంగా మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే వివరాలను ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆన్లైన్ నమోదును వేగవంతం చేసేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రోత్సహించాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ డేటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్ లను ఎక్కువగా నియమించుకోవాలని తెలిపారు. సర్వే లో సేకరించిన సమాచారం ఫారాలను భద్రపరచాలనీ తెలిపారు. మండల స్థాయిలోని డేటా ఎంట్రీ కూడా వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, కామారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్



కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నేడు దీక్షా దివాస్

పాలకుర్తి : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ... జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో రేపు ఉదయం 10 గంటలకు దీక్షాదివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగును. కావున పాలకుర్తి మండల లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకురాలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున పాలకుర్తి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు రేపు ఉదయం 9 గంటలకు అందరూ కలిసి ర్యాలీ గా జనగాం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కు వెళ్లి జరుగు దీక్ష దివస్ కార్యక్రమాన్ని



విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఆర్మూర్ లో విషాదం... డ్రైనేజీలో పడి నాలుగేళ్ల చిన్నారి మృతి...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) ప్రతినిది నవంబర్ 28 ఆర్మూర్ పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. ఆడుకుంటూ వెళ్లి డ్రైనేజీలో పడి చిన్నారి మృతి చెందిన ఘటన ఆర్మూర్ లో గురువారం జరిగింది. ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ లో ఉదయం మట్ట ధనస్వి (4) చిన్నారి ఆడుకుంటూ ఇంటి ఎదుట ఉన్న డ్రైనేజీలో పడిపోయింది. చిన్నారి తల్లిదండ్రులు రెండు గంటలపాటు కాలనీ అంతా వెతికిన దొరకలేదు. చిన్నారికి డ్రైనేజీలో చిన్నారి మృతి దేహాన్ని చూసి బోరున విలపించారు.



# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్ - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 28): మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారధి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

# రామాలయం పునర్నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట,నవంబర్ 28(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల కేంద్రంలో మల్లన్న సాగర్ ముంపుకు గురైన రామాలయం పునర్నిర్మాణం కోసం గురువారం స్థలాన్ని పరిశీలించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భూస మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, తొగుట మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, గంట రేణుక రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, కొంగరి నర్సింలు, శ్రీనాకర్ రెడ్డి నిరంజన్ రెడ్డి, ఉప్పలయ్య, లచ్చుగారి శ్రీనివాస్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సింహారెడ్డి, బాలమల్లు, బ్రహ్మచారి, రిటైర్డ్ టీచర్ నరసింహారెడ్డి, కోపరేటివ్ వైస్



చైర్మన్ కుర్మ యాదగిరి,మాజీ ఎంపీటీసీ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పెద్దలను కలుస్తాం.. సమస్యలు పరిష్కరించుకుంటాం

ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీల మీడియా సమావేశంలో రామ సహాయం రఘురాం రెడ్డి రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం.. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని.. ప్రజలకు మేలు జరగడమే తమ అంతిమ లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో.. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య.. తదితరులతో కలిసి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని.. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలిసి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని.. ఆ తర్వాత రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధినే ప్రధాన లక్ష్యమని ప్రకటించారు.



# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం, ఆటో వర్కర్స్ యూనియన్ వనసమారాధనలో దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 28): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సిహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాగే కార్మికులకు కూడా తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి, మరో ఇద్దరు జిల్లా మంత్రుల చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పక్షాన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణ రెడ్డి, ఆటో యూనియన్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాష, జిల్లా కార్యదర్శి దేవా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఒకరి అరెస్ట్...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 28 ఆర్మూర్ మండల మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి తరలిస్తున్న మహమ్మద్ వహీద్‌ను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి కేజీ ఎండు గంజాయి, వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. వాహనాల తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది చంద్రమౌళి, సందీప్, శ్రీనివాస్, సాగర్, నరేశ్, దేవిదాస్, సాయిబాబా, మోహన్, ధర్మేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ నవంబర్ 28 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పాల్గొన్న సిహెచ్ నాగేందర్, రుక్మిణి దంపతులు మొదలగువారు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగులకు ఒత్తిడి నుండి ఉపశమనం కోసమే వన భోజనాలు

**- జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత**
**- జగిత్యాల డిపోలో ఉల్లాసంగా ఉద్యోగుల ఆట,పాటలు**

జగిత్యాల,నవంబర్ 28(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్, ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి.సునీత అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునిత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసీ కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట, పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిజ జీవిత%శీ%లో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులతో వనబోజనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించుకొవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డీఎం పేర్కొన్నారు. కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో రోజంతా



ఉల్లాసంగా గడిపారని ఆన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు డిఎం జి. సునీత స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీమతి జి. సునీత తో పాటు ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్,ఆఫీస్ సూపర్డెంట్ జగదీశ్వరి,మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఆర్టీ ఏ సభ్యులు మాదాడి సుధాకర రావు,పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు,కండక్టర్లు,డ్రైవర్లు,మెకానికల్, సెక్యూరిటీ,సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలి

**- ఇరుగు పిచ్చయ్య**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 28బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మరియు హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీ ఒంటెద్దు నర్సింహ రెడ్డిల పిలుపు మేరకు బుధవారం మఠంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతు.. నేడు శుక్రవారం నాడు ఉదయం 10.00 గంటల నుంచి 1.00 వరకు జిల్లా కేంద్రమైన సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, మట్టంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, మండల నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు. పార్టీ అభిమానులు అందరు తప్పక పాల్గొనాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి మాజీ సర్పంచ్,



సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు కొండేటి సుధాకర్ రెడ్డి, బేత వెంకటరెడ్డి, మఠంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ నాగు నాయక్, హుజూర్నగర్ సోషల్ మీడియా ప్రతినిధి బేత శివారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు ఆరల నాగరాజులి మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూతురు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పండ్లు, పంపిణీ

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 28,( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన గంధసిరి యాకంబ్రం లావణ్య ల కూతురు పుట్టినరోజు సందర్భంగా అర్పణపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో 90 మంది విద్యార్థులకు పౌష్టిక ఆహారమైన పండ్లు అందజేయడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అని చెప్పారు. చదువు మన తలరాతను మారుస్తుంది ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఎదగాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రభుత్వ పాఠశాల స్కూల్ పిల్లలు ఉద్దేశించి సందేశానిచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం రమదేవి ఉపాధ్యా బృంద%శీ% నరసింహ రాజు శ్రీనివాస్ ప్రణయ్ సురేష్ విజేయ్ కుమార్ లింగాల రాజన్న బబ్బురు సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# అతనికి జాబ్ లేకపోయినా పెళ్లి చేసుకుంటా..



అర్థమయ్యిందా అరుణ్ కుమార్ వెబ్ సిరీస్‌తో అందరికీ బాగా దగ్గ రయిందిఅనన్యశర్మ.ఈసిరీస్‌లో ఆమెనటనకు ఫుల్‌మార్క్‌పడ్డాయి. అలాంటి అనన్య శర్మ ఒక ఇంటర్వ్యూలో చాలా విషయాలు చెప్పు కొచ్చింది. తనకు సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్‌గా ఉండడం అస్సలు ఇష్టం లేదు అని చెప్పింది. ఎక్కువగా ప్రైవేట్ లైఫ్ గడపడం ఇష్టం అని అంది. తాను పెద్ద ఫోన్ పర్సన్ కాదు అని ఎక్కువగా ఎవరికీ రిప్లై ఇవ్వనని అందుకే తనను అం తా ఆటిట్యూడ్ పర్సన్ అని అందరూ అనుకుంటూ ఉంటారట. అలాగే మొదట్లో తాను ఇండస్ట్రీలోకి రావడాన్ని ఎవరూ ఇష్టపడలే దనిచెప్పింది. ఐతే తన పెళ్లి విషయం వచ్చేసరికి మంచి మనసున్న, నిజాయితీ ఉన్న అబ్బాయి వస్తే చేసుకుంటాను అని ఒక వేళా అతనికి జాబ్ లేకపోయినా కూడా పెళ్లి చేసుకుంటాను అని చెప్పి ంది. జీవితంలో ప్రేమ ఉండాలి తర్వాత ఆటోమేటిక్ గా డబ్బులు సంపాదించుకోవచ్చు అని చెప్పింది అనన్య. ఇంజనీరింగ్ చేసిన అనన్య ఒక వేళా మూవీ అవకాశాలు లేనప్పుడు అప్లికేషన్ పెట్టుకుని జాబ్ చేసుకోవడానికైనా వెళ్ళిపోతా అని చెప్పింది. '30వెడ్స్ 21' వెబ్‌సిరీస్‌లో హీరోయిన్ గా నటించిన అనన్య మ ంచి మంచి మూవీ ఛాన్సెస్ నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎం చు కుంటూ వెళ్తోంది. బాయిస్ ఫార్ములా అనే యూట్యూబ్ చానెల్ ద్వారా ప్రేక్ష కులకు పరిచయమయ్యింది. "బ్రదర్ అండ్ సిస్టర్ టేల్స్" అనే షార్ట్ ఫిల్మ్‌తో తన కెరీర్ ని స్టార్ట్ చేసింది.

# ఆ ట్యాగ్స్ ఎందుకు ? : సమంత



విడాకులు తీసుకున్న తరువాత అమ్మాయిలకు ఈసమాజం కొన్ని ట్యాగ్‌లను ఎందుకు తగిలిస్తుందో అర్థం కావడం లేదని సినీ హీరోయిన్ సమంత అన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. తన జీవితంలో ఎదుర్కొన్న కష్టమైన దశ గురించి ముఖ్యంగా విడాకులు తీసుకున్న సమయంలో ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి మాట్లాడారు. మహిళలు ఎదుర్కొనే సామాజిక సవాళ్ల గురించి ప్రస్తావించారు. ఇద్దరి మధ్య బంధం విచ్ఛిన్నమైతే అమ్మాయిలనే నిందిస్తారని, దురదృష్టవశాత్తూ మనం అలాంటి సమాజంలో బతుకుతున్నామని అసహనం వ్యక్తం చేశారు. తనపై కూడా ఎన్నో అవాస్తవాలు ప్రచారం చేశారన్నారు. " డివోర్స్ తీసుకున్న తర్వాత అమ్మాయిలకు ఈ సమాజం కొన్ని ట్యాగ్స్ తగిలిస్తుంది. 'సెకండ్ హ్యాండ్, ఆమె జీవితం వృథా, యూజ్డ్' ఇలాంటి ట్యాగ్స్ ఎందుకు తగిలిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఆ అమ్మాయిని, తన కుటుంబాన్ని ఇవి ఎంతో బాధిస్తాయి. కష్టాల్లో ఉన్న ఆ అమ్మాయిని ఇవి మరింత నిరాశపరుస్తాయి. నా గురించి ఎన్నో అవాస్తవాలు ప్రచారం చేశారు. అవి అబద్ధాలు కాబట్టి వాటి గురించి మాట్లాడాలని అనుకోలేదు. కష్ట సమయంలో నా స్నేహితులు, కుటుంబసభ్యులు ఎంతోమంది నాకు మద్దతుగా నిలిచారు " అంటూ వారికి ధన్యవాదాలు చెప్పారు సమంత.

# కోస్టార్స్‌తో డేటింగ్‌పై కాజల్ ఓపెన్ కామెంట్స్..!



కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత బిజీగానే ఉంది పెళ్లి, బిడ్డకు తల్లయ్యిన కాజల్‌అగర్వాల్,తన కెరీర్‌ను కొనసాగిస్తూ భారీ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఆమెతో కలిసి చిరంజీవి,పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్,ప్రభాస్,అల్లు అర్జున్,రామ్‌చరణ్ వంటి స్టార్ హీరోలు నటించిన సినిమాలు బాక్స్ ఆఫీస్ వద్ద పెద్ద విజయాలను సాధించాయి. కాజల్ అగర్వాల్ డేటింగ్ పట్ల క్లారిటీ కాజల్ తన కెరీర్‌లో ఎప్పుడూ హీరోలతో డేటింగ్ చేయలేదు. ఆమె తన కోస్టార్స్‌తో బంధాలు పెట్టుకో వడాన్ని ఎప్పుడూ పాస్షనేట్‌గా తీసుకోలేదు. కాజల్ ఒక ఇంటర్వ్యూలో "నేను కేవలం సినిమాల్లో మాత్రమే వర్క్ చేసాను. బయట నేను నా ప్రొఫె షనల్ లైఫ్‌కు మాత్రమే ప్రాధాన్యం ఇస్తాను" అని తెలిపింది. గౌతమ్ కిచ్లుతో పెళ్లి చేసిన కాజల్ గతేడాది గౌతమ్ కిచ్లును వివాహం చేసుకున్న కాజల్,పెళ్లి తర్వాత కూడా వరుస సినిమాలతో తన స్థానాన్ని నిలబెడుతుంది. కాజల్ అగర్వాల్‌కు 2 కోట్ల పారితోషికం తన సినిమా కెరీర్‌లోకాజల్ అగర్వాల్ పట్ల భారీ డిమాండ్ ఉంది. ఆమెను సినిమాల కు తీసుకోవడానికి నిర్మాతలు 2 కోట్ల వరకు పారితోషికం చెల్లిస్తారు. కాజల్ సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ కాజల్ సోషల్ మీడియా పై చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఆమెకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది, దీనివల్ల ఆమెకు మరింత పాపులారిటీ దక్కుతోంది.

శ్రీ లక్ష్మీ కళ్యాణం సినిమాతో కెరీర్ ప్రారంభం కాజల్ అగర్వాల్ తన కెరీర్‌ను "శ్రీలక్ష్మీకళ్యాణం" సినిమాతో ప్రారంభించింది,ఆతర్వాత ఆమెకి వరుస విజయాలు దక్కాయి. సినిమా ఇండస్ట్రీలోకాజల్‌కు ఉన్న ప్రత్యే కత తెలుగు సినీ పరిశ్రమలో కాజల్ అగర్వాల్ ప్రత్యేక స్థానం కలిగిన హీరోయిన్గా కొనసాగుతుంది, తన సరళమైన, సరస్వతీభ వనమైనఅభిన యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

కాజల్ సినిమాలుఇంకా కొనసాగిస్తున్నది పెళ్లితర్వాత, పిల్లలు అయిన ప్పటికీ కాజల్ సినిమా అవకాశాలు కొనసాగిస్తూ తన కెరీర్‌ను మరింత మెరుగుపరు స్తోంది. భారీసినిమాలతో మళ్ళీ మెరుస్తున్న కాజల్ ఆమె ఇటీవల నటించిన "లక్ష్మీనరసింహ" వంటి సినిమాలు పాజిటివ్ రెస్పా న్సను పొందాయి,ఆమె నటనకు ప్రేక్షకులు మెచ్చుకున్నారు. సినిమా పరిశ్రమలో కాజల్‌కు ఉన్నసత్తా కెరీర్ ప్రారంభమైనప్పటి నుండి నేడు కాజల్‌అగర్వాల్, తెలుగు సినీ పరిశ్రమలో తన నటన, బ్యూటీ, ప్రొఫె షనలిజం ద్వారా ఉన్న ప్రాభవాన్ని కొనసాగిస్తోంది.

# బేజా ఫ్రై తింటే ఎన్ని ప్రయోజనాలు తెలుసా?

మేక బ్రెయిన్ కర్రీ తింటే అసలు వదిలిపెట్టరు. ఈ కర్రీ చాలా టేస్టీగా కూడా ఉంటుంది. మేకప్ బ్రెయిన్ తినటం ఆరోగ్యానికి కూడా మంచిది. బేజా ఫ్రై అంటే అందరికీ తెలిసింది.మేక లేదా గొర్రె మెద డును వేయించుకుని తినేదాన్ని బేజా ఫ్రై అంటారు. బేజా ఫ్రై చాలా టేస్టీగా ఉ ండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. రుచికరమైన వంటకాలలో ఇది ఒకటి. అయితే చాలామంది

మేక మెదడు టేస్టీగా ఉంటుందని తింటారు కానీ దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం. మేక మెదడులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. కాగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఫుడ్ అని చెప్పుకోవచ్చు. అలాగే మేక మెదడులో ప్రోటీన్, ఐరన్ అధికంగా ఉంటాయి. పోషకాలు దట్టంగా ఉంటాయి. బేజా ఫ్రై స్మెల్ లోహ రుచిని కలిగి ఉంటుంది. ఒకవేళ మీకు ఆ రుచి నచ్చకపోతే సుగంధ ద్రవ్యాలు మసాలాలు బాగా వేసి ఫ్రై చేసుకుని తినొచ్చు. బేజా ఫ్రైలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉండటమే కాకుండా ఆంటీ ఆక్సిడెంట్లు దట్టంగా ఉంటాయి. కాగా అప్పుడప్పుడు తింటూ ఉ ంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫ్రాన్స్ లో దీన్ని బాగా తింటుంటారట. గొర్రె, మేక మెదడుకు ఖరీదు కూడా బాగానే ఉంటుంది.

ఫ్రాన్స్ ప్రజలు బట్టర్ లో డీప్ ఫ్రై చేసి ఎంతో ఇష్టంగా తింటార. మేక మెదడు కేవలం 100 గ్రాములు ఉంటుంది. దీన్ని దక్షిణ భారతదేశంలో కూడా ఎక్కువగా తింటుంటారు. ముంబైలో కూడా కొన్ని ప్రాంతాల వారు మసాలా కూరల వండుకుని తింటారు. అయితే వంట చేయడానికి ముందు మేక, గొర్రె మెదడును క్లీన్ గా కడగండి. తరువాత వండాలి. మేక మెదడులో ఎలాంటి విషాలు ఉండవు కనుక ఎలాంటి సందేహం లేకుండా తినవచ్చు. బేజా ఫ్రై మరీ ఎక్కువగాతీసుకోకూడదు. ఎందుకంటే దీనిలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుంది. అలాగే ఎక్కువగా సంతృప్తి అర్థం కలిగి ఉంటుంది.

# వామ్మో చలి..

## పెరుగుతున్న చలి తీవ్రత.... జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు...



నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక) నవంబర్ 28, నిజామాబాద్ లో రోజు రోజుకు చలి పంజా విసురుతోంది. వేకువజాము మొ దలు దట్టమైన పొగమంచు కమ్ముతోంది. స్వెటర్లు వేసుకున్నా వణకాల్సిందే. జిల్లాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15.6 డిగ్రీలకు చేరింది. గత పది రోజుల్లో వాతావరణంలో మార్పులు రావడంతో చలి రోజురోజుకు పెరుగుతూ! వస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చలి ఎక్కువగా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో న్యూరో సర్జన్ డాక్టర్:కట్ట నరసిం హ తెలుపుతూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యా ర్థులు,ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు, కూ లీలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచి ంచారు. ఉదయాన్నే వాకింగ్, జాగింగ్ చేసే వారు ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోకుంటే జబ్బుల బారిన పడాల్సి వస్తుందని తెలిపారు. ఆస్తమా జబ్బు ఉన్న వారు శీతాకాలంలో వాకింగ్కు వెళ్లకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. చలితీవ్రత పెరిగే కొద్ది శ్వాస కోస వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, ఉదయాన్నే బయటకు వెళ్లకపోవడమే ఉత్తమమని, వైద్యులు పేర్కొన్నారు.

తాగునీటి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం శ్రేయస్కరమని, వేడి వేడి ఆహార పదార్థాలనే తీసుకోవడం మంచిదని అన్నారు.

### ఉన్నిదుస్తులు ధరించాలి..

చలి పెరగడంతో గుండె సంబంధి వ్యాధు లతో బాధ పడేవారు.

జ్వరం,దగ్గు సమస్యలున్నవారు వెచ్చని వాతావ రణంలో ఉండేల చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది వృద్ధులు, చిన్నారులతో పాటు అన్ని వయసుల వారి స్వెటర్లు, జర్కిన్, మంకీ టోపీలు ధరించడం మేలు శీతలపానీయాలకు, ఐస్క్రీంలకు దూరంగా ఉంటు, బయటికి వెళ్ళినప్పుడు చెవుల్లోకి దూది పెట్టుకు వెళ్లడం మంచిదని తెలిపారు.

# వేల కోట్ల వసూళ్లను చూసిన ఏలియన్ మూవీ




1979లో ప్రారంభమైన ఏలియన్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా వచ్చిన తాజా సినిమా ఏలియన్ రొములస్,సైన్స్ ఫిక్షన్, హారర్, థ్రిల్లర్ జానర్స్‌కి నూతన ఒరవడి తీసుకొచ్చింది. గతంలో 1986,1992,1997,20 12,2017లలో ఈఫ్రాంచైజీ నుంచి మరెన్నో చిత్రాలు ప్రేక్షకుల ముం దుకు వచ్చాయి.2017లో వచ్చినఏలియన్ కోవెనెంట్ తరువాత ఈ ఫ్రాంచైజీ నుండి ప్రేక్షకులు ఎదురుచూస్తున్న తాజాచిత్రం ఇది. 2023 ఆగస్టు16న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఏలియన్ రొములస్ దాదాపు రూ.675 కోట్ల బడ్జెట్‌తో రూపొందించబడింది.

విడుదల తర్వాత ఈ సినిమా రికార్డు స్థాయిలో రూ.3,000 కోట్ల కుపైగా వసూళ్లను సాధించి ప్రేక్షకుల మనసును గెలుచుకుంది. నే డు, నవంబర్ 21 నుండి ఈ చిత్రం హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతో ంది.ఏలియన్ రొములస్ కథ 2142 సంవత్సరంలో సాగుతుంది.రెయి న్(క్రైలీ స్పెనీ)అనే యువతి,తన సహజ సోదరుడిగా భావించే ఆర్టిఫిషి యల్‌వ్యక్తి ఆండీ (డేవిడ్ జాన్సన్)తో కలిసి ఉంటుంది.

ఆండీకి ప్రత్యేకంగా స్పేస్‌షిప్‌లలో యాక్సెస్ ఉంటుంది, కానీ రెయిన్‌కు ఆ అ వకాశాలు దూరమవుతాయి. ఈ కారణంగా రెయిన్ అసంతృప్తిగా ఉంటుంది. ఈవిషయంఆమె మాజీ ప్రేమికుడు టేలర్ (ఆర్చీరెనాక్స్)కు చెప్పడంతో, అతను ఒక పాత స్పేస్ స్టేషన్ గురించి ప్రస్తావిస్తా డు. అక్కడ విలువైన వస్తువులను తేవడానికి ఆండీ సహాయం అవసరం అవుతుందని తెలియజేస్తాడు. ఆందోళనతో కూడిన పరిణామాల మధ్య, రెయిన్,టేలర్, ఆండీ, టేలర్ చెల్లెలు కెతో పాటు మరికొందరు ఆర్కిటెక్ లాంటిఐదుమందిఆస్పేస్‌షిప్‌లో ప్రయాణం మొదలు పెడతారు. కొన్ని రోజుల ప్రయాణం తర్వాత, వారు ఆ స్పేస్‌స్టేషన్‌కి చేరుకుంటా రు. అక్కడ,అది చాలా కాలంగా వాడుకలో లేని స్టేషన్ అని గ్రహిస్తారు. అయితే,స్టేషన్‌ను అన్వేషణ చేయడం మొదలు పెట్టిన వెంటనే వారు అక్కడ ఒక వింత జీవులతో ఎదుర్కొంటారు.

ఈజీవులుయాసిడ్‌ను రక్తంగాకలిగి ఉంటాయి మరియుమానవ శరీరా లను తీవ్రంగానాశనం చేస్తాయి. మరింత భయానకమైనది ఏమిటంటే, ఈ జీవులు మహిళలపై దాడి చేసిన కాసేపటికే వారి గర్భంలో ఏలియన్స్ పెరిగి బయటకు వస్తాయి.ఏలియన్ రొములస్ పూర్తిథ్రిల్ అనుభూతిని పంచేలా రూపొం దించబడింది. దర్శకుడు ఫెడే అల్వారేజ్,ఇంతకుముందు ఈవిల్ డెడ్ మరియు డోంట్ బ్రీత్ వంటి భయానక చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఈసినిమా సైతం ఆ విధంగానే థ్రిల్ అంశాలతో నిండిపోయిం ది. చిత్రంలో మొదటి గంట కాస్త నెమ్మదిగా సాగినప్పటికీ, ఏలియన్స్‌ఎంట్రీ తరువాత కథ ఉత్కంఠభరితంగా మారుతుంది. ప్రత్యే కించి,స్పేస్‌స్టేషన్‌లోని వాతావరణం, వాటిని చూడగానే ప్రేక్షకులను ఒక్కసారిగా అలర్ట్ చేస్తుంది. హాలీవుడ్ స్థాయిలో ఉన్ననిర్మాణ విలువలు ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలుస్తాయి.

# విడాకులపై క్లారిటీ ఇచ్చిన అభిషేక్



ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. నటి నిమ్రిత్‌కౌర్‌తో అభిషేక్ ఎఫైర్ కారణంగా ఐశ్వర్యతో విడిపోతున్నట్టు వార్తలొచ్చాయి. గత కొంతకాలంగా ఈ జంట మధ్య మన స్పర్థలు తలెత్తాయని, వారు తమ వివాహబంధాన్ని తెంచు కోబోతున్నారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తాజాగా ఐశ్వర్య తన ముద్దుల కూతురు ఆరాధ్య బచ్చన్ పుట్టినరోజు వేడుకలలో అభిషేక్ కనిపిం చకపోవడంతో మరోసారి రూమర్స్ గుప్పుమన్నాయి తన చుట్టూ అల్లుకున్న ఈ వార్తలపై అభిషేక్ తాజాగా స్పందించారు. విడాకుల వార్తలపై పరోక్షంగా స్పందించాడు. ప్రతికూల వార్తలను తాను పట్టించుకోబోనని తేల్చి చెప్పాడు. 'ఈటీ టైమ్స్'తో మాట్లాడుతూ.. వ్యక్తిత్వంలో, మూలసిద్ధాంతంలో మనిషిగా మనం మారకూడదని, కానీ స్వీకరించడం, అభివృద్ధి చెందడాన్ని నేర్చుకోవాలని పేర్కొన్నాడు. లేదంటే వెనకబడి పోతామని చెప్పాడు. చెడు తన చెడును వదులుకోనప్పుడు.. మంచి మాత్రం తన మంచిని ఎందుకు వదులుకోవాలని ప్రశ్నిస్తూ పరోక్షంగా విడాకుల వార్తలను తప్పుబట్టాడు. తాను చాలా సానుకూల వ్యక్తినని, ప్రతికూలతలపై దృష్టి పెడితే అది మిమ్మల్ని కబళిస్తుందని పేర్కొన్నాడు. మనిషిగా మీరెవరు? ఎందుకు కోసం ఉ న్నారు? అనేది తెలుసుకోవాలని, నేను గాలికి ఆకులా కొట్టుకుపోతానంటే అతడు అంత గొప్పవాడు అనిపించుకోడని తెలిపాడు. అందుకనే తనలోని కొన్ని విషయాలు ఎప్పటికీ మారబోవని తేల్చి చెప్పాడు. మేఘంలోని వెండిరేఖను చూసినప్పుడో, సూర్యరశ్మిని చూసినప్పుడో దానిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తే అది మన జీవితాన్ని కొనసాగించేందుకు ప్రేరణ ఇస్తుందని అభిషేక్ చెప్పుకొచ్చాడు.

అభిషేక్ బచ్చన్, ఐశ్వర్యరాయ్ ల గురించి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరిద్దరూ పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. వీరి తమ కెరీర్ టాప్ లో ఉన్నప్పుడు 2007లో వివాహం చేసుకున్నారు. వీరి ప్రేమకు గుర్తుగా ఆరాధ్య అనే పాప కూడా ఉంది. గత 16 ఏండ్లుగా వీరి వివాహ బంధం ఎంతో సంతోషంగా సాగుతోంది. అయితే.. గత కొంతకాలంగా వీరి మధ్య విభేదాలు చోటు చేసు కుంటు న్నాయనీ, అభిషేక్- ఐశ్వర్యరాయ్ విడాకులు తీసు కుంటు న్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రచారం అవుతున్న తరుణంలో అభిషేక్ క్లారిటీ ఇచ్చారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# 100 పట్టణాల్లో డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ ఏర్పాటు:

**మనోజ్ జోషి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్**
**డిజిటల్ ల్యాండ్ రికార్డుల ఏర్పాటుకు నోడల్ అధికారులను నియమించాలి**
**ఫీల్డ్ సర్వే నిర్వహణ కోసం అవసరమైన మేర సర్వేయర్లు, వాహనాలను సిద్ధం చేసుకోవాలి**
**నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ పై దేశంలోనే వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మనోజ్ జోషి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ -28:**దేశంలోని 100 పట్టణాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద డిజిటల్ ల్యాండ్ రికార్డులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా అధికారుల అవసరమైన కార్యాచరణను కట్టుదిట్టంగా అమలు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ మనోజ్ జోషి అన్నారు .గురువారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ పై దేశంలోనే వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ మాట్లాడుతూ, డిజిటల్ ఇండియాలో భాగంగా భూ రికార్డులను డిజిటలైజ్ చేసి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ముందస్తుగా 100 పట్టణాల్లో నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్) కార్యక్రమం పైలట్ కింద అమలు చేస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నక్షా కార్యక్రమ అమలు కోసం నోడల్ అధికారిని ప్రత్యేకంగా నియమించి, వారి కాంటాక్ట్ వివరాలు అందజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో భూ రికార్డులు డిజిటల్ చేసేందుకు వీలుగా అవసరమైన మ్యాన్ పవర్, కార్యాలయాలు, సామాగ్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి నక్షా కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన అర్బన్ ప్రాంతాలలో భూ రికార్డుల సర్వే కోసం క్షేత్ర స్థాయిలో అవసరమైన బృందాలు సర్వేయర్లు,వాహనాలు సామాగ్రి మొదలగు ఏర్పాట్ల ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో ఆస్తి పన్ను, ఇతర పన్ను వసూళ్లకు సంబంధించిన రికార్డుల సహాయంతో భూముల సర్వే ప్రక్రియ చేపట్టాలని, సర్వేకు న్యాయబద్ధమైన ఆముదం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 మున్సిపాలిటీల్లో రీ సర్వే చేసి భూ రికార్డులను డిజిటలైజ్ చేయడం జరుగుతుందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణం , నాంపల్లి తిప్పాపూర్ శాంతరాజు పల్లి , సంకేపల్లి గ్రామాలలో భూ రికార్డులకు సంబంధించి రి-సర్వే చేసి వివరాలను డిజిటల్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ కీయ్యా నాయక్, డి ఆర్ డి ఓ శేషాద్రి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సర్, ఏ.డీ లాండ్స్ అండ్ సర్వే రికార్డ్స్ బాలచందర్ సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 29** మహబూబ్నగర్ జిల్లా .ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిన్న పాత డీఈఓ ఆఫీస్ జ్యోతిబాపూలే దంపతులకు పూలమాల అలంకరించి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే చేసిన సేవలను సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగించడానికి విద్యకు దూరమైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించాలని లక్ష్యంతో తన భార్యకు సైతం విద్య నేర్పి విద్యాసంస్థలు నిర్మించి మొట్టమొదటిసారిగా మహిళా బాలిక విద్యను అందించిన మహానుభావులు అని పీడిత ప్రజలకు అందరికీ విద్యను అందిస్తే ఈ సమాజంలో నెలకొన్న అసమానతలు తొలుగుతాయని అప్పటి సమాజంలో ఎన్నో రకాల అవమానాలని బాధలను సైతం అధిగమించి బడుగు బలహీన వర్గాలకు విద్యకు వాళ్ళ జీవితాన్ని సైతం పణంగా పెట్టడం జరిగిందని ప్లేగు, కలరా వారి సోకిన వారికి సేవనందిస్తూ అదే వ్యాధి బారినపడి తన జీవితాన్ని సమ సమాజం నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేసిన మహానుభావుడని తమ జీవితాలు సమాజ హితం కోసం పణంగా పెట్టారని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వివిధప్రజా సంఘాల నాయకులు ఎంపీ ప్రవీణ్ కుమార్ అక్కాపోగు అడమ్స్ ,గోపాలకృష్ణ, పులిజాల రవి కిరణ్ ,రియాజ్, అశోక్ కుమార్, బుర్ర సురేష్ , వడ్లరాకేశ్, వడ్డే రాజు, జహంగీర్, శేఖర్, జాన్ సామిల్ ,కిరణ్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

### దీక్ష దివాస్'ని కార్యక్రమాని విజయవంతం చేయండి

పెబ్బేరు, నవంబర్ 28 (తెలంగాణ)వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం జిల్లా పార్టీ ఆఫీస్ నందు రేపు ఉదయం 10:00 గంటలకు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు , ఉద్యమకారులు, శ్రేణులు, భారీగా తరలివచ్చి ఆనాటి 2009 నవంబర్ 29 న తెలంగాణ రాష్ట్రం సాధించడానికి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని, దీక్షలను గుర్తుచేస్తూ, ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అమరవీరులను స్మరిస్తూ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లికి పూలమాలతో, ఆనాటి ఉద్యమ స్ఫూర్తులను గుర్తు చేసుకొని, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు, జేపీటీసీ వెంకటేష్ పిలుపునిచ్చారు.

## మేనల్లుడు పుట్టినరోజు వేడుక ఘనంగా జరిపించిన మేనమామలు రవి కుమార్ వంశీ

**తెలంగాణ పత్రిక నవంబర్ 28:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలో చింతలచెరువు భాగ్యరాజు రత్నకుమారి ముద్దుల కొడుకు చింతలచెరువు కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద మేనమామ రవికుమార్ చిన్న మేనమామ వంశి ఆధ్వర్యంలో ఇరువురు మేనమామలు కలిసి అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుక నిర్వహించి పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్ తో ప్రత్యేక ప్రార్థనలు జరిపించి కేక్ కటింగ్ కూడా వారి చేతుల మీదుగా నిర్వహించారు కేక్ కటింగ్ తదనంతరం మేనమామలు మాట్లాడుతూ ఈరోజు మా పెద్ద అక్క రత్నకుమారి మా పెద్ద బావ భాగ్యరాజు, ముద్దుల కొడుకు మా మేనల్లుడు కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు వేడుక మా చేతుల మీదగా మేము జరిపించటం మాకు ఎంతో సంతోషంగా మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది ఎందుకంటే భాగ్యరాజు కొడుకు కళ్యాణ్ అని అనేకంటే కళ్యాణ్ తండ్రి భాగ్యరాజు అనే స్థాయికి ఎదిగాడు మా మేనల్లుడు కళ్యాణ్



కుమార్ మాకు ఇంతకంటే సంతోషం ఏముంటుంది కళ్యాణ్ నీవు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మీ అమ్మ మీ నాన్న ఆశీస్సులతో మేనమామలుగా మా ఆశీస్సులు తో పాటు ఆ దేవుని ఆశీస్సులు నీకు ఎల్లవేళలా ఉండాలని ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు మేనమామలు రవికుమార్ వంశీ..

## శైలజ బాధిత కుటుంబానికి బాధ్యత వహించండి సీఎం

**విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్**

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కేజీబీవీని మొదలుకొని వర్సిటీల వరకు ఉడికి ఉడకని భోజనం మెనూ తుంగలో తొక్కి విద్యార్థుల కడుపు మార్చుతున్న వైనం ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పే మాటలకు గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది కొన్నిచోట్ల చాలా మెత్తగా మధ్యాహ్న భోజనం తీరేది తినేందుకు విద్యార్థుల ఇబ్బందులు తింటే అస్వస్థత ఆస్పత్రి పాలు పలు ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి.ఒక వైపు నాసిరకం భోజనం వడ్డిస్తే సంబంధిత అధికారులపై చర్యలు, తప్పవంటూ ఇటీవల బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలలో నాసిరకం భోజనంతోని విద్యార్థుల కడుపు మాడుస్తున్నారు కొమరం భీం జిల్లా వాకండి ఆశ్రమ పాఠశాలలో సెప్టెంబర్ 30న మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు అని తెలిసిందే వీరిలో శైలజ అనే గిరిజన విద్యార్థిని మృతి చెందింది ఈ విషాద ఘటన మరువక ముందే మాగనూరు జడ్పీ పాఠశాలలో మళ్లీ అదే తీరుగా ఫుడ్ పాయిజన్ కావడం విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం చాలా బాధాకరమని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇకనైనా అధికారులు నామమాత్రపు తనిఖీలు కాకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షించాలని లేనియెడల తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## భారత జాతిపిత, సాంఘిక విప్లవజ్యోతి వర్ధంతి. నివాళులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 29** మహబూబ్నగర్ జిల్లా బాలానగర్.బహుజన పితామహుడు మహాత్మా జ్యోతి రావ్ పూలే 134 వ వర్ధంతి సందర్భంగా బాలానగర్ మండలం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

మహాత్మా జ్యోతి రావ్ పూలే 134 వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలతో ఆవిష్కరించి మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు ..ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ మనిషిని మహోన్నతుడుగా తీర్చి దిద్దేది చదువు ఒక్కటే అని భారతీయులు అందరూ చదువు కోవాలని, ముఖ్యంగా మహిళలు చదువు కో వాలని, తను సొంతంగా భార్యకు చదువు నేర్పించి, సొంతంగా పాఠశాలలు ఏర్పాటుచేసి చదువు చెప్పిన ఘనత వారిది.. బడుగులు బానిసలు గా ఉండడానికి వీలు లేదు అని , బ్రాహ్మణీయ దోపిడీ వ్యవస్థని ఎదిరించి సొంతంగా పాఠశాలలు పెట్టారు.ఆ మహనీయులు కృషి ఫలితమే ఈ రోజు భారతీయులు అందరూ చదువుకుని అన్నీ రంగాలులో ఉన్నారు అనే దానికి కారణం ఆ మహనీయుల నీ వారి సేవలు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, అరేళ్ళ యాదయ్య, జగ్జీవన్, నేరాళ్ల పల్లి యాదయ్య, వస్పూలా యాదయ్య, విష్ణు, మలేష్, రవీందర్, జగన్, రవీందర్ నాయక్, సుధాకర్, జీ యాదయ్య తదితరులు పాల్గొని మహాత్మా జ్యోతి రావ్ పూలే కి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలు కొనియాడి ముఖ్యంగా ప్రజల్లోకి తీసుకెళ్లి యువతని చైతన్యం చెయ్యాలి అని పిలుపు నిచ్చారు..

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికైన మోడల్ విద్యార్థులు

**మందమర్రి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):** -రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు ఎంపికైయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గురువారం మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మోడల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో పాఠశాల పదో తరగతి విద్యార్థి యు శారద, 9వ తరగతి విద్యార్థి ఎన్ శారద, 8వ తరగతి విద్యార్థి ఏ శౌర్యతేజ లు కలరు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ జడ్పిటిసి అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28 తెలంగాణ పత్రిక**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ దేశాయ్ మాజీ జడ్పిటిసి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్,పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (మలిదశ ఉద్యమ ఫోరం బాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు),మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్,మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజాత్ ఖాన్ నియోజకవర్గంసీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు,జనార్దన్ రెడ్డి,సెంట్రింగ్ సాయిలు,మాజీసదర్



దడిగే హైమద్ సెక్రటరీ సయ్యద్ మంజూరు,ట్రాన్స్పోర్ట్ అధినేత అధినేత చిన్న,బీర్కూర్ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు

## బిసి విద్యార్థి సంఘం అధ్వర్యంలో మహత్మ జ్యోతిబాపూలే వర్ధంతి

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో జిల్లా నాయకుడు నిఖిల్ గౌడ్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11 న జన్మించిన ఆయన 1890 నవంబర్ 28 న మరణించారు.మహత్మ జ్యోతి బాపులే తన 63 సంవత్సరాల తన జీవిత కాలంలో సమాజంలో,వెనుకబడిన వారి కోసం అణగారిన వర్గాల కోసం మరియు స్త్రీలకు విద్య మరియు వారి అబివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసారు.వారి భార్య సావిత్రి బాయిపూలే కూడా వారికి సహకరిస్తు స్త్రీల కు గొప్ప మార్గ దర్శకురాలుగా నిలిచింది.పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848 పూణె లో ప్రారంబించాడు. అన్ని కులాలు మరియు అణగారిన వర్గాల కోసం సత్య శోధక్ అనే సంఘాన్ని స్థాపించాడు.సమాజంలో అన్ని వర్గాల వారికి విద్యను అందించడానికి ఎంతగానో కృషి చేసిన మహత్మ జ్యోతి బాపులే వర్దంతి



కావున ఈరోజు వారికి పూల తో నివాలాలరిపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భాను,కార్యకర్తలు గణేష్,విక్రమ్, దిల్లీప్,మహేష్,దినేష్,సందీప్,ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## నిజామాబాద్ నగరంలో పట్టపగలే చోరీ

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 28**నిజామాబాద్ నగరంలోని నాలుగో టౌన్ పరిధిలో పట్టపగలే చోరీ జరిగింది. సంజీవ్‌రెడ్డి కాలనీకి చెందిన శ్రీనివాస్ రెడ్డి ఇంట్లోకి దొంగలు చొరబడి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీనివాస్‌రెడ్డి నాయనమ్మ ఇటీవల మృతి చెందడంతో హోమం చేయించేందుకు గురువారం ఆలయానికి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించారు. ఆరు తులాల బంగారం, రూ. 6వేల నగదు పోయినట్లు బాధితులు తెలిపారు. అనంతరం నాలుగో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీకాంత్ సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.



## పశు గర్భకోశ వ్యాధులపై రైతులకు అవగాహన

**ఏటూర్ నాగారం (రామన్నగూడెం) నవంబర్28** నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పశువులకు సంక్రమించే గర్భకోశ వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఓ డి ఎల్ డి ఏ వైద్యులు రఘుబాబు తెలిపారు. ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గురువారం పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య మరియు ఎటునాగారం ఏడి డాక్టర్ వెంకటేశ్వరలు అధ్యక్షతన నిర్వహించారు. ఉచిత చికిత్స శిబిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్యులు రఘుబాబు తో పాటు జిల్లా వైద్యులు పవన్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, నరసింహ, హరీష్ లు పాల్గొని రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం 125 గేదెలకు గర్భకోశ చికిత్స నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ



మందులను తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఐలుమల్లు స్థానిక గోపాల మిత్ర వలస శ్రీనివాస్ తోపాటు ఆయా గ్రామాలకు చెందిన గోపాలమిత్రాలు శతకోటి వినోద్ కుమార్, భూక్య వెంకన్న, వాసంపల్లి నరేందర్, సాంబయ్య తో పాటు గ్రామ రైతులు పెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దానం చేసిన ఎబివిపి

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 28**ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడంతో ఇప్పటివరకు 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించి హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.



# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

## మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట , నవంబర్, 28(తెలంగాణ పత్రిక )(ములుగు జిల్లా ప్రతినిధి )**సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ 6 ,7 తారీకుల్లో ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు . నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు . సామాన్య ప్రజలు బ్రతకడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు . దేశంలో నిరుద్యోగం పేదరికం పెరుగుతుందని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు . ములుగు జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు విద్యార్థులు యువజనలు మహిళలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం ములుగు జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారని ఆయన అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు . డిసెంబర్ ఆరవ తారీఖున భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు .ఈ మహాసభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని అదేవిధంగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, కడారి నాగరాజు, ఎస్డి అంజాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం ,వంక నాగేష్ ,కొటె కృష్ణారావు, జి ఐలయ్య, సామ చంద్రారెడ్డి ఖ్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి..



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 28**సామాజిక విప్లవ కారులు, సంఘ సంస్కర్త, బడుగులకు విద్య ప్రదాత, బీసీల జాతి పిత మహాత్మ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు బీసీ సంఘం నాయకులు అర్పించారు. ఈ సందర్భం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబా పూలే కేవలం బడుగు బలహీనవర్గాలకె సేవ చేయలేదని గుర్తు చేశారు. సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరి గురించి పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల పేదలకు, వితంతువుల కొరకు, ఎస్సీ ఎస్టీ బిసి ఇలా ప్రతి జాతి కొరకు ప్రతి కులం వారి కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని గుర్తు చేశారు. తన భార్యకు విద్యను నేర్పి తన భార్యను భారత దేశ ప్రథమ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజం బాగుపడాలంటే మహిళా చైతన్యం ముఖ్యమని, మహిళా చైతన్యం విద్యతోనే సాధ్యమని గ్రహించి ఆ విధంగా మహిళలకు విద్యను నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. మహిళలు బాగు పాడితే కుటుంబం బాగు పడుతుందని అని చెప్పి తన భార్య ద్వారా మహిళలకు విద్యను నేర్పిన విద్య ప్రదాత భారతదేశ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశానికొక గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ధర్మనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, గురుచరణం, వాసం జయ, రుక్మిణి, సత్యనారాయణ, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# సుంకిశాలలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు

## వేడుకలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభ%0% అనిల్ కుమార్ రెడ్డి






**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక 28 నవంబర్** యాదాద్రి భువనగిరి జిల్లా..వలిగొండ మండల పరిధిలోని సుంకి శాల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి 27.వ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.. వేదమంత్రల నడుమ గ్రామ పెద్దల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం పైల సంజీవరెడ్డి మనోరమ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు. కమిటీ సభ్యులు పైల్ల ఉపెందర్ రెడ్డి సంధ్యారాణి కుటుంబ సభ్యులు. బుచ్చిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ . మాజీ సర్పంచ్ నరసింహ. ఈ తాప రాములు పోలేపెల్లి వీరస్వామి పాల్గొన్నారుస్వామివారికి పట్టు వస్త్రాలు పైల్ల మల్లారెడ్డి సాధన కుటుంబ సభ్యులు. ఎన్నారై వారుసమర్పించినర్రు కళ్యాణం లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.. పాల్గొని తీర్థప్రసాదాలు భగవంతుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాకిటి అనంతరెడ్డి బద్దం సంజీవరెడ్డి పాశం సత్తిరెడ్డి కనకల కిష్టయ్య గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ తుమ్మల శ్రీనివాస్ బాతారాజు నరసింహ పాలకూర వెంకటేశం పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే కి ఘణమైన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...

## - హుజురాబాద్ పట్టణ& మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



హుజురాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘణమైన నివాళులు అర్పించిన హుజురాబాద్ జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ మరియు అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమంలో పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఖలీద్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోల్లు బాబు మరియు యేముల పుష్పలత వేల్పుల హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు రత్నం, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, బొంగు రవీందర్, ఎర్రబోజు నారాయణ, కొలిపాక సమ్మయ్య, బండారి సదానందం, తునికి రవి, యండి రియాజ్, కాంగ్రెస్ పార్టీ మేకల మొగిలయ్య, మొలుగు శ్రీధర్, ఇల్లెందుల సమ్మయ్య, చందుపట్ల జనార్దన్, మోరె తిరుపతి, వేణు, ప్రతాప, నాగరాజు, సొల్లు సునిత, ఎస్ కె జలీల్, గొస్కుల మధుకర్, నాగమణి తదితరులు పాల్గొన్నడం జరిగింది..

# జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తాటికొండ సీతయ్య





**తుంగతుర్తి : నవంబర్ 28. (తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:**తుంగతుర్తి మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ వర్ధంతి సందర్భంగా విచ్చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,పెద్దలకు, అందరికీ ధన్యవాదాలు తెలియ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుల యొక్క త్యాగాలను భవిష్యత్తు తరాలకు పరిచయం చేయాలని వారు చేసినటువంటి త్యాగాలను సేవలను మరువలేనివి అని అటువంటి మహనీయుడు జ్యోతిబాపూలే పేద ప్రజల హక్కుల సాధన కొరకు పోరాడిన సంఘ సంస్కర్త అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సాయిబాబా, అజయ్, రాజు, గోపగాని శ్రీను,గొప్పగాని వెంకన్న, పూసపెల్లి శ్రీను,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కళా యాత్ర.....



**రుద్రంగి, తెలంగాణ పత్రిక నవంబర్ 28:**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర గురువారం రోజు రుద్రంగి మండల కేంద్రంతో పాటు, బడి తండా, మానాల గ్రామాల్లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ జలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జక్కు వంశీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దాల భూమయ్య,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పరుశరాములు , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**భీమారం, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):**భీమవరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం చెన్నూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మెండి మల్లేష్ యాదవ్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భరతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని నిర్మూలించిన సంఘసంస్కర్త అని, మహిళల విద్యాభివృద్ధికి మార్గదర్శకమని, సత్య శోదక్ సమాజాన్ని స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దారవేణి తిరుపతి యాదవ్, దాడి సుధాకర్ యాదవ్, బాసాని సాగర్, గుంటి సుధాకర్, పేగ కళ్యాణ్, వంశీ, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో సి సి కెమెరాలు అందజేత




**మేడిపల్లి, భీమారం. నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)** భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జనసేన పార్టీ మన్నెగూడెం సభ్యులు అందె ప్రవీణ్, తెలు రాజకుమార్, చెక్కరికోట నిరంజాన్, దువ్వ పవన్ కళ్యాణ్, బొడ్డు మహేష్, హనుమాండ్ల మహేష్, పడకంటి శ్రవణ్, సతీష్, బండి ప్రతీప్, దుంపల శివ, బొమ్మకంటి సాయిరాం, చెక్కరికోట నవీన్, బైరా మహేష్, పిల్లి శివకుమార్, పడకంటి రవికిరణ్, మైదాసు రమేష్, అందె అరుణ్, తెలు అనిల్, తెలు శ్రీను, బొమ్మ చందు, హనుమాండ్ల గణేష్ ల ఆధ్వర్యంలో 35,000/- రూపాయల విలువ గల సి సి కెమెరాలను ప్రతి తరగతి గదిలో పాఠశాల ఆవరణలో పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్, పాఠశాల చేర్మెన్ దూలూరి కస్తూరి, పాఠశాల ఉపాధ్యాల బృందం పాల్గొన్నారు.

# నాచారంలో ప్రారంభమైన వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ ప్రారంభం

## నందమూరి బాలకృష్ణ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)** నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ బాలకృష్ణ కి పూల బొకే ఇచ్చి స్వాగతం తెలియజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ మా నాచారం డివిజన్లో ఇంత పెద్ద వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ రావడం చాలా సంతోషదాయకమని అలాగే నాచారంలోని కొన్ని వందల మందికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించినందుకు వాల్యూ జోన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మత్స్యాద్రి హాస్పిటల్ ప్రారంభోత్సవం



**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబరు 28.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని అరూర్ చౌరస్తా %జచీ=% కాంప్లెక్స్ లో మచ్చాద్రి హస్పటల్ నీ చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన మన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి . ప్రముఖ పారిశ్రామిక వేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు %జ చీ% రెడ్డి మండల ప్రజా ప్రతినిధులు వలిగొండ మండల ప్రజలు విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ఓపెనింగ్ చేసి మచ్చాద్రి హ స్పటల్ లో సదుపాయాలని ఉపయోగించుకొని సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ నరసింహ చారి మేనేజింగ్ డైరెక్టర్ పసల సుధాకర్ మండల ప్రజలు పాల్గొన్నారు

# చీకట్లో రామన్నగూడెం,పక్షం రోజులు దాటినా వెలగని వీధి దీపాలు



**ఏటూరునాగారం (రామన్నగూడెం) నవంబర్28 తెలంగాణ పత్రిక** ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండల కేంద్రం సబ్ డివిజన్ పరిధిలోని ఆది దగ్గరగా ఉన్న రామన్నగూడెం గ్రామంలో గత 15 రోజుల నుండి వీధిలైట్లు వెలుగక ప్రధాన రహదారి వెంట నడిచే బాట చారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని, దారి వెంట నడవాలంటేనే జనం బయపడిపోతున్నారు.రాత్రి వేళల్లో దారి అంత చీకటిగా ఉండడంతో రోడ్డు మీద కుక్కలు,పాములు ,విష పురుగులుతిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఫోక్సో చట్టం క్రింద ఒకరిపై కేసు నమోదు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28:**ఫోక్సో చట్టం క్రింద మోసం చేసిన వ్యక్తిపై బుధవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు.

రామారెడ్డి ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.... మండల కేంద్రానికి చెందిన మార్కంటి రాజకుమార్ (30) అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను సంవత్సర కాలంగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి, శరీరకంగా వాడుకొని, ఇప్పుడు సంబంధం లేదని, పెళ్లి చేసుకోనని మోసగించాడని బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. సిఐ రామన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సిసిఐ ద్వారా పత్తికి

# మంచి గిట్టుబాటు ధర

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):పత్తి రైతులకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి పరిధిలోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పత్తి కొను గోలు ప్రక్రియను చేపట్టగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా కొనుగోలుకు వచ్చిన, రానున్న పత్తి గురించిన వివరాలతో పాటు క్వింటాకు సీసీఐ అందిస్తున్న ధర, రైతుల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని, అమ్మిన పత్తికి ఏ విధంగా డబ్బులను చెల్లిస్తున్నారని, పత్తిలో తేమశాతం గురించిన వివరాలను సీసీఐతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల వివరాలను నమోదు చేస్తున్న సీసీఐ డేటాను కలెక్టర్ పరిశీలించారు. మిల్లు ఆవరణలో ఉన్న పత్తితోపాటు కొనుగోలు అనంతరం తయారుచేసిన బేళ్లను కలెక్టర్ పరిశీలించారు. పలువురు పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి నాలుగు జిన్నింగ్ మిల్లులున్నాయన్నారు. వాటిలో హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ ఒకటని తెలిపారు. ఈ మిల్లు ద్వారా దాదాపు 665 మంది పత్తి రైతులు 12 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 24 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. పత్తి విక్రయించిన రైతులకు సీసీఐ ద్వారా దాదాపు రూ. 20 కోట్లను అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మిగతా పత్తి రైతులు పండించిన తమ పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని, ప్రైవేటు కంటేసీసీఐ మంచి గిట్టుబాటు ధరను పత్తికి ఇస్తుందన్నారు. రైతులు సీసీఐ ద్వారా పత్తిని విక్రయించుకొని పేమెంట్ ప్రక్రియను త్వరగాపూర్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దు!

### - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం మీద ఏమైనా సూచనలు చేయాలంటే చేయండి కాని..విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పూర్ణ ప్రభాకర్ గౌడ్ అన్నారు. విద్యార్థి నాయకుడిగా అన్నిటి మీద కన్సర్న్ ఉందని.. ఎస్సి, ఎస్టీ ,బీసీ మైనారిటీలలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సిద్దిపేట పట్టణంలోని డబుల్ బెడ్రూంల వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణలో పాఠశాల గ్రౌండ్, వంటగది, బాత్రూమ్స్, వంటగదిలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే 50 శాతం కిరాయిలు పూర్తి చేశామని యజమానులు భవనంలో పెండింగ్ పనులు ఏం లేకుండా చూసుకోవాలని సూచించారు. వంటశాల పరిశీలించి వంట చేస్తున్న సిబ్బందితో చర్చించారు. అప్పటికే వంట చేసిన అన్నం కూరలను పరిశీలించారు. ఎక్కడ లోపం లేకుండా చూసుకోవాలని మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని.. ఆహార నాణ్యతలో లోటు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**తరగతి గదిలో విద్యార్థులతో...**

విద్యాబోధన ఎలా ఉందని ,ఆహారం ఎలా ఉందని అడిగి విద్యార్థులను తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల, టీచర్స్ మీటింగ్ జరుగుతుందా అని ఆరా తీశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో డిఎంహెచ్ఓ, డిఆర్డీఓ, డిపిఓ స్థానిక పంచాయతీ సెక్రటరీలతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి 15 రోజులకోసారి పాఠశాలను విజిట్ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన ఆహారంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు విధిగా హెల్త్ చెకప్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల ప్రాంగణంలో మునగా, జామ, కరివేపాకు తదితర అవసరమైన చెట్లను పెంచాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ గురుకులాల్లో గతం కంటే మెరుగైన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో



ఉండేలా ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఏమైనా సమస్య ఉంటే ప్రిన్సిపల్ లు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ముఖ్యమంత్రి సూచన మేరకు జిల్లా కలెక్టర్లు అడిషనల్ కలెక్టర్ లను జిల్లా కమిటీగా వేస్తూ నలుగురు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అధికారులు, మండల స్థాయిలో డిఎంహెచ్ఓ, డిఆర్డీఓ, డిపిఓ, పంచాయతీ సెక్రటరీ లను సభ్యులుగా వేసి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ప్రతి15 రోజులకు ఒకసారి సందర్శించడం నివేదిక రూపొందించడం లాంటివి చేయాలన్నారు. ఫుడ్ పాయిజన్ అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రభుత్వం కాస్మొటిక్స్, డైట్ చార్జీలు పెంచింది.**

ఫుడ్ మెనూ మారాలని, ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పిల్లలకు ఉపాధ్యాయులు ధైర్యం ఇవ్వాలి.. ఏదైనా సమస్య ఉంటే రాజకీయం చేసే విధంగా వ్యవహరించకుండా.. సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. గతంలో కిరాయిలు ఇవ్వలేక.. మెస్ చార్జీలు ఇవ్వలేక ఇబ్బందులు పెట్టారని అన్నారు. భవిష్యత్ లో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తామని అన్నారు.గురుకుల మీద పాలిటిక్స్ చేయద్దని.. విద్యార్థులకు బట్టలు , పుస్తకాలు అన్ని రకాల కిట్స్ ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం మీద ఏమైనా సూచనలు చేయాలంటే చేయండి కాని..విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దు అన్నారు. విద్యార్థి నాయకుడిగా అన్నిటి మీద కన్సర్న్ ఉందని.. ఎస్సి, ఎస్టీ ,బీసీ మైనారిటీలలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో

# రైతు పండుగ కార్యక్రమం

హుజురాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):గురువారం రోజు అనగా తేది 28.11.2024 రోజున తెలంగాణ ప్రభుత్వము నిర్వహిస్తున్నటువంటి "రైతు పండుగ" అనే కార్యక్రమములో భాగంగా కాటన్ మార్కెట్ యార్డులో, పాత మార్కెట్ యార్డులో రైతు పండుగ పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కార్యాలయములో పత్రికా సమావేశము నిర్వహించడము జరిగినది. ఉన్నత శ్రేణి అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమములో భాగంగా గత ఆర్థిక సం౹౹ 2023-24, ప్రస్తుత ఆర్థిక సం౹౹ 2024-25 (అక్టోబర్ వరకు) వ్యవసాయ మార్కెట్ కమిటీ, జమ్మికుంట నకు సంబంధించిన క్రయవిక్రయాలు, ఆదాయ వివరాలు క్రింది విధముగా తెలియజేయనైనది,మార్కెట్ ఫీజు: 2023-24 సం రూ. 9,78,30,589-00 2024-25 సం౹౹.(అక్టోబర్ వరకు) రూ.4,28,50,928-00 క్రయవిక్రయాలు(క్వింటాళ్ళలో)2023-24 పత్తి ప్రయివేటు క్వి. 6,12,909,00 సీసీఐ,క్వి. 78,459.00, ధాన్యం ప్రయివేటు క్వి. 5.30.528.00 సివిల్ సప్లైక్వి.6,40,718.00 మక్కలు రూ.ప్రయివేటు క్వి. 5,14,242.00 2024-25 పత్తి ప్రైవేట్ క్వి. 1,27,100.00, సీ సీ ఐ క్వి.43,302.00, ధాన్యం ప్రైవేటు క్వి.1,71,839.00, సివిల్ సప్లై క్వి.2,52,567.00, మక్కలు ప్రైవేట్ క్వి.3,33,384.00. లైసెన్స్ హమాలీ, దడవాయి మరియు ఆడకూలీలకు (741) మందికి రూ.2,000/- చొప్పున ప్రతి ఒక్కరికి ఏకరూప దుస్తులు పంపిణీ చేయడము జరిగినది. వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట చరిత్రలోనే మొట్టమొదటిసారిగా దళిత మహిళకు చైర్పర్సన్ పదవిని జి.ఒ. 808, తేది 11.11.2024



నాడు ప్రకటించడము జరిగినది. మార్కెట్ యార్డుకు వచ్చేటువంటి ప్రతి రైతుకు కనీస సౌకర్యాలు అనగా మంచినీరు, విశ్రాంతి గదులు, క్యాంటీన్, ఆర్.ఒ. వాటర్ మొదలగునవి ఏర్పాటు చేయడము జరిగినది. ప్రతి రైతుకు ప్రజాపాలనలో అందుబాటులో ఉంటూ అన్నివేళలా సహాయసహకారాలను అందించడము జరుగుచున్నది. యార్డుకు వచ్చేటువంటి రైతు సరుకులకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను ఇప్పించడము మరియు ప్రయివేటు కొనుగోలుదారుల ద్వారా పోటీ ధరలను ఇప్పించడమే ప్రధాన లక్ష్యముగా జమ్మికుంట మార్కెట్ కమిటి పనిచేయుచున్నది అని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి అధికారి ఆర్ మల్లేశం తెలపడం జరిగింది.

# సీఎం కప్ ను విజయవంతం చేయాలి

### -సత్వరమే ఏర్పాట్లు చేయాలి -క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టి సీఎం కప్ 2024ను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం సాయంత్రం సీఎం కప్ నిర్వాహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం కప్ తొలుత గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్ని స్థాయిలలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. పోటీల నిర్వహణ తేదీలు వేదికల వివరాలను ముందస్తుగా వెల్లడిస్తూ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఏలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మైదానాలు సిద్ధం చేయడంతో పాటు క్రీడాకారులకు భోజనం, విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ప్రధానం చేయాలన్నారు. అన్ని స్థాయిలలో పక్షపాతం లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా ముందంజలో నిలిచేలా చూడాలన్నారు. జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు వేదికయ్య హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలోని మైదానాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు వసతికి సంబంధించి మరమత్తులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న రెజ్లింగ్ హాల్ నిర్మాణం తో పాటు



మిగతా క్రీడా సదుపాయాలను సమకూర్చాలన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 7,8 తేదీలలో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో 10 నుండి 12, జిల్లాస్థాయిలో 16 నుండి 21లో ఎంపిక చేసిన క్రీడల్లో పోటీలు జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో , డీపీఓ, డిఇఓ,డి ఎం అండ్ హెచ్ ఓ, తెలంగాణ అథ్లెటిక్స్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సారంగపాణి, మహ్మద్ కరీం, జిల్లాలోని వివిధ క్రీడ సంఘాల బాధ్యులు పి.రమేష్ రెడ్డి, టి.శ్యాం, శ్రీనివాస్ రెడ్డి, దస్రునాయక్ , లిల్లి ఫ్లోరెన్స్ క్రీడా శాఖ కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని

# సందర్శించిన స్పెయిన్ బృందం

గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 28: గంగాధర మండలంలోని కాచిరెడ్డి పల్లె గ్రామంలో.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సేవలను అందిస్తున్న మానస్ యూనిదాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.మాజీ సర్పంచ్ జోగు లక్ష్మిరాజం(సాగర్)కోరారు.పాతిమనగర్ అడోరేషన్ సంస్థ వారు కాచిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిపంపు మరియు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం స్పెయిన్ దేశం నుండి వచ్చిన మానస్ యునిదాస్ ప్రతినిధులు రోషియో.ఆల్బర్ట్ లు సందర్శించారు.మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం బతుకమ్మ ఆటలలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎవరికి ఏమి.సహాయం అవసరం పడుతుందో వారికి మానస్ యునీదాస్ సంస్థ సహాయం అందిస్తుందని అన్నారు.స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు మహిళలకు పిల్లలకు సహాయం అందించి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు మహిళలకు కష్టపడి ఎదగడానికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొదించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహక రిస్తుందని అన్నారు మా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ జోగు లక్ష్మిరాజం (సాగర్). పాతిమా నగర్ అదోరేషన్ సంస్థ డైరెక్టర్ అనీష్.ప్రీత.కోఆర్డినేటర్ దీప్తి.సంస్థ ప్రతినిధులు వెలంకిని.మల్లేశం. శ్రీనివాస్ రెడ్డి.స్రవంతి.రమేష్. మౌనిక. జమున.తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాపాలన వారోత్సవాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష...

### వార్డులలో పనులు పూర్తి చేయాలి... మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్

హుజరాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డ్ కన్వీనర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గురువారం మున్సిపల్ వార్డు ఆఫీసుర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తోమున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతాల్లోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలి. డ్రెయిన్లలో పూడిక తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక





కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని, డిసెంబర్ 01 వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని వారు తెలిపారు. వాటితో పాటు మీ వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49 % శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ, మునిసిపల్ పరిదిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి లతో పటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద ప్రజలకు ఒక వరం.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన నాయకులు

చేగుంట నవంబర్ 28 (తెలంగాణ పత్రిక: మండలం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చొరవతో బాధిత కుటుంబాలకు అందజేసిన చేగుంట మండల బిజెపి పార్టీ నాయకులు.మ్యాకల నర్సింలు 84,000 రుక్మాపూర్,గంగవరం దుర్గాప్రసాద్ 48,000 చేగుంట, మురాడి స్వామి 60,000 చేగుంట,దుంపలపల్లి బాలు 49,500 బోనాల కొండాపూర్,బ్యాగరి శంకర్ 33,000 బోనాల,కావేటి అనాజీపూర్ సిద్దయ్య 34,500 మక్కరాజ్పేట,అరిగే సత్తయ్య 19,500 పెద్దశివునూర్,వీరపట్నం శివయ్య 13,000 గొల్లపల్లి,వీరికి ఈ రోజు చెక్కుల అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదని వారు అన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చింతల భూపాల్,రాష్ట్ర బిజెపి పార్టీ ఓబీసీ కార్యవర్గసభ్యుడు కర్ణం గణేష్ రవికుమార్,మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా,మండల బీజేఎట్కయం అధ్యక్షుడు ర్యాపాకుల శేఖర్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కాశి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:28 ( తెలంగాణ దినపత్రిక ):యువకుడు గత వారం రోజులుగా గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసుల వివరాలిలా ఉన్నాయి... మండల పరిధిలోని సలాబత్ పూర్ గ్రామానికి చెందిన చాకలి మధు (18) అంజల శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో సొంత పనుల నిమిత్తం ఇంటి నుంచి బయలుదేరాడు. కింద పడిపోయాడు. వెనుకే వస్తున్న బుద్యా తండాకు చెందిన కాట్రోత్‌ఫుల్ సింగ్ గమనించి కుటుంబ సభ్యులకు చెప్పాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని 108 సహాయంతో నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించాలని అక్కడి వైద్యులు సూచించారు. వారం రోజులుగా గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చాకలి మధు గురువారం మృతి చెందాడు. అతని తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై రంజిత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## రైతు సదస్సు విజయవంతం చేద్దాం

### -ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



పెబ్బేరు, నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక):వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ లో ఈ నెల 30న నిర్వహించే రైతు సదస్సుకు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఆధునాతన సాగు పద్ధతులపై, వ్యవసాయ శాఖ,ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శన ఇస్తారు. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మేన్,డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి , నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,జిల్లా మ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు,ఉన్నత అధికారులు,పాల్గొంటున్నారు. కావున రైతులం దరూ విజయవంతం చేయాలని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలియజేశారు.

## డిసిపి తో సమావేశమైన ఫోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబావ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):–జిల్లా డిప్యూటీ కమిషన్ ఆఫ్ పోలీస్ (డిసిపి) ఏ భాస్కర్, ఐపీఎస్ ను గురువారం ఆయన కార్యాలయంలో జిల్లా ఫోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ రాంబావ్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను బహుకరించారు. అనంతరం వారు జిల్లాలో చిన్న పిల్లలు, బాలికలు, మహిళలపై వివిధ రకాల వేధింపుల పట్ల చర్చించారు. మంచిగా నటిస్తూ కొందరు చిన్న పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని, బంధువులు, స్నేహితులు, ఇతర స్నేహితుల రూపంలో చుట్టూనే ఉంటూ, పిల్లలతో వికృత క్రీడలకు తెరలేపుతున్నారని, ఇలాంటి వారి నుండి చిన్న పిల్లలను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజలింగు మోతె, కాగితపు సునీల్ కుమార్ లు పాల్గొన్నారు.

## హల్దీ వాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వెల్దుర్తి నవంబర్ 28: తెలంగాణ పత్రిక:తూప్రాన్ మండలం ఆబోతుపల్లి గ్రామ శివారులోని హల్దీ వాగులో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. మృతుడిని హత్య చేసి వాగులో పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు. మృతుడి మెడకు చున్నీతో బిగించాం కేబుల్ వైర్ చుట్టి ఉండడంతో పోలీసులు అనుమానిస్తున్నారు. తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# బాల్య వివాహాల పై అవగాహన సదస్సు, ప్రతిజ్ఞలు, ర్యాలీలు

### సొసైటీ ఫర్ హెల్త్ అవేర్‌నెస్ అండ్ రూరల్ ఎన్‌లైటెన్‌మెంట్ ప్రభుత్వ 'బాల వివాహ్ ముక్త్ భారత్'కు మద్దతు






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:– నవంబర్ 28. (తెలంగాణ పత్రిక):– గురువారం రోజున 50 గ్రామాలలో, 2000మంది గ్రామస్థులకు చేతులు జోడించి, మహబూబాబాద్ జిల్లా లో 'బాల్ వివాహ్ ముక్త్ భారత్'కు స్వాగతం పలికేందుకు ర్యాలీ నిర్వహించారు. 2023–24లో బాల్య వివాహాలను ఆపే ఈ ప్రచారంతో సొసైటీ ఫర్ హెల్త్ అవేర్‌నెస్ అండ్ రూరల్ ఎన్‌లైట్‌మెంట్, ఈ నేరాన్ని అంతం చేయడానికి తమ పోరాటాన్ని మరింత బలంగా చేస్తుందని పేర్కొంది. ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞలు చేసిన వారిలో బాధితులు, మద్దతుదారులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఉన్నారు. వివాహాలను నిర్వహించే మత నాయకులు, క్యాటరర్లు, బ్యాండ్లు వంటి ఇతర దేశ వ్యాప్తం గా, బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న, 250కి పైగా ఎన్జీవోల జాతీయ కూటమి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో, ఈ సొసైటీ ఫర్ హెల్త్ అవేర్‌నెస్ అండ్ రూరల్ ఎన్‌లైట్ సొసైటీ ఫర్ హెల్త్ అవేర్‌నెస్ అండ్ రూరల్ ఎన్‌లైట్‌మెంట్ మెంట్ ఒక భాగం. భారత ప్రభుత్వ 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' పిలుపు మేరకు మహబూబాబాద్ 50 గ్రామాలల్లో అనేక అవగాహన, ప్రతిజ్ఞా కార్యక్రమాలను నిర్వహించింది. బాల్యవివాహాల బారిన పడిన మహిళలు, పురుషులు, పిల్లలు, గ్రామపెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు కొవ్వొత్తులను పట్టుకొని ర్యాలీలు నిర్వహించడం, ప్రతిజ్ఞలు చేయడం, బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో, ఈ కార్యక్రమం విజయవంతమైంది. మత పెద్దలు, కేటరర్లు, ఆహ్వాన పత్రికల ప్రింటర్లు, హల్వాయి, ఇతర వివాహ నిత్యావసరాల సరఫరాదారులు కూడా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలను ఆపడానికి జిల్లాలో పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్సి) కూటమికి చెందిన 250 మందికి పైగా ఎన్జిఓ సభ్యులలో %ళి%సొసైటీ ఫర్ హెల్త్ అవేర్‌నెస్ అండ్ రూరల్ ఎన్‌లైట్‌మెంట్%రి% ఒకరు. 2023–24 లో, స్థానిక అధికారుల సహకారం తో, ఎన్జీవోలు చట్టపరమైన జోక్యం, కుటుంబాలు, కమ్యూనిటీల కౌన్సిలింగ్ ద్వారా జిల్లాలో బాల్య వివాహాలను ఆపినవి. కేంద్ర మహిళా, శిశు శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి ప్రారంభించిన జాతీయ 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు, ఎన్జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో మా కూతుళ్లను బాల్యవివాహాల నుంచి కాపాడేందుకు కృషి చేస్తున్నాం. కానీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్త ప్రచారం మనందరికీ కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ కార్యక్రమము లో డీఎల్ఎస్ఏ జడ్జి సురేశ్ సర్, జిల్లా సంక్షేమ అధికారి శిరీషా మేడమ్, డీఎస్పీ తిరుపతిరావు, డీఎల్‌పీవో మేడమ్ కనకదుర్గ మేడమ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ దేవిద్ సర్, స్కూల్ హెచ్ఎం ఉపేందర్, యాక్సెస్ టు జస్టిస్ (బాలల కూటమికి కేవలం హక్కులు) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసుంధర, కౌన్సెలర్ శ్రీలత, కమ్యూనిటీ మొబిలైజర్లు హిమబిందు, ఉమా మహేశ్వరి, సోమన్న, రమేష్, మహిళా సాధికారత హబ్‌కోఆర్డినేటర్ మహేశ్వరి, సిబ్బంది, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, సిబ్బంది ఉన్నారు. సఖి సెంటర్ అడ్మిన్ శ్రావణి, సైకో సోషల్ కౌన్సెలర్ సరస్వతి, లీగల్ అడ్వైజర్ ఉష, ఐటీ స్వాతి పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# నేడు, రేపు ఒయాసిస్ స్కూల్ లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

- కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.
- జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 1200 మందివిద్యార్థులు పాల్గొననున్నారు.
- అత్యుత్తమ వైజ్ఞానిక ప్రదర్శన చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇతర బహుమతులు ప్రధానం.

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 26, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నేడు రేపు (శుక్ర,శనివారం ) శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ (అమ్మపల్లి ) లోని ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీందర్ రావు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించబోయే ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయడం కోసం కావలసిన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ , జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. ఆయనతో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆత్మీయ అతిథులు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్) ప్రతిమా సింగ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి . ప్రకాష్ గౌడ్ , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొంటారని అన్నారు. ముగింపు కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరౌతారని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీయాలన్న ప్రభుత్వ సంకల్పంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో రంగారెడ్డి జిల్లాలోని 400 నుంచి 500 ప్రభుత్వ



ప్రయివేటు పాఠశాలల కు చెందిన సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు . ప్రదర్శనలో పాల్గొనే వారికి కావాల్సిన వసతి భోజన, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ప్రదర్శనలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముగింపు కార్యక్రమంలో అత్యుత్తమ వైజ్ఞానిక ప్రదర్శన చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇతర బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, సరూర్ నగర్ ఎంఈఓ కృష్ణ, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, మాజీ ఎంఈఓ డీ . రాం రెడ్డి, పిఆర్టియు మండల అధ్యక్షులు టి. బాల్ రెడ్డి ఓయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడి ఆశీస్సులు అందరిపై ఉంటాయి

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరు

తెలంగాణ పత్రిక:– షాద్ నగర్ నవంబర్ 29 :రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి, మాజీ మోడల్ పార్టీ అధ్యక్షులు కట్టా వెంకటేష్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీలను తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ప్రజలందరూ షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్టు తెలిపారు. మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి గ్రామస్తులు వెంకటయ్య, వెంకటేష్, రాజు,మురళీ మోహన్ అప్పి,యదయ్య తదితరులు పాల్గొన్నారు..



## మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిని సన్మానించిన మాజీఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి



చిగురుమామిడి,నవంబర్ 28(తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కంది తిరుపతి రెడ్డిని,డైరెక్టర్లు భారతి దేవి,మహమ్మద్ కుతుబుద్దీన్ లను మాజీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు దొబ్బల బిక్షపతి శాలువాలు కప్పి గురువారం సుందరగిరిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం,మంత్రి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తిరుపతిరెడ్డిని పార్టీ అధిష్టా నం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందని బిక్షపతి పేర్కొన్నారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని చిగురుమామిడి మండలానికి ఇవ్వడం హర్షనీయమని, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎస్సీ సెల్ మండలం మాజీ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి ధన్యవాదాలు తెలియజేశారు.

## బాల ప్రతిభ కళోత్సవ్ పోటీలను విజయవంతం చేయండి




మందమర్రి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):–పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో డిసెంబర్ 2న నిర్వహించూ బాల ప్రతిభ కళోత్సవ్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు నేతకాని కోరారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు, చిన్నారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ట్యాలెంట్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్లాసికల్, జానపదం, సినిమా నృత్య పోటీలు, ప్యాన్సీషో, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ ముడారపు శేఖర్, అకాడమీ సలహాదారులు గుడికందుల రమేష్ లు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మాజి ఉపసర్పంచ్ యుగేందర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 28 (తెలంగాణ పత్రిక ) హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గుండ ప్రమీల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మల్లారెడ్డి పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ యుగేందర్ యాదవ్. పంజాల రాకేష్, బోళ్ల అంకుష,చీకట్లో కుమారస్వామి, బోళ్ల ఐలయ్య, ఆళ్ల గణేష్, కునూరు సురేష్,ఆళ్ల రాహుల్ మరియు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ హరిసింగ్ గుండెపోటు రావడంతో పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్

బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం రాంపూర్ తండా వాస్తవ్యులు బాన్సువాడ మాజీ వైస్ ఎంపీపీ హరిసింగ్ గుండెపోటు రావడంతో హైదారాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకొని హరిసింగ్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్ ఇంటికి వెళ్లి హరిసింగ్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బాన్సువాడ మండల నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 28,తెలంగాణ పత్రిక.రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామానికి చెందిన కొర్ర రుక్కమ్మ కు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60,000( అరవై వేలు )రూపాయల చెక్కును రాజేంద్ర నగర్ శాసనసభ సభ్యులు టి ప్రకాష్ గౌడ్ అందజేశాడు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయణి ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నీరటి రాజు ముదిరాజ్ , సందనవెల్లి శ్రీనివాస్ , గుండాల విశ్వనాథం , నీరటి అశోక్ ముదిరాజ్ , కొర్ర శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి



రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 28, తెలంగాణ పత్రిక.. సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజుల రిలే నిరాహార దీక్షలతో పాటు రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, లావణ్య, సావిత్రి, శిరీష, భారతమ్మ, లక్ష్మీదేవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 28, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పి కార్తీక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం పేదలకు మంచి చేసే ప్రభుత్వం రానున్న రోజుల్లో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు అభివృద్ధి చెంది సంతోషంగా ఉంటారని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలో చాలామంది లబ్ది పొందినారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరటి రాజు,రవీందర్ నాయక్, కే నరసింహ,శ్రీశైలం గౌడ్ జుర్కి రమేష్, పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## లింక్-ఆశ..సైబర్స్ నైజం-అవైడ్ చేయాలి..

### విద్యార్థినిలకు అవగాహన లో సీఐ సర్వయ్య..

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 28:ఆండ్రాయిడ్ ఫోన్లలో లింక్ పంపించి ఆశ చూపిస్తూ మోసం చేయడం సైబర్ నేరగాళ్ల నైజమని వాటిని అవైడ్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సర్వయ్య విద్యార్థినులను జాగృతం చేశారు.స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో గురువారం సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దీనికి మానుకోట రూరల్ సిఐ హాజరై పలు సూచనలు చేశారు.స్మార్ట్ ఫోన్ల లో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని,అంతకు రెట్టింపుగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు.అపరిచితుల వీడియో కాల్స్,లింక్ లు పట్టించుకోవద్దని,చాటింగ్స్ చేయొద్దని చెప్పారు.బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని నమ్మిస్తూ ఇన్వెస్ట్మెంట్ పేరుతో ఆధార్ పాన్ కార్డు వివరాలు చెప్పమని మోసం చేస్తారని సి ఐ హెచ్చరించారు. నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే 1930 నెంబర్ కు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, ఎస్విపి ఆశ, జెవిపి స్వప్న,అధ్యాపకులు ఉపాధ్యాయులు గిద్దె ప్రసాద్ సురేష్ ఉప్పలయ్య లక్ష్మణ్ పోలీసులు పాల్గొన్నారు.



# రైతు శ్రేయస్సు కోసం పనిచేయండి

**- షాద్ నగర్ నూతన మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" దిశా నిర్దేశం - మార్కెట్లో దళారీ వ్యవస్థను రూపుమాపాలి - రైతు నుండి మొదలు, హమాలీ దడువాయిల ప్రయోజనాలను కాపాడాలి - షాద్ నగర్ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం సభలో "ఎమ్మెల్యే శంకర్" కీలక వ్యాఖ్యలు - పార్టీకి అండగా ఉండే వారికి పదవులు..!**

తెలంగాణ పత్రిక:- షాద్ నగర్ నవంబర్ 29 :పార్టీకి నిరంతరం కష్టపడి అందుబాటులో ఉండి కష్ట కాలంలో అండగా నిలబడిన కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని వారికి అన్ని అవకాశాలు అంది వస్తాయని దానికి ఉదాహరణ షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ఎంపికని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో నూతన చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మిగతా కమిటీ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అనంతరం రైతులను పార్టీ శ్రేణులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో విశ్వాసంతో పని చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి కుటుంబాలకు పార్టీ మంచి అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మధు జడ్పిటిసిలు శ్యామ్ సుందర్ రెడ్డి, విశాల, పి వెంకట్రాంరెడ్డి, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు పట్టణ అధ్యక్షుడు ఇంకా సీనియర్ నాయకుల సమన్వయ కమిటీ ద్వారా నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి దయతో కొత్త కమిటీ ఆయన చెంతలో కొలువుదీరడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఎల్లప్పుడూ రైతులకు నూతన కమిటీ అందుబాటులో ఉండాలని కోరారు. మార్కెట్లో దళారీలు వ్యవస్థను నిర్మూలించాలని రైతు నుండి మొదలుకొని హమాలీలు దడువాయేలు అందరికీ న్యాయం జరిగేలా కమిటీ చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరగడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. నియోజకవర్గంలో కూడా 24 వేల మంది రైతాంగానికి గాను 180 కోట్ల రూపాయలు రుణమాఫీ రూపంలో అందాయని గుర్తు చేశారు. అధికారం శాశ్వతం కాదని అది ఎవరి సొత్తు కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందడం తన పూర్వజన్మ సుకృతం అని కాంగ్రెస్ కార్యకర్తల కృషి పట్టుదల ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యే అయ్యానని ఈ రైతు ప్రభుత్వంలో తాను ఒక సభ్యుడుగా ఉన్నందుకు ఎంతో గర్విస్తున్నానని శంకర్ దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా అవకాశం రావడం జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనని తన పేరు చిరస్థాయిగా ఈ నియోజకవర్గంలో నిలిచిపోవాలన్నదే తన లక్ష్యం అని అన్నారు. కొంతమంది నియోజకవర్గాన్ని దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు. ఒకసారి ఎమ్మెల్యేగా పని చేస్తే అక్రమ మార్గంలో ఎన్నో సంపాదిస్తూ పేద ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ ప్రజలను ఇబ్బందుల గురిచేస్తూ కోట్లాది రూపాయల సంపాదించుకొని సుఖపడుతున్నారని తనకు అలాంటి జీవితం అవసరం లేదని శంకర్ అన్నారు. తను సంపాదించిన సంపాదనలో ఈ సమాజానికి ఖర్చు పెడతానని తన జీవనానికి సరిపడా వాటిని మాత్రమే పెట్టుకొని మిగతా వాటిని ఈ ప్రజల సంక్షేమానికి వినియోగిస్తానని అన్నారు. మీడియా సూచనతో ప్రభుత్వ కళాశాలను సందర్శించి అక్కడ మరమత్తు పనులు చేద్దామని ముందుగా అనుకున్నాను అని కానీ ఎంతోమంది ఆ కళాశాలలో



చదువుకొని ప్రయోజకులు అయ్యారని అలాంటి కళాశాలకు ఎన్ని కోట్లయినా సరే తానే ఖర్చు చేసి విరాళాల ద్వారా సేకరించి కళాశాలను కట్టి తీరుతానని అన్నారు. జనవరి 26న స్లాబ్ పనులు మొదలు పెడతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే తన పేరు చిరస్థాయిగా ఉండాలని కోరుకుంటున్నానని తాను సంపాదించే సంపాదన ఎవరి శాపనార్థాల ద్వారా ఉండకూడదని కీలక వ్యాఖ్యలు చేశారు. భగవంతుడు ప్రజాసేవ చేసుకునేందుకు మంచి అవకాశం కల్పిస్తాడని అలాంటి ప్రజాసేవ చేసి తరిస్తూ మంచి పేరు గడించాలని కమిటీకి సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అడగగానే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి భీష్మ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్ ను విజయవంతం చేయండి

**- పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు- కేసీఆర్ దీక్షతో ఢిల్లీ మెడలు వంచారు- ప్రాణాత్యాగానికి సైతం వెనకాడలేదు - భవిష్యత్ తరాలకు ఉద్యమ స్ఫూర్తి తెలిసేలా కార్యక్రమాలు. భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 28, (తెలంగాణ పత్రిక) నేటి దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున భారాస శ్రేణులు పాల్గొనాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షా దివాస్ చేపట్టారని గుర్తు చేశారు.ఆ రోజును ఘనంగా నిర్వహించాలని, తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజుగా అభివర్ణించారు. ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు వివరించాలని భారాస శ్రేణులకు తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఆ నాడు ప్రాణత్యాగానికి కూడా వెనకాడలేదని కొనియాడారు. కేసీఆర్ చేసిన పోరాటంతో ఢిల్లీ తలవంచిందన్నారు. హస్తిన పెద్దలను తెలంగాణ ఇచ్చేలా చేసిన ఘనత కేవలం కేసీఆర్ పోరాటమేనని గుర్తు చేశారు. ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందని రవీందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని భారాస శ్రేణులు పెద్ద ఎత్తున దీక్షా దివాస్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై కేసీఆర్ పోరాట స్ఫూర్తితో పోరాడనున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. తెలంగాణలో రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన పోరాటంతో దెబ్బకు రేవంత్ రెడ్డి



దిగివచ్చి అదానీ 100 కోట్లను వెనక్కి ఇచ్చారన్నారు. తెలంగాణను గుజరాతీ గులామ్ లకు అప్పగిస్తామంటూ అసలైన తెలంగాణ వాదులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. భవిష్యత్ లో మరిన్ని పోరాటాలు చేయడానికి గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై నిలదీస్తూనే ఉంటామని రవీందర్ యాదవ్ వెల్లడించారు..

## నవోదయ కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం.

**పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో సమావేశమై సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయి అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, తెలిపారు.ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్యపై చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ,ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరగా తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటు చేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్తెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధం గా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే డివిజన్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరిం చామని, ఇంకా ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి నరేంద్ర రెడ్డి,నవోదయ కాలని అధ్యక్షులు వేంకటేశ్వర రావు,నవోదయ కాలని వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు పాల్గొన్నారు..

## సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



రేగోడ్ ప్రతినిధి నవంబర్ 28: తెలంగాణ పత్రిక: సైబర్ నేరాల పట్ల ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని రేగోడ్ పోలీసులు గురువారం సాయంత్రం రేగోడ్ గాంధీచౌక్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు యువతకు సూచించారు. రేగోడ్ హెడ్ కానిస్టేబుల్ రాచప్ప మాట్లాడుతూ సైబర్ నేరల పట్ల ప్రజలు యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఇస్మాయిల్, శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ లో ఆకాశానంటుతున్న అక్రమ నిర్మాణ కట్టడాలు.- పట్టించుకోని అధికారులు



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 28, తెలంగాణ పత్రిక.. సామాన్యులు ఒక్క అంతస్తు నిర్మాణం నిర్మించుకుంటే ముప్పు తిప్పలు పెట్టే అధికారులు మరోవైపు ఆకాశాన్ని అంటుతున్న అక్రమ కట్టడాల వైపు మాత్రం కన్నెత్తి చూడకపోవడం పట్ల శంషాబాద్ పట్టణవాసులు ఆశ్చర్యపోతున్నారు. ఓవైపు హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న. 111 జీవోలో అక్రమ కట్టడాలకు ఏమాత్రం భయం లేకుండా బహులాంతస్తులు నిర్మాణాలను నిర్మిస్తున్నారు. అధికారులు అక్రమార్కులపై కొరడా జూలిపించకపోతే శంషాబాద్ నగరం ప్రమాద అంచుకు చేరడం ఖాయమని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. అధికారులు వెంటనే అక్రమ కట్టడాలను నిలిపివేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు

## యువకుడి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 28,తెలంగాణ పత్రిక. డ్రైవింగ్ కోసం వెళ్తున్నానని చెప్పి వెళ్లిన యువకుడు అదృశ్యమైనాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం గుడెపు నిఖిల్ (25) డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగించేవాడు రోజు మాదిరి డ్రైవింగ్కు కొండాపూర్ వెళ్తున్నా అని మంగళవారం నాడు ఇంట్లో చెప్పి వెళ్లిన గూడెపు నిఖిల్ రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు నిఖిల్ ఫోన్ కు ఫోన్ చేయగా ఫోన్ అవుట్ ఆఫ్ కవారేజ్ ఏరియా అని వచ్చిందని తెలిపారు. కుటుంబ సభ్యులు నిఖిల్ కోసం చుట్టుపక్క ప్రాంతాలలో బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినట్లు తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి ఎత్తు 5.8 అడుగులు, రంగు: చామనచాయా, బ్లూ కలర్ ప్యాంటు, షర్టు ధరించినాడు, అతను తెలుగు భాష మాట్లాడుతాడని తెలిపారు. ఈమేరకు కుటుంబ సభ్యులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించగ ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 28,(తెలంగాణ పత్రిక)తెలంగాణ భవన్ నందు బడుగు, బలహీన వర్గాల హక్కులపై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితులు పాల్గొన్నారు..



## జిల్లాడీఈఓ గా పదవి బాధ్యతలు

### - మండల విద్యాధికారి జయరాములు



పెబ్బేరు నవంబర్28 (తెలంగాణ పత్రిక) వనపర్తిజిల్లా డిఈఓగా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ గని ను పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## చదువుకునే వయసులో చదువు చెప్పే క్యాలెండర్ల అమ్మకం



ఎల్లారెడ్డిపేట,తెలంగాణ పత్రిక నవంబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లప ల్లిలో గ్రామంలో చిన్నపిల్లోడు చదువుకునే వయసులో అందరిలా బడి కెళ్ళి చదువుకునే వయసులో చేతిలో క్యాలెండర్ మరియు తెలుగు వర్ణమాల అక్షరాల క్యాలెండర్లు అమ్ముతూ కనబడ్డ దృశ్యం చాలా బాధాకరం. వివరాల్లోకి వెళ్తే ఆం ధ్రప్రదేశ్ గుంటూరుకు చెందిన లాసెల్ కుటుంబంతో గొల్లపెల్లి ప్రధాన రహ దారి పక్కన గుడారాలు వేసుకొని జీవిస్తూ ఉపాధి కోసం ఇలా క్యాలెండర్లు అమ్ముతూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిచే మొక్కను నటించిన నాటించిన సమ్మయ్య



నర్సంపేట నవంబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వరంగల్ జిల్లా నెక్కొండపట్టణ కేంద్రంలోని తెలంగాణ సెం టర్లో శ్రీ సర్దార్ సర్వాయి పా పన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన నర్సంపేటశాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి,సర్వాయి పాపన్న విగ్రహం ను ఆవిష్కరించడం జరిగింది. తనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి చేతుల మీదుగా గుండ్రపల్లి గ్రామం వాస్తవ్యులు ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారు మాట్లాడుతూ..మానవ మనుగడకు పశుపక్షజాతులకు చెట్లే మూలాధారం కనుక ఇతను చేసే సేవ భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపెండ్యాల హరిప్రసాద్ రావుల మహేందర్ రెడ్డిచల్లా శ్రీపాల్ రెడ్డిచల్లా పాపిరెడ్డి కుసుమ చెన్నకేశవులు బొమ్మెర శ్రీనివాస్ గౌడ్ బిక్షం యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రోగ్రాంకు ఎంపికైన సుంచు శ్రీవాణి

## ప్రభుత్వ పాఠశాలలో9వ తరగతి చదివుతున్న విద్యార్థిని



నర్సంపేటనవంబర్ 28(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలం మాదన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదివుతున్న విద్యార్థిని సుంచు శ్రీవాణి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రోగ్రాం కు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరు రామచంద్రు తెలిపారు.జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ కార్యక్రమం శివాని పబ్లిక్ స్కూల్లో పాఠశాల విద్యాశాఖ వరంగల్ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి 28 వరకు నిర్వహించారన్నారు. ఈఇన్స్పైర్ ప్రదర్శనలో 148 ప్రదర్శనలతో జిల్లాలోని వివిధ పాఠశాల ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో 14ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. వాటిలో మాదన్నపేట పాఠశాల విద్యార్థిని సుంచు శ్రీవాణి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరి రామచంద్రు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. శ్రీవాణి గైడ్ టీచర్ అర్చన మేడంకి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవాణి తయారుచేసిన ఎగ్జిట్ వర్షాకాలంలో ఎక్కువ బట్టలను తక్కువ సమయంలో సులభంగా ఆరబెట్టడం ప్రదర్శనను చాలా చక్కగా వివరించారు. డివైస్ ఫర్‌డ్రైవింగ్ మోర్‌క్లోత్స్ ఇన్‌షార్ట్ టైండ్యూరింగ్ రేని సీజన్‌తక్కువ ఖర్చుతోఈ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమని మరియు రాష్ట్ర స్థాయికి ఎంపిక ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైపల్యాలపై వర్క్ షాప్‌లో పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట నవంబర్ 28(తెలంగాణ పత్రిక ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైపల్యాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్‌లో పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. నర్సంపేట నియోజకవర్గస్థాయిలో యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలనవైపల్యాలపై భారతీయ జనతాపార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్ర మంపై నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా,జిల్లా పాదయాత్ర సహ ప్రాముఖ్ జలగంరంజిత్ తో కలిసి పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా. ప్రతాప్ రెడ్డిఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోయే యాత్ర కార్యక్రమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ తయారు చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో యువ మోర్చా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారా వు, నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శులు గుడిపూడి రాధాకృష్ణ మరియు తడుక అశోక్,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, నియోజకవర్గ యాత్ర సహ ప్రాముక్ తడుక వినయ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దుగ్గొండి మండలం అధ్యక్షులు నెదురు రాజేందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజేందర్ మరియు గూడూరు సందీప్, యువ మోర్చా నాయకులు సామల ప్రవీణ్ పార్టీ నాయకులు యువమోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతీ భా పూలే వర్ధంతి ఘన నివాళి

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 28:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని భారత దేశంలో సంఘ సంస్కరణలకు అద్యుడు, బడుగు, బలహీన వర్గాల,శూద్రులకు విద్యద్వారనే బ్రతుకులు మారుతాయని, స్త్రీ విద్యాద్వారనే సమాజం బాగుపడుతుందని తన భార్య సావిత్రి భాయి పూలే విద్యనేర్పించి,భారత దేశంలో మొట్టమొదటి మహిళా అధ్యాపకురాలిని తయారు చేసి,విద్యాలయాలను స్థాపించి శూద్రులకు, బడుగు బలహీనర్గాలకు విద్యనేర్పిన మహాత్ముడు. బాల్య వివాహాలు, వితంతు వివాహాలు,సతీసహగమనం వంటి అనేక సంగ సంస్కరణలకు ఆద్యుడు మహాత్మ జ్యోతీభ పూలే ఇవే మాఘన నివాళి...

## ఏసీబీ కి చిక్కిన పంచాయతీ రాజ్ ఏఈ



హనుమకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):వరంగల్ జిల్లా వర్ధన్నపేట పంచాయతీ రాజ్ ఏఈ గురువారం ఏసీబీకి చిక్కారు. వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న కార్తీక్ రూ.5 వేలలంచము తీసుకుంటూ పట్టుబడ్డాడు.వరంగల్ జిల్లా వర్ధన్నపేటమండలం కడారి గూడెం గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ కాంట్రాక్టు బిల్లుల కోసం గత కొంత కాలంగా ఏఈ కార్తీక్ చుట్టు తిరుగుతున్నాడు.

సకాలంలో బిల్లులు క్లియరెన్స్ చేయకుండా ఏఈ కార్తీక్ తిప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన సదరు మాజీ సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా జడ్పీ కార్యాలయానికి సమీపంలోని హనుమకొండ హరిత హొటల్ లో ఏఈ కార్తీక్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం జెడ్పీ కార్యాలయంలోనూ ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు.

# విద్యార్థులు.. గుడ్ టచ్... బ్యాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలి

### నాగార్జున విద్యాలయం నందు షీ టీం, ఏ హెచ్ టి యు, మరియు భరోసా అవగాహన సదస్సు






మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 28( తెలంగాణ పత్రిక): మహబూ బాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో,నాగార్జున విద్యాలయం, కురవి, మహబూబాబా ద్ నందు షీటీం భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. నాగార్జున విద్యాలయం కురవి మహబూబాబాద్ లో దాదాపు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు. విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్‌టచ్ బాడ్‌టచ్‌లపై అవగాహన పెంచుకోవా లని అన్నారు ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహి ళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. మా షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 790 1142 009 ఫి ర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొరవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తతగా ఉండాలని పేర్కొన్నారు. లోన్‌యాప్,లాటరీ పార్ట్ టైం జాబ్స్ ,విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డు అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్ పేర్లతో సైబర్ మోసాలు మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి తక్షణం కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు. మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవా లని తెలిపారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుంది ,విద్యార్థులు ఎలా జాగ్రత్తగా ఉండాలి అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వ్యవహరించారు. భరోసా భరోసా యొక్క విధులు ఫోక్సో చట్టాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి భరోసా లాయర్ సాహిత్య వివరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవిసార్‌ర సీనియర్ మరియు వారి అధ్యాపక సిబ్బంది,షీటీం సిబ్బంది అరుణ,రమేష్, భరోసా స్టాఫ్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

## 30న తెలంగాణలో పాఠశాలలు బంద్..




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 28: తెలంగాణలో పుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో వరుసగా పుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయని, రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే 1 సంవత్సరం గడిచిందన్నారు. ఈ సమస్యలపై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందన్నారు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తక్షణమే సీఎం విద్యాశాఖ,
వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీలపై రివ్యూ చేసి, సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరింది. విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేసింది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, 30న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.

# దీక్ష దివాస్ ను విజయవంతం చేయండి

### - పోలీసు కేసులకు భయపడేది లేదు..ఒగ్గేది లేదు - సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి




ఎల్లారెడ్డిపేట,తెలంగాణ పత్రిక నవంబర్ 28: దీక్ష దివాసును విజయవంతం చేయాలని అన్ని గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు రావాలని సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్‌కు దక్కిందని సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి కొనియాడారు. ఎల్లారెడ్డిపేటమాజీ జెడ్పిటిసి చీటి లక్ష్మణరావు ఆఫీసులో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి బీఆర్ ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ వచ్చుడో నేను సచ్చుడో అనే నినాదంతో ముందుకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కిందని గుర్తు చేశారు. వారి చొరువ, వారికృషి, వారి తెగువతో తెలంగాణ రాష్ట్రం సహకారమయిందని గ్రామాల నుండి ,జిల్లాల నలుమూలల నుండి ఉద్యమాన్ని ఉద్రుతపరిచి బావి తరాలను గుర్తించే విధంగా అనేక పోరాటాలు చేసి నవంబర్ 29న చేపట్టిన దీక్ష యావత్ భారతదేశాన్ని కదిలించిన అంశమని పేర్కొన్నారు. గడిచిన 23 సంవత్సరాలలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ నాలుకోట్ల మనోభావాల ఆకాంక్షను దీక్ష ద్వారా తీర్చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్నటి రోజు ప్రెస్ మీట్ లో కేటీఆర్ మీద విమర్శలు చేయడం తగదన్నారు. ఒక పార్టీకి కొమ్ముకాయకుండా అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా చూడాలని కేటీఆర్ అన్నందుకు విద్వేషపూరితంగా మాట్లాడడం సబబు కాదన్నారు. పోలీస్ కేసులకు భయపడేది లేదని మేము దేనికైనా సిద్ధం అని స్పష్టం చేశారు.రేపు సిరిసిల్ల జిల్లాలో దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని, కార్యకర్తలు,నాయకులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో లీడర్లు గుల్లపల్లి నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, మండల మహిళా నాయకురాలు అప్సర్ ఉన్నిసా అజ్జు, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ గంద్రమేని సుధాకర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంధారపు బాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఎడ్ల లక్ష్మణ్, మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, గొల్లపల్లిగ్రామ శాఖ అందే సురేష్ జూబెర్, దేవరాజు, నాగరాజు, సిత్యా నాయక్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలోని కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి





మందమర్రి,నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):-సింగరేణి ఏరియాలో అపరిష్కృతంగా ఉన్నటువంటి కార్మికుల సమస్యలను ఓడిన సంఘాలు ఇచ్చినట్లు వినతి పత్రాలు ఇవ్వకుండా ఈ ష్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం యాజమాన్యంతో ఒప్పించి,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్‌ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేకే ఓసిపి లో గత కొన్ని సంవత్సరాలుగా క్వార్టర్ లేని కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించడం లేదని, కాసిపేట-1, కాసీపేట- 2 గనులకు వెళ్లే రహదారి వెంబడి వీది దీపాలు ఏర్పాటు చేయాలని, చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లను సివిల్ కార్మికులతో పాటు సర్ఫేస్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ వెంటనే ఇప్పించాలని, కార్మికులకు నాణ్యమైన స్పేర్ పార్ట్స్ ఇవ్వాలని అదేవిధంగా బూట్లు, హెల్మెట్,
పర్సు వంటి వస్తువులు భద్రపరుచుకునేందుకు సేఫ్టీ లాకర్లను గనులపై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏరియాలోని క్లరికల్ సిబ్బందికి కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కొరకు స్కానింగ్ సౌకర్యం ఏర్పాటుతో పాటు కేకే-1 డిస్పెన్సరీలో వైద్య సేవలు మెరుగుపరిచేలా డాక్టర్ల సంఖ్యను పెంచి, రక్తపరీక్షలు ఫిజియోథెరపీ వంటి సేవలను ఏర్పాటు చేయించాలని, ఆసుపత్రిలో వార్డ్ బాయ్ అవసరం ఉండగా వేరే ఏరియాకు పంపించడం ఆపివేయాలని,
వారికి ఇవ్వాల్సిన యూనిఫామ్ ఇవ్వాలని, క్వార్టర్ కౌన్సిలింగ్ ను ప్రతి నెల ఒక నిర్దిష్టమైన తేదీన ఏర్పాటు చేయించాలన్నారు. కాసీపేట-1ఏ గనిపై బైక్ షెడ్, రెస్ట్ హాల్ వంటివి ఏర్పాటు చేయాలని, ఏరియాలో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయించాలని, స్క్రాప్ దొంగతనాలు జరుగుతున్నందున సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, గత 2,3 సంవత్సరాలుగా నింపని సిఎస్ఎల్ పోస్టులను భర్తీ చేయాలని, మహిళా కార్మికులకు గనులపై రెస్ట్ హాలు, వాష్ రూమ్ ల సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల వేతనాలు 7వ తేదీ లోపు చెల్లించి, రక్షణ పరికరాలు ఇప్పించాలని, యాజమాన్యంను ఒప్పించాలని కోరారు. ఏరియా పలు కార్మిక సమస్యలను పరిష్కరించాలన్నారు.

# ఈ పాపం ఎవరిది..? రైతులదా? అధికారులదా?

## ధాన్యం కుప్పను ఢీకొని మరో నిండు ప్రాణం బలి

- నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నా చలనం ఉండదా..?!?
- ఎవరు చస్తే మాకేంటి అనే రీతిలో అధికారుల తీరు.!
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు..!



నిర్మల్‌జిల్లా లోకేశ్వరం నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):రైతులు రోడ్డుకు అడ్డంగా ధాన్యాన్ని ఆరబోయటంతో రోడ్డు ప్రమాదాలు సంభవించి కుటుంబ యజమానిని కోల్పోయి ఒక కుటుంబం, కన్నా కొడుకును కోల్పోయి ఒక తండ్రి,అతనే సర్వస్వం అనుకొని భర్తను కోల్పోయి బ్రతుకుతున్న ఒక భార్య, ఊహ తెలియని వయసులోనే నాన్న అనే పిలుపుకు దూరమై ఇద్దరు పసి పిల్లలు తండ్రి లేని అనాధలుగా మారిన వైనం... ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కొక్కరి బాధ వర్ణనాతీతం. ఇలా ఎందరో వాహనదారులు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా మరెందరో ప్రయాణికులు జీవితకాలం వికలాంగులుగా మారి జీవచ్ఛవాల్ల బ్రతుకుతున్నారు. మరి ఈ పాపం ఎవరిది? శాపం ఎవరికి? ఎవరిని నిందించాలి? ఇలా రోడ్డుకు అడ్డంగా ధాన్యం ఆరబోయడం తప్పు అని తెలిసి చేస్తున్న రైతులనా? లేక అది తప్పు అని తెలిసి కూడా నివారించకుండా చోద్యం చూస్తున్న అధికారులనా? ఇప్పుడు ఎవరిని అని ఏం లాభం పోయిన ప్రాణమైతే తిరిగి రాదు కదా... ఇప్పుడు ఇదంతా ఎందుకంటే ఇలా రోడ్డుకు అడ్డంగా ఉన్న ధాన్యం కుప్పని ఢీకొని మరో ప్రాణం బలైంది కాబట్టి వివరాల్లోకి వెళితే.. పోలీసులు కుటుంబ సభ్యుల కథనంమేరకు లోకేశ్వరం మండలం లోని గొడిసెరా గ్రామానికి చెందిన దండేకర్ ఆనంద్ రావు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై బుధవారం పనినిమిత్తం నందిపేట్ గ్రామానికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్న క్రమంలోపంచగుడి గ్రామ సమీపంలోని గోదావరి వంతెన దగ్గర రోడ్డుపై ఉన్నధాన్యం కుప్పను ఢీకొని వాహనం అదుతప్పి కింద పడటంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్ఐ అశోక్ తెలిపారు. మృతుని భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

ఇకనైనా సంబంధిత అధికారుల తీరు మారిఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఇలారోడ్డుకు అడ్డంగా ధాన్యం ఆరబెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యం

## అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు: షీటీమ్ ఏఎస్ఐ కిషన్



నంగునూరు, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక): విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యమని సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్ అన్నారు.గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం సైబర్ నేరస్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ నిర్వహించే విధులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో షీటీమ్ ఏ ఎస్ ఐ కిషన్ మాట్లాడుతూ ఫోన్లో అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు అని చెప్పారు. విద్యార్థి దశలో విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావద్దని అన్నారు. ప్రతివిద్యార్థి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.

డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదువు కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని విద్యార్థులకు సూచించారు.

సామాజిక రుగ్మతల నివారణకు విద్యార్థులు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అని వివరించారు. సెల్ ఫోన్‌వల్ల ఎంత మంచి ఉందో అంత చెడుఉందని, దానికి అలవాటు పడి బానిస కావద్దని చెప్పారు. విద్యార్థి దశ చాలా కీలక మని,కష్టమైనా ఇష్టపడి చదువుకోవాలని తెలిపారు. షీటీమ్‌ద్వారా ఎలారక్షణ పొందవచ్చో వివరిస్తూ..ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో,షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.

మహిళల భద్రత తమముఖ్య బాధ్యత అని చెప్పారు. మహిళలను ఎవరు వేధించినా, అవహేళన చేసినా డయల్ 100కు గానీ, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్‌కు గానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం చిన్నవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సిబ్బందిసంపత్,మమత, వీణాకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఏఐటియుసి



మందమర్రి,నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):-ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నిలబడి, అవసరమైతే పోరాటాలు చేసైనా సరే కార్మిక హక్కులను సాధిస్తుందని యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్‌లు గురువారం ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియా సింగరేణి కాలనీలైన 1,2,3జోన్‌లలో గత5,6 సంవత్సరాలుగా రోడ్లన్నీ గుంతల మాయమయ్యి, అధ్వానంగా తయారైన క్రమంలో ఏఐటీయూసీ అభ్యర్థన మేరకు ఒకటి రెండు జోన్లలో బీటి రోడ్లు వేయడం జరిగిందని,కాంట్రాక్ట్ సమస్య వలన ఒకటవజోన్‌లో పనులు నిలిచిపోగా,ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ చొరవతీసుకొని ఏరియా జీఎంజిదేవేందర్‌తో మాట్లాడి, తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా,మరో రెండు,మూడు రోజులలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈసందర్భంగా సమస్యపై స్పందించిన ఏరియా జీఎం కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాలనీలలో డ్రైనేజ్ సమస్య, తదితర సమస్యలను త్వరలో పరిష్కరించేలా ఏఐటీయూసీ చొరవ చూపుతుందన్నారు.

## అర్హులైన బండ వాళ్లకు

# నివాస పట్టాలు అందజేస్తాం

### -వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి







హనుమకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) తాతల తండ్రుల నుంచి బండ కొట్టి జీవనోపాధి పొందుతూ..నేడు జీవన ప్రమాణాలకు అనుగుణమైన గృహాల కోసం చేస్తున్న పోరాటంలో ప్రభుత్వ పరమైన అన్ని సహాయ సహకారాలను అందించి, నిజమైన అర్హులకు ప్రభుత్వ నియమాలకు లోబడి పట్టాలను అందిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట కందుల బండ లోని భూముల పై స్థానికంగా ఏర్పాటు చేసిన బండ కార్మికులతో సమావేశామైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా కందిబండ పరిసర ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ.. మీ సుదీర్ఘ పోరాటంలో గతంలో నేను కూడా అండగా నిలిచిన విషయం దృష్టిలో ఉంది. వీలైనంత త్వరగతిన కందుల బండ భూ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో పంపిణీ చేసే రెండు పడకల ఇళ్లలో ఇల్లులేని నిజమైన అర్హులకు తప్పకుండా ఇళ్లు ఇస్తానని తెలిపారు. ప్రతిపక్షాల భ్రమలో పడి ఎటువంటి ఇబ్బందులకు గురికావొద్దని కోరారు. గత పాలకుల చేతిలో పదేళ్లుగా శాయంపేట దళిత బిడ్డలను మోసం చేశారని మండిపడ్డారు. స్థానికంగా మీ ఏమ్మెల్యేగా, మంద కృష్ణ మాదిగ ఇద్దరం కలిసి ముఖ్యమంత్రి దగ్గర నుంచి కచ్చితమైన ఆదేశాలతో పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. భద్రకాళి అమ్మవారి చెరువు పునరుద్ధరణ పనులలో నుంచి తీస్తున్న మట్టిని ఇక్కడ నింపి పూర్తి స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు. గతంలోనే ఇందిరమ్మ కాలనీలను ఏర్పాటు చేసి పేదవాళ్లకు ఇళ్లను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలని ఇస్తే బలవంతంగా గత పాలకులు లాక్కొని, రెండు పడకల ఇళ్లను నిర్మించి వారిని మరిచారు.

ఇళ్ల విషయంలో కానీ భూ పట్టాల విషయంలో కానీ ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు నా వారైనా ఎవరైనా డబ్బులు ఇస్తే సహించేది లేదు. 5 ఏళ్ల సేవకుడిగా మీరు నాకు ఇచ్చిన అవకాశాన్ని నేను సద్వినియోగం చేసి, మీ కష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరే టర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షులు మంద కుమార్ మాదిగ,మరియు స్థానిక నాయకులు, ఎంఆర్పీఎస్ నాయకులు ఉన్నారు

## చెరువు ముందరి తండలో ఉపాధ్యాయుల కోసం

# విద్యార్థులు ఎదురుచూపులు..?



టేక్మాల్ మండల ప్రతినిధి నవంబర్ 28: తెలంగాణ పత్రిక:తొమ్మిది దాటిన తీయని పాఠశాలలు అధికారుల అలసత్వం ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం బూడిదల పోసిన పన్నీరుల మారింది. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని చెరువు ముందరి తండా, కమ్మరి కత్త పాఠశాలలో సైతం ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారనిలో సందేహం లేదనే చెప్పాలి. గురువారం ఉదయం 8,30 గంటలకు పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పాఠశాల వద్ద ఉపాధ్యాయుల కోసం ఎదురుచూపులు. 9 గంటల 27 నిమిషాలకు గాను ఉపాధ్యాయులు ఒకే బైకుపై ఇద్దరు ఉపాధ్యాయులు వచ్చివిధులకు హాజరైనారు. తమ విధుల పట్లనిర్లక్ష్య వైఖరిని కనబరిచారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి అన్ని వదతులు కల్పించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి మంచి విద్యా బోధన అందించాలని ప్రభుత్వం చూస్తుంటే.

మరోవైపు ఉపాధ్యాయులు తమ విధుల పట్ల విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపడం లేదని చెప్పవచ్చుని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు విద్య కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఖర్చు చేసి వెచ్చిస్తున్న దేవుడు వరమిచ్చినా పూజారి కరించిన చందంగా ఉపాధ్యాయుల తీరు నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరు గారు పోతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్న మా వైఖరి ఇంతే అంటూ సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై సంబంధిత విద్యాశాఖ అధికారులు ఇకనైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి..!!

# సాగునీటి సమస్యలకు చెక్!



ధర్మపురి: ఏళ్ల తరబడి సాగునీటి రంగంలో క్షేత్రస్థాయి సిబ్బంది లేక చివరి ఆయకట్టుకు నీరందించడం గగనంగా మారింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన ప్రకటనతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఓ వైపు జిల్లాలో గోదావరి ఎత్తిపోతల పథకాలు, రోళ్లవాగు ప్రాజెక్టు, అక్కపల్లి చెరువు రిజర్వాయర్, బోలిచెరువు, జంగనాల ప్రాజెక్టు, యశ్వంతరావుపేట ప్రాజెక్టు లాంటివి ఉండటం.. మరోవైపు డీ-53, డీ-86 ప్రధాన కాలువలు ఉన్నాయి. వీటి కింద లక్ష ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. కాలువల ద్వారా నీటిని వదిలిన సమయంలో అవి పూడికతో, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో ఏటా చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. గోదావరి ఎత్తిపోతల పథకాలు నూతనంగా నిర్మించడంతో వీటి కింద 20 వేల ఆయకట్టు పెరిగింది. ఈ పథకాలకు క్షేత్రస్థాయి సహాయ సిబ్బంది లేక నిర్వహణకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. గోదావరికి వరదలు వచ్చినప్పుడల్లా రైతులు సమష్టిగా పథకాలను బాగు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నూతన నియామక ప్రక్రియ రైతులకు దోహద పడనుంది. గోదావరి ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లకు ఎంతమంది ఎలక్ట్రిషియన్లు, ఫిట్టర్లు, పంపు మెకానిక్‌లు అవసరమో ప్రతిపాదించాలని ప్రభుత్వం ఇటీవల ఇరిగేషన్ అధికారులకు లేఖలు ఆ శాఖ ప్రధాన కార్యదర్శి ద్వారా పంపించింది.

# సిమెంటు పరిశ్రమను అడ్డుకుంటాం



భువనగిరి: ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోబోమని, తరిమికొడతామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. రామన్నపేటలో నెలకొల్పుతున్న సిమెంటు ఫ్యాక్టరీని రద్దు చేయాలనే డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ప్రాణాలైన అర్పించి అంబుజా సిమెంటు ఫ్యాక్టరీని ఆపేస్తా మని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసే వరకు తిరుగుబాటు చేస్తామని అన్నారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లా డుతూ రామన్నపేట పరిధిలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని పలువురు రైతుల వద్ద గతంలో సుమారు 360 ఎకరాల భూమిని కొను గోలు చేసి నేడు ఆ రైతుల ప్రాణాలను మింగే పరిశ్రమ నిర్మిస్తామంటే ఊరుకోబోమన్నారు. వ్యవసాయం, కులవృత్తులపై ఆధారపడిన ప్రజలకు పరిశ్రమ ఏర్పాటుతో గాలి, నీరు కాలుష్యకారంగా మారి వ్యవసాయం జరగక ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఉపాధి కోల్పోయి ప్రజలు వలసలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. జనావాసాలకు దూరంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా ఎటూ చుట్టు రెండు కిలో మీటర్ల పరిధిలో ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దయతో భూముల దరలు పెరిగితే రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో మంది ఉపాధి దొరికిందని అన్నారు.

## చెత్త సేకరణ వాహనాల

# వినియోగంలో బల్దియా నిర్లక్ష్యం




జగిత్యాల: జగిత్యాల పట్టణంలో 48 వార్డుల నుంచి నిత్యం 70 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నారు. వార్డుల విలీనం తరువాత గృహాల సంఖ్య పెరగటం, కాలనీలను విస్తరించడంతో చెత్త సేకరణ బల్దియాకు సవాలుగా మారింది. వాహనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆటోలు, ట్రాక్టర్లు తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. దీంతో బల్దియా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.14 లక్షలతో ఏడాది క్రితం ట్రాక్టరును.. రెండు నెలల కింద రూ.25 లక్షలతో 4 కొత్త ఆటోలను కొనుగోలు చేశారు. వీటిని వెంటనే ప్రారంభించి వినియోగించాల్సిన అవసరం ఉన్నా.. నిర్లక్ష్యంతో పక్కన పెట్టేశారు. స్థానిక 45వ వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది వారం రోజులుగా చెత్త తొలగించలేదు. దసరా పండగపూట కాలనీవాసులు దుర్గంధంతో విసిగిపో యారు. కారణమేంటని కాలనీవాసులు ఆరా తీస్తే ఈ వార్డుకు చెందిన వాహనం 2 నెలలుగా మరమ్మతులో ఉందని పురపాలక సిబ్బంది తెలిపారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసినా వార్డులకు కేటాయించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ చిత్రంలో ముసుగుకప్పి కనిపిస్తుంది కొత్త ట్రాక్టరు. చెత్త సేకరణ కోసం రూ.14 లక్షలు వెచ్చించి బల్దియా ఏడాది కిందట దీన్ని కొనుగోలు చేసింది. షోరూం నుంచి తెచ్చి విద్యానగర్ నీళ్లట్యాంకు వద్ద చెట్టుకింద ఇలా నిలిపారు. పురపాలిక అధికారుల నిర్లక్ష్యంతో సంవత్సరం నుంచి వినియోగానికి దూరమై తుప్పుపడుతోంది.

# ఇంకా పొలాల్లోనే ఇసుక మేటలు



హుజూర్‌నగర్ :జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో సెప్టెంబరు 1న కురిసిన వర్షాలకు సుమారు 10 వేల ఎకరాలకు పైనే పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. వరదనీటిలో పంటలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నాగా ర్జునసాగర్ ఎడమకాల్వకు, చెరువులకు గండ్లు పడ్డాయి. ముఖ్యంగా నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం సమీపంలోని ఎడమ కాల్వ 132వ కిలోమీటర్ వద్ద భారీ గండిపడింది. దాంతో పాటు ఎడమకాల్వకు అనుసంధానమైన ముక్త్యాల బ్రాంచ్ కాల్వ 14.63వ కిలోమీటర్ వద్ద గండిపడి వందల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. ఎంబీ కెనాల్ 22వ కిలోమీటర్ వద్ద ఆధునికీకరణ పనులు చేసిన చోట కోతకు గురికాగా 24వ కిలోమీటర్ వద్ద మరో గండిపడింది. నడిగూడెం మండలం కాగితరాంచంద్రాపురం వద్ద గండితో రత్నవరం, నడిగూడెం ప్రాం తాల్లో రెండు వేల ఎకరాలపైనే పంట నష్టం జరగ్గా అధికారులు మాత్రం 210ఎకరాలకు మాత్రమే పంట నష్టం జరిగినట్లు నివేదికలు అందించారని రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు, కోదాడ మండలం తొగర్రాయి తదితర గ్రామాలతో పాటు హుజూర్‌నగర్ ప్రాంతంలోని గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో పంట నష్టం జరిగింది. హుజూర్‌నగర్ డివిజన్‌లో 13వేల ఎకరాల్లో వరదలతో పంట నష్టం వాటిల్లగా కేవలం 4,800 ఎకరాలకు మాత్రమే పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనాలు వేశారు. కాగా జిల్లాలో సుమారు 24వేల ఎకరాలపైన పంట నష్టం జరిగినట్లు రైతు సంఘాలు పేర్కొంటుండగా, 33 శాతానికి పైగా పంట నష్టం జరిగినట్లు అంచనావేసిన పంటలకు మాత్రమే నష్టపరిహారం అందించినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా 9,800 ఎకరాల్లో వరద నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 10,993 మంది రైతులకు సుమారు రూ.9.80 కోట్లు విడుదల చేసి రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశారు.

# జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి

**- సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే...**

**-పూలే వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్...**



**చిగురుమామిడి,నవంబర్28(తెలంగాణ పత్రిక)**:మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి,సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్,ఇతర ముఖ్య నేతలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘూ సంస్కర్త ,మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని,సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే అని,తల్లిదండ్రులు ఒక పూట తినకున్న మీ పిల్లలను మంచిగా చదివిపించాలి అనే మంచి మనసున్న వ్యక్తి అని,అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుందన్నారు.తెలివి ఎవరికి సొంతం కాదని,జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలని సూచించారు.చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటదని,అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సమయానికి తినాలన్నారు.ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలన్నారు.అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నమని వారి ఆలోచన విధానం ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో మధుసూదన్,గ్రామపంచాయతీ కార్యదర్శి పత్తెం మంజుల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లో రైతుల పండుగ నిర్వాహణ సందర్భంగా

**మేడిపల్లి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండల వ్యవసాయం మార్కెట్ లో ప్రజా పాలన ప్రథమ సవంత్సరము సందర్భముగా ఈ నెల 28, 29 30 తేదీల్లో రైతుల పండుగ కార్యక్రమాలు నిర్వహించునట్లు మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదం వినోద్ కుమార్ తెలిపారు. ఈ సంవత్సరం 2023-24 మార్కెట్ ఫీజు ఆదాయము రూపాయలు 177.51 లక్షలు వచ్చినదని, మండల పరిదిలో 26 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాలకు సరఫరా చేయుటకు మాయిశ్చర్, ప్యాడీ క్లీనర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు మార్కెట్ కమిటీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# పట్టణంలో ఆకస్మిక తనిఖీ చేసిన వార్డు కౌన్సిలర్



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో**
గురువారం ఉదయం 10వ వార్డు కౌన్సిలర్ రమాదేవి రాజా గౌడ్ బీసీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి,హాస్టల్ వసతులు మరియు వంట గదిని పరిశీలించారు.

# మంత్రి పొన్నంను విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదు



కోహెడ :కోహెడ మండలానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది నెలల కాలంలో రూ.50 కోట్ల నిధులను మంజూరు చేశారని, అలాంటి మంత్రి పొన్నంను విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదని పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలకు రోడ్లు, విద్య, వైద్యం కోసం కృషి చేస్తున్న మంత్రిని విమర్శించడం సరైన చెర్య కాదన్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గత 10 సంవత్స రాలు పదవిలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు చేసిన అభివృద్ధి ఏదో చూపిం చాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇస్తానన్న 2 కోట్ల ఉద్యోగాలు ఏమ య్యయని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను చివరి దశలో ఇవ్వకపోగా వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్దిదారులకు అందజేశరన్నారు. నియోజ కవర్గ స్థాయి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తంగళ్ళపల్లి గ్రామంలో రూ. 180 కోట్ల రూపాయలతో 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేయుటకు భూమి పూజ చేశారన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి నిధులు మంజూరు చేసి, మహిళల తో ప్రతి పాఠశాలలో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమించిన వారిపై కేసులు నమోదు..

సుల్తాన్ బజార్ :దర్గాగా పుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు కొనసాగి స్తున్న నాలుగు షాపు యజమానులపై సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు కేసునమోదు చేశారు. జాంబాగ్ ఫ్రూట్ మార్కెట్ పరిధిలో సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలకు ఉపయోగిస్తున్న నాలుగు షాపుల యజమా నులపైసుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు,అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ లలో ఒక కేసు నమోదు కోసం ఫిర్యాదు చేసినటు సుల్తాన్బ జార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్ రాంబాబు తెలిపారు. రాజేంద్రన గర్ హసన్ నగర్ కు చెందిన అజారుద్దీన్ ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా గల పుట్ పాత్ ను ఆక్రమించి ఫ్రూట్ కంపెనీ పేరిట, రాజేంద్రనగర్చెం కు చెందిన సయ్యద్ అశ్రఫ్ అల్ నూర్ ఫ్రూట్ ట్రేడర్స్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తున్న సుల్తాన్ బజార్ పోలీన్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.దర్గాగా పుట్ పాత్నుకబ్జా చేసి నఫీజ్ ఫ్రూట్స్ పేరిట వ్యాపారం నిర్వహిస్తున్న ఆసిఫ్ నగర్ కు చెందిన మహ్మద్ అన్వర్, మాషా అల్లా ఫ్రూట్స్ పేరిట వ్యాపారం చేస్తున్న మాసబ్ ట్యాంక్ జిర్రా ప్రాంతానికి చెందిన మహ్మద్ జాఫర్లపై అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఇకపై పుట్ పాత్ ను సొంత వ్యా పారాల కోసం ఆక్రమించి వినియోగించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుం టామని ఇన్ స్పెక్టర్ ఎన్ రాంబాబు హెచ్చరించారు.




# కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ వితరణ

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటున్నారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా... అందరి సహకారంతో తనవంతు సాయం అందిస్తూ ప్రజాసేవలో ముందుకు పయనిస్తున్నారు. ప్రత్యేకంగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. చదువులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం, స్టడీ మెటీరియల్ అందిస్తున్నారు. తాజాగా గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, 41మంది పదవ తరగతి విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను బుడిగె సతీష్‌గౌడ్ బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ వెన్నం సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినుల కు అందజేశారు. ఈ సందర్భంగా బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థినులు పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థినుల చదువుల కోసం తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్ కోసం దాతలు ముందుకు వచ్చి చేయూత అందించడం అభినందనీయమని కొనియాడారు. పదో తరగతి విద్యార్థినులకు అత్యంత అవసరమైన స్టడీ మెటీరియల్ అందించిన బుడిగె సతీష్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి శ్రీను, ఈసం గణేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 15 వ రోజు మహా అన్నదాన కార్యక్రమం పాల్గొన్న అన్నదాన దాతలు





నర్సంపేట నవంబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు గురు వారం రోజున శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్న దానం దాతలుగాగర్నెపల్లి కృష్ణమూర్తి కుమారులు శ్రీనివాస్ విజయలక్ష్మి నరహరి స్వాతి రెడ్డి రాజేందర్ రెడ్డి అభ్యాస్ పాఠశాల నర్సంపేట పుల్లూరి పద్మ సదానందం శ్రీరామ్ మౌనిక శ్రీకాంత్ లు ఆలయంలో అర్చకులు తివారి ఫ్రాన్స్ ల పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించగా మహిళ వివాహితులు సంతానం కోసం బిక్ష స్వీకరిస్తున్న కన్నె సాముల దగ్గర కొంగులో పచ్చటి ఆకులో బిక్ష స్వీకరించడం జరిగింది జరిగింది.పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్,

కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య,భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం, బీరం రవీందర్ రెడ్డి, శ్రీరాం కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు, మల్యాల రాజు శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి గిరగాని దుర్గేష్ గౌడ్, సతీష్ స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజుబీరం నాగిరెడ్డి దేశి సాయిపటేల్ దాతల కుటుంబ సభ్యులు బంధుమి త్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వం పాఠశాల

# స్థాయి నుండే పెంపొందించుకోవాలి

**-నిట్ ఆచార్యులు ఆంజనేయులు**

ధర్మసాగర్ నవంబర్28 (తెలంగాణ పత్రిక) : జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య రాములు అధ్యక్షతన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు గురువారం ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ పాఠశాల డైరెక్టర్ లయన్ రాజిరెడ్డి ఈ సంబరాలను ప్రారంభిస్తూ వరంగల్ త్రినగరికి నిట్ వరంగల్ తలమానికం అందులో పని చేసే ఆచార్యుల ద్వారా పాఠశాల స్థాయి నుండే పరిశోధన చేసే బీజాలు పడేలా విద్యార్థులు అంది వచ్చే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా నిట్ ఆచార్యులు ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు మనది శాస్త్ర సాంకేతిక రంగాల యుగం హేతువుతో ఆలోచించి సైన్స్ పద్ధతిలో జీవించినప్పుడే అద్భుతాలు సృష్టించగలం అన్నారు. మరో వక్త నిట్ ఆచార్యులు రవికుమార్ మాట్లాడుతు క్రీడలు మానసిక ప్రశాంతతకు, జట్టు భావనను పెంపొందించి రోజువారి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయన్నారు. ఆచార్య రాములు డార్విన్ పరిణామ సిద్ధాంతం సామాజిక అభివృద్ధిలో మూఢనమ్మకాల నిర్మూలనలో ఎలా దోహదపడుతుందో తెలియజేశారు. జిల్లాలోని 14 మండలాల నుండి 143 మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో ఫాతిమా బాలికొన్నత పాఠశాల కాజీపేట, ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచర, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్ వర్ధన్నపేట, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లు ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి సంధానకర్తగా వ్యవహరించగా, ధర్మ ప్రకాష్, కుమారస్వామి, దయాకర్, వేణులు క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించారు. నాయకులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, కుమారస్వామి, అశోక్, బిక్షపతి, వందనలు వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

ధర్మారం:విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మారం ఏఎస్ఐ జలీల్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై సెల్ఫోన్లో వాడకంపై ధర్మారం పోలీసుల ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జలీల్ మాట్లాడుతూ.. బాలికల భద్రతపై వివరించారు. విద్యార్థులు సైబర్ నేరాల నుండి దూరంగా ఉండాలని, సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల గురించి, అప్రమత్తంగా ఉండాలని తద్వారా లాభ నష్టాలు, బీరీజు వేసుకొని మంచిని మాత్రమే ఉపయోగించుకోవాలని అన్నారు. చెడుకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు యువతలో పెరుగుతున్న దురలవాట్ల గురించి, వివరిస్తూ చెడు మార్గాలను చదివించాలని విద్యార్థులందరికీ వివరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో బాలికలు ఏ విధంగా ఉండాలి, సహచరుల ప్రవర్తనలో బాలికలకు లైంగికంగా ఇబ్బంది కలిగే విధంగా ఉంటే వెంటనే 1098 నంబర్ కి కాల్ చేసి నిర్భయంగా ఉండవచ్చునని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులు అందరూ ప్రస్తుత మొబైల్ వాడకం అనవసర ఆకర్షిత ప్రభావాలను వ్యతిరేకిస్తూ.. విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యకు సంబంధించి మాత్రమే ఉపయోగించు కోవాలని అన్నారు. మొబైల్ గేమ్స్ ఇతరత్రా విషయాలకు ఉపయోగించరాదని తెలిపారు. ఒక వేళ మీ మొబైల్ ద్వారా బ్యాంక్ నుండి అమౌంట్ మీకు తెలియకుండా డెబిట్ ఐతే వెంటనే సైబర్ క్రైమ్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకి 100,1930 టోల్ ఫ్రీ నంబర్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేని రాజ్ కుమార్, ఏ ఎస్ ఐ జలీల్, పోలీసులు రజినీకాంత్, మధుసూధన్ రెడ్డి,తిరుపతి, పాఠశాల ఐయామ్ ఉపాధ్యాయులు బైక్ అని కొమరయ్య సంజీవరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు,ఎన్న్ బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

